ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
1-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 244 పేజీలు: 14 వెల: 6.50

**ఒక దేశం, ఒకే ఎన్నికకు కేంద్రం కసరత్తు**

**కర్ణాటక ముఖ్యమంత్రిపై ఇడి కేసు నమోదు**

5లో



'పద్మభూషణ్' మిథున్‌కు

## 'ఫాల్కే'

**భారతీయ చలనచిత్రరంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక**

**కెరీర్ ప్రారంభం 1976లోనే 'మృగయా'తో జాతీయ ఉత్తమ నటుడు పురస్కారం**

**బాలీవుడ్‌లో 'బెంగాల్ టైగర్'గా గుర్తింపు**

**ఏడుపదుల వయసులోనూ నటుడిగా అలరిస్తున్న మిథున్**

**ముంబయి, సెప్టెంబరు 30:** సినీరంగంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు. ఈ యేడాది ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తిని వరించింది. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు మిథున్ చక్రవర్తి ఎంపికైనట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సోమవారం ప్రకటించింది. వచ్చే నెల అంటే అక్టోబర్ 8న జరిగే 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకొంటారు. మిథున్ చక్రవర్తి 1976లో సినీప్రస్థానం ప్రారంభించారు. నటుడిగా,

>>2

## కల్తీ నెయ్యికి ఆధారాలున్నాయా?

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవుపలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీనెయ్యియని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్టు నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం





**తిరుమల లడ్డూ వివాదంపై ఘాటుగా ప్రశ్నించిన సుప్రీంకోర్టు**

**సిట్‌ను నియమించిన తర్వాత మళ్లీ మీడియా ముందు నప్రకటనలా?**

**నెయ్యి కల్తీ అయిందని ఎలా తెలిసింది?**

**దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి: సుప్రీం కోర్టు**

వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారిలడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహాత్గిని ధర్మాసనం ప్రశ్నించింది.

ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధార్మ సనం అభిప్రాయపడింది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ భీ ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది.

## 'సుప్రీం'వ్యాఖ్యలతో కింకర్తవ్యం?

**తిరుమల,సెప్టెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదంలో కల్తీనెయ్యి వాడారని,నాణ్యతలేని లడ్డూలు విక్రయించారనే దుమారంలో సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు అందరిలోనూ ఆసక్తికరంగా మారింది. లడ్డూలకు కల్తీనెయ్యి వాడారనే,నాణ్యతలేని లడ్డూలు తయారుచేశారని ఆరోపణల వివాదంలో ఆధారాలు ఏవైనా ఉన్నాయా?అంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో టిటిడి అధికారులు కూడా ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. టిటిడి తరపున న్యాయవాది కూడా గతంలో తిరుమలకు వచ్చిన నెయ్యిట్యాంకర్ల నుండి నమూనాలు (శాంపిల్స్)ను తీసి ల్యాబ్‌లో పరీక్షలకు పంపలేదన్నారు. లడ్డూల కల్తీ నెయ్యి లేదనేది ఆయన పరోక్షంగా అంగీకరించారనేది న్యాయ నిపుణుల అభిప్రాయం. అసలు లడ్డూలకు వాడిన నెయ్యి కల్తీపై ఆధారాలు ఉన్నాయా అంటూ సుప్రీం ధర్మాసనం ప్రశ్నలకు టిటిడి వద్ద సమాధానం లేకపోయింది. ఇదిలా ఉండగా ఈ వ్యవహారంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను నియమించి మూడు విభాగాలుగా విడిపోయి మొదలుపెట్టిన దర్యాప్తు పై కూడా వ్యాఖ్యలు చేయడంతో ఇప్పుడు కింకర్తవ్యమేమిటని టిటిడి వర్గాల్లో శ్రీవారి భక్తుల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. అయితే ఇప్పటికే తిరుమల దేవుని లడ్డూల తయారీలోగత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు నాణ్యతలేని నెయ్యి సరఫరా చేయించుకున్నారని, జంతువుల కొవ్వునూనె, చేపనూనె, ఇతరత్రా పదార్థాల నూనెలతో కలసిన నెయ్యి

**కల్తీనెయ్యి వివాదం విచారణలో 'సిట్'కు ప్రత్యామ్నాయం వస్తుందా?**

**నకిలీ నెయ్యితో లడ్డూల తయారీ ఆధారాలపై ట్విస్ట్!**



సరఫరా చేశారనేది టిటిడి వాదన. ఇదే అంశంపై రెండువారాలు క్రిందట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా మారాయి. ఈ నేపథ్యంలో టిటిడి అధికారులు కూడా నెయ్యికల్తీ జరిగిందనే ఆధారాలతో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీనిపై సమగ్ర దర్యాప్తుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, డిఐజి గోపీనాథజెట్టీ, ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

>>2



## వేగంగా సాగుతున్న 'సిట్' దర్యాప్తు

**క్షుణ్ణంగా నెయ్యి టాంకర్ల పరిశీలన**

**పలువురు వైష్ణవ బ్రాహ్మణుల విచారణ**

**తిరుమల,సెప్టెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం కల్తీనెయ్యితో తయారుచేశారనే వివాదంపై ఏర్పాటైన సిట్ బృందం దర్యాప్తును వేగవంతం చేసింది. విచారణలో భాగంగా మూడవరోజు సోమవారం మధ్యాహ్నం 12గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు సిట్ బృందంలోని ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, మరికొందరు డిఎస్పీలు, సిఐలు తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలోని మార్కెటింగ్ గిడ్డంగా ప్రాంగణంలోని పిండిమర పక్కన ఉన్న పరిశోధనశాల (ల్యాబొరేటరీ)వద్ద నెయ్యి ట్యాంకర్లను పరిశీలించింది. ఆ సమయంలో సరఫరా అయిన గోడౌన్‌కు వచ్చిన రెండు నెయ్యిట్యాంకర్ల నుండి నమూనాలు సేకరించారు. ల్యాబ్‌లో నాణ్యతా పరీక్షచేసే యంత్రాలు, పనితీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోడౌన్లలో ముడిసరుకుల నాణ్యతను సిట్ అధికారులు పరిశీలించారు. ఆ నెయ్యి ట్యాంకర్లు ఎక్కడ నుండి వచ్చాయి, వాటిని ఎంతటి భద్రత నడుమ తీసుకువచ్చారు అనే కోణంలో

>>2




1-10pg2FBVT.qxd:1-10pg2FBVT.qxd 1/1/02 7:03 AM Page 1





## 15 నుండి పూర్తి స్థాయిలో ఇసుక: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఐదేళ్ల పాలనలో జరిగిన అరాచకాల్లో దెబ్బతిన్న వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నామని, వాటిని పునరుద్ధరించేందుకు కొంత సమయం పడుతోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జగన్ రెడ్డి ఇసుకను ఆధాయ వనరుగా భావిస్తే మేము ప్రజలకు ఇసుక ఉచితంగా అందించాలని ఇప్పటికే నిర్ణయించాం. వరదలు, వర్షాకాలంలో ఇసుక రీచులు తవ్వకూడదనే ఎన్జీటీ ఆదేశాల మేరకు రీచుల్లో నిలిపేశాం. అప్పటి వరకు స్టాక్ పాయింట్స్, డీ సిల్టేషన్ ద్వారా ఇసుక అందించాం. అక్టోబర్ 15 నుండి ఇసుక రీచుల్లో ప్రారంభించబోతున్నాం. అదే సమయంలో బోట్‌మెన్ సొసైటీలు,పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలు కూడా చేప డుతాం. ధూర ప్రాంతాలకు రవాణా చార్జీలు అధికం అవుతున్నాయనే సమస్యను అధిగమిస్తాం. అ వాంతరాలన్నింటినీ అధిగమించి అక్టోబర్ 15 నుండి ఉచిత ఇసుకను అందిస్తామన్నారు.

## పట్టభద్రుల ఓటర్ల నమోదుకు ఇసి నోటిఫికేషన్

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. అక్టోబరు 1 నుంచి నవంబరు 6 వరకు ఈ జిల్లాలపరిధిలో పట్టభద్రులైన ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఫాం–18 ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఈసీ సూచించింది. నవంబర్ 23న ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రకటించనున్నారు. డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలను స్వీకరించి అదే నెల 30న తుది జాబితాను వెల్లడించనున్నారు. ఇప్పటికే ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటర్ల నమోదుకే ఈసీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

## హిందుత్వంపై పవన్ కళ్యాణ్ ట్వీట్

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటికే ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నారు. ఇక, ఈ తరుణంలో ఆయన తిరుమలలో జరుగుతోన్న వ్యవహారంపై అంతా నోరువిప్పాలని పిలుపు నిచ్చారు. మరోవైపు తాజాగా ఆధ్యాత్మికత హిందుత్వంపై సోషల్ మీడియా వేదికగా ట్విట్టర్ లో ఓ పోస్టు పెట్టారు. దేవాలయాలు, సైన్స్ మధ్య ఉన్నబంధాన్ని భారత దేశ చరిత్ర దేశ సంస్కృతిలో కనపడుతూనే ఉంటాయన్న ఆయన ఆలయాలకు ఖగోళ శాస్త్రం గణిత శాస్త్రాల మధ్య సంబంధం స్ఫూర్తిదాయకంగా ఉంటాయన్న ఆయన ఆలయాలకు ఖగోళ శాస్త్రం గణిత శాస్త్రాల మధ్య సంబంధం స్ఫూర్తి దాయకంగా పేర్కొన్నారు. వివిధ ప్రదేశాల్లో ఆధ్యాత్మిక ప్రాముఖ్యత మన చుట్టూ ఉన్న ప్రపంచంతో మనల్ని అనుసంధానం చేస్తుం దన్నారు. దేవాలయాలు, వాటి రేఖలో కూడా తరతరాలుగా జ్ఞానం నిక్షిప్తమై ఉంటున్నారు. సంస్కృతి విజ్ఞానికి కేంద్రాలుగా దేవాలయాలు భాసిల్లేవని గుర్తుచేశారు. దేవాలయాలు సైన్స్ ఆధ్యాత్మిక రంగాలను ఏకీకృతం చేసేవి అంత రాలను తగ్గించేవి అంటూ తన ట్విట్టర్ హ్యాండిల్ లో జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.ఓ వీడియోను షేర్ చేశారు.




తిరుమలలోని పరిశోధనాశాల వద్ద సిట్ బృందం తనిఖీలు

# వేగంగా సాగుతున్న 'సిట్' దర్యాప్తు

>> కూడా డ్రైవర్లను విచారణ చేశారు.ఇప్పుడు నందిని డైరీ ట్యాంకర్లను తనిఖీ చేశారు. నెయ్యి నాణ్యత బావుందని తేల్చారు. కాగా గతంలో నాణ్యతలేని నెయ్యి సరఫరా జరిగినపుడు ఎలా కనుగొనలేకపోయారు, నెయ్యి నాణ్యత ఎలా గుర్తిస్తారు అనే ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. కాగా ఇదే నెయ్యినాణ్యత లేదని తమిళనాడు దిండిగల్‌కు చెందని ఏఆర్ డైరీ పై విచారణకు వెళ్లడంతో ముందస్తుగా ఆ డైరీ ఎండి రాజశేఖరన్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. టిటిడి ఫిర్యాదుతో తిరుపతిలో ఏఆర్ డైరీపై కేసు నమోదైందని, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐయ నిబంధనలు అనుసరించలేదని పిటిషన్‌లో పేర్కొన్నాడు. వివరాలు తీసుకోకుండానే కేసు పెట్టారని తన ఆవేదన తెలిపారు. మరీ దీనిపై హైకోర్టులో ఎలాంటి నిర్ణయం వెలువడనుం దనేది కూడా ఆసక్తికర అంశంగా మారింది.

# 'సుప్రీం'వ్యాఖ్యలతో కింకర్తవ్యం?

>> నేతృత్వంలో ముగ్గురు డిఎస్పీలు, ముగ్గురు సిఐలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ సిట్ బృందం గత మూడురోజులుగా తిరుమల,తిరుపతిలో పర్యటించి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందా?ఎలా గుర్తించారు? ఇందుకు సూత్రధారులు, పాత్ర ధారులు ఎవరు, ట్యాం కర్లలో నెయ్యికల్తీ డైరీల నుండే జరిగిందా!అనే అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. టిటిడి మార్కె టింగ్ విభాగం కొను గోళ్ళ జిఎం మురళీకృష్ణ ఏకంగా తమిళనాడు లోని దిండిగల్ ఏఆర్ డైరీనుండి నాలుగుట్యాం కర్ల కల్తీనెయ్యి వచ్చిందని, నాణ్యత లేకపోవడంతో వెనక్కుపంపామని వెల్లడించి, నిబంధనలు పాటించకుండా సరఫరా చేసిన నెయ్యికి ఏఆర్ డైరీయాజమాన్యం తప్పిదమని తిరుపతిలో పోలీసులకు ఫిర్యాదుచేశారు.ఈ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ కూడా సిట్ బృందం స్వాధీనం చేసుకుంది.

**'సిట్' బృందం నిశిత సోదాలు,పరిశీలనలు:** తిరుమలేశుని లడ్డూ కల్తీ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐజి త్రిపాఠి నేతృత్వంలోని సిట్ సోమవారం మూడోరోజు తిరుమలకు చేరుకుంది. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు సిట్ అధికారులు తిరుమలలోని మార్కెటింగ్ గిడ్డంగా ప్రాంగణంలోని పిండిమర పక్కన ఉన్న పరిశోధనశాల(ల్యాబరేటరీ)వద్ద నెయ్యిట్యాంకర్లను పరిశీలించింది. ఆ సమయంలో సరఫరా అయిన గోడౌన్‌కు వచ్చిన రెండు నెయ్యిట్యాంకర్లనుండి నమూనాలు సేక రించారు. ల్యాబ్‌లో నాణ్యతా పరీక్షచేసే యం త్రాలు, పనితీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోడౌన్లలో ముడిసరుకుల నాణ్యతను సిట్ అధికారులు పరిశీలించారు. ఆ నెయ్యి ట్యాంకర్లు ఎక్కడ నుండి వచ్చాయి, వాటిని ఎంతటి భద్రత నడుమ తీసుకువచ్చారు అనే కోణంలో కూడా డ్రైవర్లను విచారణ చేశారు. ల్యాబ్‌లోని టిటిడి ఉద్యోగుల నుండి సమాచారం సేకరించారు.

**స్వతంత్ర్యప్రతిపత్త సంస్థ ఏర్పాటుకు మొగ్గుచూపుతారా!?:** తిరుమల దేవుని లడ్డూ కల్తీ,నాణ్యతలేని వివాదంపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై కల్తీకి సంబంధించి ఆధారాలు ఉంటే సమర్పించాలని, అసలు ఆధారాలు లేకుండా వ్యాఖ్యలు చేశారనేది ఇప్పుడు మరింతగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు సిట్ అధికారులు ఎలా కల్తీనెయ్యి బాగో తం విచారణ చేస్తారు?ఏ అంశాలపై దర్యాప్తు కొనసాగుతుందనేది మరీ అందరిలోనూ ఉత్కంఠగా మారింది.

# 'స్టార్టప్ హబ్'గా రాష్ట్రం

## ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశం

## ఐటి, ఎలక్ట్రానిక్స్‌లో అగ్రగామి కావాలి

## డ్రోన్ టెక్నాలజీ పార్కు స్థలాన్ని గుర్తించండి: సీఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్టార్టప్ హబ్‌గా తీర్చిదిద్దాల్సి ఉందని, ఆదిశగా సమగ్ర ప్రణాళికలు రూ పొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేడు వివిధ ఐటి కంపెనీలు ద్వితీయశ్రేణి నగరాలకు విస్తరించేందుకు ఆసక్తి కనపరుస్తున్న నేపథ్యంలో ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చేలా ప్రయత్నాలు చేయా లన్నారు. ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్మునికేషన్స్ ఆర్టీజీ ఎస్ విభాగాలపై స సీఎం చంద్రబాబు పలు కార్య క్రమాల్లో భాగంగా ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యు నికేషన్స్ సమీక్షను నిర్వహించారు. ఈ సం దర్భం గా సీఎం మాట్లాడుతూ విశాఖపట్నం ఐఐఎం, తిరుపతి ఐఐటీ ఇతర ఎడ్యుకేషన్ సం స్థల సహకారంతో దేశవ్యాప్తంగా ఉత్తమ విధా నాలను అనుసరిస్తున్న స్టార్టప్‌లను గుర్తించి వాటని రాష్ట్రానికి తీసుకొచ్చే ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీ టెస్టింగ్ పార్కు ఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలని ఆదేశించారు. పౌరులకు అవసరమైన వివిధ రకాల సేవలను అందించేందుకు యాప్ అందుబాటులోకి తెచ్చేలా రూపకల్పన చేయాలన్నారు. ఇప్పటికే టాటా సంస్థ ఈ విషయంలో ప్రత్యేక యాప్ రూపొందించి కొంత వరకూ మెరుగైన సేవలను అందిస్తోందని చెప్పారు. పౌరులకు సంబంధించి పలు రకాల సేవలందించడంలో లాజికల్ కన్వర్జన్ కు రావాలన్నదే తన ఆలోచన అని, ఆ దిశగా వెంటనే కసరత్తు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు ఎస్ఆర్ఎం ఆర్టిఫిషియల్ ఇంటి లెజెన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు రిలయెన్సు సంస్థ ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో సైబర్ సెక్యురిటీ సంబంధించి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉం



దన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని సీసీ కెమెరాలను పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఏ ఘటన జరిగినా గుర్తించి కాలంలో చర్యలు తీసుకునేలా పూర్తిగా అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. రాష్ట్ర మానవ వనరులు, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ అండ్‌ఆర్టీజీఎస్ శాఖ మాత్యులు నారా లోకేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అన్ని విధాలా ప్రోత్స హించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విధానంలో ప్రజల సమస్యలను స్ట్రీమ్ లైన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఐటీ ఎలక్ట్రానిక్స్ రంగంలో మెరుగైన అభివృద్ధి తీసుకోవాల్సి న అంశాలపై ఒక సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా ఏపీ ఫైబర్ నెట్ ఎండి దినేశ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వైద్య, ఆరోగ్యం మరింత పటిష్టం మంత్రి సత్యకుమార్

**కడప, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్య రంగాన్ని, వైద్య విద్యను మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం వైఎస్ఆర్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ జిజిహెచ్ ప్రాంగణంలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో రూ.14 లక్షలతో అభివృద్ధి చేసిన మిని ఆడి టోరియం, ఎమర్జెన్సీ డెంటల్ క్లినిక్, సెంట్రల్ ల్యాబ్‌లో రూ.2లక్షలతో ఏర్పాటు చేసిన అధు నాతన పరికరాలను, అలాగే రిమ్స్ సూపర్ స్పెషాలిటీ బాకులో రూ.6 కోట్లకు పైగా వెచ్చించి నూతనంగా ఏర్పాటు చేసిన క్యాథ్ లాబ్ సెం టర్‌ను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపల్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, జెసి అదితిసింగ్‌లతో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు.అనంతరం దంత వైద్యకళాశశల మిని ఆడిటోరియంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏ ఒక్క నిరుపేద ప్రాణానికి వైద్యం కొరత రాకూడదన్న సహృద్భావంతో రాష్ట్ర సిఎం చంద్రబాబు, వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం పూర్తి ఉచితంగా అందిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య రంగాన్ని, వైద్య విద్యను మరింత పటిష్టం చేస్తున్నాయన్నారు. గ్రామస్థాయిలో కూడా నాణ్యమైన ప్రభుత్వ వైద్యాన్ని అందిం చాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయన్నారు.

# హైకోర్టును ఆశ్రయించిన ఏఆర్ డెయిరీ

**విజయవాడ,సెప్టెబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ తయారీ కల్తీ నెయ్యి సరఫరా తిరుమల తిరుపతి దేవస్థానం ఫిర్యాదుతో ఏఆర్ డెయిరీపై పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ నేసథ్యంలో ఆ సంస్థ ఎండీ రాజశేఖరన్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలుచేసారు. వివరణ తీసుకోకుండా కేసు పెట్టడం సహజ న్యాయసూత్రాలకు విరుద్దమని పిటిషన్‌లో పేర్కొన్నారు. అరెస్ట్ సహా ఎలాంటి తొందపాటు చర్యలు తీసుకోవద్దని కోరారు.

బెయిల్ మంజూరులో ఎలాంటి షరతులు విధించినా కట్టుబడి ఉంటానని, కేసు దర్యాప్తునకు సహకరిస్తానని పిటిషన్‌లో తెలిపారు.ఈ పిటిషన్ విచారణ మంగళవారం జరిగే అవకాశం ఉంది.

# దసరాకు 6వేల ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రజల సౌక ర్యార్థం రైల్వేశాఖ దేశ వ్యాప్తంగా ఆరు వేల పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపు తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకై దక్షిణమధ్య రైల్వే 650 విశాఖపట్నం డివిజన్ నుంచి మరో 14వెరసి మొత్తం 664 పండుగ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నాయి.

# 'పద్మభూషణ్' మిథున్‌కు 'ఫాల్కే'

>> నిర్మాతగా సేవలందించారు. డిస్కో డాన్సర్ చిత్రం ద్వారా విశేష ప్రేక్షకాదరణ పొందారు. ఇప్పటికే పలు అవార్డులను కూడా సొంతం చేసుకున్నారు. ఇక సినీ రంగంలో ఆయన సేవలను గుర్తించిన కేంద్రం ఈ ఏడాది జనవరిలో ఆయనకు పద్మభూషణ్ అవార్డును కూడా అందచేసింది. ఇప్పుడు దాదా సాహెబ్‌తో సత్కరించనుంది. సోదరుడి మరణంతో తన ఆలోచనలు మార్చుకుని డిస్కో డాన్సర్‌గా అవతారమెత్తిన ఆయన బాలీవుడ్‌లో బెంగాల్ టైగర్ అనే కీర్తి గడించాడు. ఏడుపదుల వయసులో నటుడిగా అలరిస్తున్నారు. సినీరంగానికి ఆయన అందించిన సేవలను గుర్తించిన కేంద్రం తాజాగా ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించింది. బసంతకుమార్ చక్రవర్తి, శాంతి రాణి దంపతులకు 1950 జూన్ 16న మిథున్ చక్రవర్తి జన్మించారు. ఆయన అసలుపేరు గౌరంగా చక్రవర్తి. బిఎస్సీ కెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేశారు. సమాజంలో పెత్తందారి వ్యవస్థతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి ఆయన రగిలిపోయారు. స్వేచ్ఛ అందించేందుకు ఉద్యమబాట పట్టారు. ఉద్యమకారుడిగా ఒక వెలుగువెలిగారు. అదే సమయంలో సోదరుడు మరణించడంతో ఆయన మనసు చలించిపోయింది. ఏం చేయాలో పాలుపోక ఉద్యమ బాట వీడి, ముంబయి వెళ్లి కొత్త జీవితాన్ని ఆరంభించారు. ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేసి, చివరకు ఒక క్లబ్‌లో డ్యాన్సర్‌గా చేరారు. అక్కడిని వచ్చే సినీ ప్రముఖులు ఆయన డ్యాన్స్ చూసి మెచ్చుకున్నారు. అలాంటి సమయంలో 1976లో బెంగాలీ దర్శకుడు మృణాల్‌సేన్ మృగయాలో నటుడిగా తొలి అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలోనే యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్నారు. మృగయాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మిథున్ తొలి ప్రయత్నంలోనే ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నాడు. ముంబయి రోజులను గుర్తు చేసుకుంటూ ఆయన గతంలో ఓ ఇంటర్వ్యూలో 'ఫుట్‌పాత్ నుంచి ఈ స్థాయికి వచ్చా. ముంబయి వచ్చినప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. పబ్లిక్ పార్కులు, హాస్టల్స్ ఆవరణల్లో పడుకునేవాడిని. కష్టాలు తట్టుకోలేక చనిపోవాలనిపించింది. కాకపోతే ధైర్యంగా నిలబడ్డా. అన్నింటినీ ఎదుర్కొన్నా అని మిథున్ తెలిపారు. 1982లో విడుదలైన షౌకిన్, అశాంతి వంటి చిత్రాలు ఆయనకు స్టార్ స్టేటస్ అందించాయి. అదే ఏడాదిలో విడుదలైన డిస్కో డ్యాన్సర్ ఆయనకు ప్రపంచదేశాల్లో గుర్తింపు తెచ్చిపెట్టింది. ఐయామ్ ఎ డిస్కో డాన్సర్ అంటూ ఆయన స్టెప్పులకు సినీ ప్రియులు ఉర్రూతలూగారు. ఆ తర్వాత ఆయన వెనక్కి తిరిగిచూసుకోలేదు. హీరోగా వరుస సినిమాల్లో యాక్ట్ చేశారు. హీరో అనే మాటకు ఆయన అర్థం మార్చేశారు. బలిష్టమైన శరీరం, బ్రేక్ డ్యాన్సులు ఆశ్చర్యపరిచే ఫైట్లతో ప్రేక్షకులతో ఔరా అనిపించుకున్నారు. అప్పట్లోనే ఆయనకు సిక్స్ ప్యాక్‌బాడీ ఉండేది. 1989లో ఒకే ఏడాదిలోఅత్యధిక సినిమాలు విడుదలైన హీరోగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సొంతం చేసుకున్నారు. బాలీవుడ్‌లో బెంగాల్ టైగర్ అని కీర్తి పొందారు. తర్వాత ఆయన హీరోగానే కాకుండా విలన్, సహాయ నటుడు పాత్రలు పోషించారు. అగ్నిపథ్‌లో సహాయ నటుడిగా నటించిన ఆయనకు ఫిలింఫేర్ అవార్డు దక్కింది. హిందీలోనే కాక, బెంగాలీ, ఒరియా, భోజ్‌పురి చిత్రాల్లో నటించిన మిథున్ మూడుజాతీయ అవార్డులు, నాలుగు ఫిలింఫేర్ అవార్డులు అందుకున్నారు. దాదాపు 370 చిత్రాల్లో నటించిన ఆయన రోజులు నాలుగు షిఫ్టుల్లో పనిచేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఫ్యాన్స్ నా నుంచి డాన్స్‌లు ఫైట్స్ కోరుకునేవారు. నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన అభిమానులకు నా ధన్యవాదాలు అని చెప్పారు. అవకాశాలు రావడం పూర్తిగా ఆగిపోకముందే ఆయనే సినిమాలకు దూరంగా వెళ్లారు.

ఊటిలో ప్రకృతి ఒడిలో ప్రశాంత జీవనం గడిపుతూనే మోనార్క్ గ్రూప్ పేరుతో హోటల్ బిజినెస్‌లోకి అడుగుపెట్టారు. నటుడు, వ్యాపారవేత్త, నిర్మాతగా బిజీగా ఉన్నప్పటికీ ప్రజల కోసం పాటుపడాలని మిథున్ భావించారు. రాజకీయాలు అందుకు ఉపయోగ పడతాయని నమ్మారు. తృణమూల్ కాంగ్రెస్‌లో చేరిన ఆయన 2014లో రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. 2016లో ఆ పదవికి రాజీనామా చేసి, 2021లో బిజెపిలో చేరారు.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 30/09/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 090012
2nd Prize Rs.7000/- 52382
3rd Prize Rs.3500/-
06533 11831 13105 17683 17741
23475 37480 38278 55635 71314
4th Prize Rs.200/-
1647 1779 1850 3078 3436
5568 6389 8325 8919 9514
5th Prize Rs.100/-
3307 3596 3819 4080 4343
5009 6573 7042 8258 9484
6th Prize Rs.50/-
0072 2398 4065 5376 7078 8818
0163 2713 4133 5430 7156 8828
0576 2728 4199 5445 7219 8947
1020 2899 4342 5466 7373 9080
1135 2996 4407 5553 7610 9182
1182 3050 4450 5690 7693 9263
1251 3116 4480 5786 7767 9386
1264 3125 4591 6160 7829 9391
1274 3207 4620 6377 7886 9396
1325 3342 4659 6414 7954 9423
1513 3456 4769 6550 8001 9512
1518 3506 4979 6599 8027 9578
1555 3692 5012 6637 8199 9620
1851 3715 5072 6735 8481 9857
1911 3761 5095 6769 8512 9890
2141 3797 5176 6869 8608
2187 4017 5374 7060 8732

**SINGAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 050851
2nd Prize Rs.7000/- 29618
3rd Prize Rs.3500/-
20498 26591 34717 46214 53177
72196 72393 73934 76570 79698
4th Prize Rs.200/-
1242 1354 1543 4136 4647
5153 5268 6996 8880 9488
5th Prize Rs.100/-
2780 3303 3818 5182 5393
6286 6477 6665 8672 9422
6th Prize Rs.50/-
0037 1650 4160 6021 7468 9120
0069 1731 4503 6024 7531 9125
0472 1809 4728 6062 7550 9130
0493 1900 5025 6146 7581 9151
0571 1921 5082 6378 7697 9175
0719 2186 5254 6653 7735 9283
1033 2319 5298 6672 7849 9417
1048 2438 5332 6845 7901 9424
1076 2466 5340 6855 7916 9485
1255 2689 5364 6858 7961 9521
1394 3248 5444 7010 8213 9574
1464 3382 5521 7049 8329 9778
1477 3456 5604 7060 8391 9837
1495 3742 5619 7084 8610 9881
1507 3836 5841 7107 8844 9997
1515 3979 5925 7252 8906
1588 4128 5945 7253 9106

## THE GOVERNMENT OF BODOLAND

Results of 30/09/2024
M.R.P. ₹.2/-

**DEAR SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 511669
2nd Prize Rs.7000/- 46888
3rd Prize Rs.3500/-
18159 23971 31690 36060 42811
44366 52393 81441 94752 99847
4th Prize Rs.200/-
0017 2144 2474 2844 4163
5398 8140 8425 8621 8965
5th Prize Rs.100/-
1151 2425 2512 3034 5932
6414 6930 8629 9050 9428
6th Prize Rs.50/-
0003 2445 3903 5947 7374 8785
0072 2476 4141 6053 7468 9025
0167 2502 4199 6081 7668 9084
0221 2610 4231 6148 7805 9178
0357 2708 4312 6174 7945 9219
0467 2839 4837 6294 7950 9265
0482 2851 4859 6362 8072 9296
0633 2864 4984 6396 8135 9731
0786 2902 5187 6409 8196 9734
1158 2930 5214 6546 8235 9846
1274 2937 5361 6612 8289 9867
1345 2971 5559 6668 8334 9890
1696 3060 5613 6851 8380 9902
2142 3145 5787 6943 8442 9950
2153 3172 5845 7001 8488 9968
2307 3573 5873 7210 8557
2318 3873 5916 7266 8708

**THANGAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 897516
2nd Prize Rs.7000/- 36999
3rd Prize Rs.3500/-
21928 24759 26326 37316 38920
53040 54265 55916 58120 91378
4th Prize Rs.200/-
1740 2172 2313 2861 3401
3662 5689 7968 8126 9993
5th Prize Rs.100/-
1065 2442 5803 5972 6278
6396 6519 7805 9395 9432
6th Prize Rs.50/-
0218 1631 3106 4889 7051 8862
0226 1978 3110 4946 7078 8925
0269 2000 3172 5068 7117 8990
0324 2106 3239 5085 7130 9021
0337 2239 3304 5138 7146 9066
0342 2247 3484 5483 7159 9268
0378 2262 3715 5617 7238 9369
0525 2270 3768 5697 7613 9371
0606 2324 3796 5946 7789 9424
0897 2484 3929 6085 7916 9433
0908 2512 3943 6202 7943 9541
1159 2701 4282 6363 8215 9788
1311 2749 4557 6402 8234 9828
1390 2823 4684 6563 8269 9848
1434 2847 4780 6767 8387 9980
1439 2895 4836 7001 8580
1565 3034 4871 7047 8644

**KUIL SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 553138
2nd Prize Rs.7000/- 41128
3rd Prize Rs.3500/-
40815 45977 52260 57020 58149
59210 69410 74840 79666 88663
4th Prize Rs.200/-
1436 2394 2647 3017 4307
8163 9033 9142 9156 9999
5th Prize Rs.100/-
1771 2748 3424 4657 6239
6984 7382 9037 9247 9931
6th Prize Rs.50/-
0048 1673 3085 4734 5965 7891
0244 1679 3155 4941 6074 7910
0255 1713 3381 4979 6149 7937
0274 1817 3440 4997 6178 7964
0361 1922 3552 5071 6206 7974
0394 1933 3569 5125 6308 8010
0408 1966 3608 5208 6414 8087
0541 2144 3648 5317 6610 8098
0599 2208 3860 5488 6688 8310
0939 2250 4117 5524 6695 8401
0944 2255 4293 5553 7283 8671
1098 2361 4298 5641 7506 8799
1432 2533 4374 5654 7612 9112
1575 2841 4462 5809 7655 9700
1581 2877 4564 5841 7671 9827
1589 2948 4624 5855 7836
1627 3006 4645 5857 7882

**ROSA SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 923797
2nd Prize Rs.7000/- 76380
3rd Prize Rs.3500/-
04049 08967 22410 35935 50697
55239 56904 64754 67205 96536
4th Prize Rs.200/-
0396 1626 1860 2243 2663
4705 4826 6710 8991 9285
5th Prize Rs.100/-
1050 1707 2688 3770 4198
4810 6756 8971 9081 9766
6th Prize Rs.50/-
0025 1357 3063 5034 6954 8445
0270 1496 3202 5093 7000 8531
0282 1662 3208 5241 7129 8602
0341 1710 3281 5248 7239 8684
0440 1722 3329 5295 7291 8743
0483 1731 3410 5445 7335 8784
0496 1772 3419 5456 7380 8925
0695 1998 3527 5599 7462 9113
0847 2071 3805 5877 7509 9343
0877 2315 3988 5965 7585 9387
1011 2469 4275 6025 7835 9503
1082 2480 4297 6192 7869 9531
1174 2623 4359 6388 7899 9533
1247 2870 4429 6490 7999 9904
1257 2895 4575 6525 8010 9942
1321 2961 4681 6537 8149
1340 2998 4936 6760 8381

**ABBLE SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 739130
2nd Prize Rs.7000/- 03729
3rd Prize Rs.3500/-
06349 15647 24417 25494 39617
49496 52240 61149 75505 91591
4th Prize Rs.200/-
1479 2096 3208 4134 6579
8576 9150 9247 9327 9778
5th Prize Rs.100/-
0483 0868 1908 3017 3600
3712 4965 5126 8946 9139
6th Prize Rs.50/-
0103 1896 3583 4287 5731 7842
0124 1948 3630 4307 6076 7891
0209 1956 3641 4360 6248 7905
0224 1960 3646 4429 6257 8368
0242 2004 3689 4563 6289 8389
0288 2102 3735 4654 6495 8725
0651 2158 3741 4783 6609 8789
0703 2202 3795 4883 6669 9149
0877 2416 3865 4993 6677 9184
0899 2649 3971 5005 6803 9531
1166 2792 3974 5076 6806 9678
1375 2866 3990 5159 6855 9732
1398 2912 4100 5220 6958 9773
1491 3077 4146 5299 7109 9889
1554 3119 4150 5330 7418 9915
1604 3306 4152 5513 7422
1765 3473 4270 5593 7551

**NALLANERAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 462157
2nd Prize Rs.7000/- 35646
3rd Prize Rs.3500/-
02482 21001 23523 31477 32091
44200 46231 51707 76619 78179
4th Prize Rs.200/-
2113 2251 2346 3288 4133
4388 5271 7197 9207 9843
5th Prize Rs.100/-
0663 1685 4845 5574 5755
6730 7884 8974 9024 9954
6th Prize Rs.50/-
0052 1654 3424 5822 6637 8112
0063 1686 3461 5846 6718 8202
0393 1802 3568 5882 6762 8301
0401 1973 3579 5933 6765 8673
0410 1990 3661 5944 6790 8844
0461 2174 3715 5975 6828 8943
0727 2231 3875 6001 6855 9026
0737 2313 3984 6005 7020 9029
0915 2332 4109 6009 7178 9070
0935 2420 4151 6054 7348 9177
1041 2435 4160 6059 7360 9462
1068 2461 4307 6137 7430 9525
1109 2499 4698 6176 7684 9723
1218 2544 5132 6369 7697 9933
1233 2632 5380 6581 7945 9984
1289 2929 5630 6593 8000
1474 3198 5769 6607 8090

**KUMARAN SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 378512
2nd Prize Rs.7000/- 04256
3rd Prize Rs.3500/-
06281 07620 12209 45105 55741
65812 70915 73300 74222 89821
4th Prize Rs.200/-
0019 0102 1543 2943 3130
5078 5153 5552 8802 9796
5th Prize Rs.100/-
0788 1162 2022 3274 3409
4372 7546 7583 9207 9368
6th Prize Rs.50/-
0046 1420 2845 4195 6006 8089
0117 1422 3118 4246 6131 8235
0236 1424 3203 4379 6274 8347
0406 1438 3239 4492 6368 8401
0415 1533 3414 4544 6388 8459
0479 1610 3450 4796 6766 8471
0537 1636 3479 5042 6778 8550
0663 1954 3667 5268 6890 8771
0785 1972 3728 5305 6963 8871
0828 2016 3770 5309 7045 8914
0862 2137 3828 5587 7209 8994
1000 2321 3882 5648 7233 9197
1193 2439 3937 5700 7513 9277
1210 2504 3944 5759 7644 9733
1271 2551 3998 5818 7675 9938
1322 2564 4020 5843 8027
1354 2732 4029 5957 8066

**VISHNU SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 748505
2nd Prize Rs.7000/- 19696
3rd Prize Rs.3500/-
22282 23041 30724 32078 73385
80110 86886 88391 90445 95245
4th Prize Rs.200/-
0397 1389 2799 3955 4046
4571 4969 7247 7525 9080
5th Prize Rs.100/-
2354 2903 3845 4379 4778
5316 5462 5630 6176 9470
6th Prize Rs.50/-
0074 1606 3200 5359 6987 7999
0185 1698 3214 5360 7006 8158
0340 2054 3319 5379 7043 8285
0352 2194 3378 5610 7292 8407
0479 2232 3571 5641 7293 8456
0639 2255 3740 5705 7370 8527
0668 2334 4259 5730 7557 8629
0722 2337 4488 5817 7586 8704
0729 2371 4495 5973 7675 8937
0842 2479 4551 6297 7678 9228
0949 2516 4741 6364 7700 9241
0994 2692 4756 6413 7798 9271
1336 2699 4894 6661 7802 9555
1379 2741 4967 6671 7822 9591
1472 2800 5102 6754 7888 9760
1507 2957 5176 6832 7956
1573 3040 5226 6841 7981

**SWARNALAXMI SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 262842
2nd Prize Rs.7000/- 84741
3rd Prize Rs.3500/-
16136 27486 38106 38809 49946
51615 62294 73863 84191 95757
4th Prize Rs.200/-
0170 0782 0853 1466 2861
4408 5462 6606 7663 8607
5th Prize Rs.100/-
1504 2726 2848 3234 3576
5918 6182 6451 8876 8879
6th Prize Rs.50/-
0018 2130 3704 4688 6691 8706
0050 2245 3717 4709 6874 8730
0245 2334 3771 4873 7087 8830
0331 2505 3822 4897 7135 8864
0521 2599 3855 4959 7309 8870
0600 2898 3876 5142 7340 8969
0644 2906 3885 5205 7404 9104
0847 2969 3969 5425 7472 9109
1170 3004 4014 5490 7581 9197
1209 3035 4048 5522 7768 9245
1344 3232 4188 5614 7834 9488
1519 3364 4287 6112 7882 9574
1588 3428 4345 6346 8013 9662
1774 3483 4353 6421 8205 9788
1852 3488 4365 6432 8358 9924
1961 3489 4381 6653 8401
2107 3661 4413 6688 8463

**LION SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 859668
2nd Prize Rs.7000/- 15286
3rd Prize Rs.3500/-
15679 26155 26535 37545 48652
61475 72643 83194 83787 94612
4th Prize Rs.200/-
0318 3053 4143 4165 5291
6901 7058 7388 7714 8658
5th Prize Rs.100/-
4898 5545 6009 6560 6729
6906 7154 7642 9839 9938
6th Prize Rs.50/-
0309 2505 3769 5111 6876 8283
0356 2602 3992 5122 6937 8423
0371 2702 4108 5434 6981 8506
0374 2744 4134 5677 7011 8829
0573 2745 4182 5793 7152 8833
0585 2872 4274 5829 7173 8900
0811 2947 4401 6133 7349 8931
0973 2960 4472 6243 7423 9120
0992 2962 4478 6255 7453 9437
1046 3164 4572 6333 7495 9544
1053 3209 4816 6357 7751 9643
1166 3352 4894 6433 7787 9758
1497 3383 4912 6465 8101 9761
1573 3507 4950 6578 8174 9944
1618 3598 5024 6619 8224 9950
1722 3616 5057 6714 8234
1747 3690 5099 6806 8260

## వారం - వర్జ్యం

తేది : 01-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి, రా.9.40
పుబ్బ ఉ.9.15
వర్జ్యం సా.5.23-7.12
దు.ఉ.8.30-9.18
2) రా.10.53-11.41
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సంతానం నూతన విద్యావకాశాలు పొందుతారు.

**మిథునం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.ధన,వస్తు లాభాలు.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు. పట్టుదలతో ముందుకుసాగుతారు. వాహనసౌఖ్యం.

**సింహం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు.

**కన్య :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. రాజకీయ, పారిశ్రామిక కళారంగాలలోని వారికి కొంత అనుకూలం.

**తుల :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం:** శ్రమ తప్ప ఫలితం అంతగా ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టినా ముందుకు సాగవు. స్వల్పధనలాభం.

**ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**మకరం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలకు హాజరుతారు.

**కుంభం :** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.10.2024న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం #24-29, Opp. Masid, Above Jio Office, Narasannapeta, Srikakulam Dist - 532421. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**NARASANNAPETA VIZAG ARVOG BRANCH :**
NARA-19742, NARA-63926, NARA-74829

For More Details, Contact : Veera Bhararao, Mob. : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.10.2024 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం Kapileswarapuram Road, Ground Floor, 19-1-13, Ravulapalem Road, Mandapeta, Konaseema, Andhra Pradesh - 533308. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**MANDATPETA ARVOG F :** MAND-04099, MAND-62071, MAND-40910, MAND-09087, MAND-82783, MAND-20993, MAND-46160, MAND-35296, MAND-51579.

For More Details, Please Contact :
JOGESWARARAO NAVARA, Mobile : 7416735560

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.10.2024న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**VIJAYANAGARAM ARVOG BRANCH:** VIJA-83536, VIJA-32312, VIJA-28262, VIJA-57801. **VIZAG ARVOG BRANCH :** VIZA-53482, VIZA-86024, VIZA-54570, VIZA-38393, VIZA-94434, VIZA-70630, VIZA-14109, VIZA-24040, VIZA-27786, VIZA-61683, VIZA-48026, VIZA-01598.

For More Details, Please Contact:
VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం వారి సమక్షంలో**
డి.నెం. 31-31-21, క్రింది & 1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020.

**Case No. OA 936/2022**

చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు. డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) రూల్స్, 1993 లోని రూల్ 5 యొక్క సబ్-రూల్(2ఎ) తో చదవండి.

కెనరా బ్యాంక్, ఎం.వి.పి. బ్రాంచ్, విశాఖపట్నం ప్రాతినిధ్యం వహిస్తున్న POA హోల్డర్ & అధీకృత సంతకందారు
మరియు
పులగం సాయి కుమార్ రెడ్డి

టు:
D1) శ్రీ పులగం సాయి కుమార్ రెడ్డి, తండ్రి: స్నేహరెడ్డి, డి.నెం.7-15-2/3, పద్మజా హాస్పిటల్ రోడ్డు, పాత గాజువాక, విశాఖపట్నం-530026. ప్రత్యామ్నాయ చిరునామా: డి.నెం.29-13-30/A, లలితా కాలనీ, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.
D2) శ్రీ తేతల చంద్రమౌళి రెడ్డి, తండ్రి: నారాయణ రెడ్డి, డి.నెం.20-19-28, గొల్ల వీధి, విశాఖపట్నం-530001. ప్రత్యామ్నాయ చిరునామా: డి.నెం.29-13-30/A, లలితా కాలనీ, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.

**పత్రికా ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

OA/936/2022, గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి/రిజిస్ట్రార్ ముందు తేది. 10-12-2024న లిస్ట్ చేయబడినది.
గౌరవనీయ ట్రిబ్యునల్ సెక్షన్ 19(4) క్రింద పేర్కొన్న దరఖాస్తుపై సమన్లు/నోటీసులు జారీచేయబడ్డాయి. (OA) క్రింద రూ.20,70,419.26 పై ఋణాల రికవరీ కొరకు దావా మీకు వ్యతిరేకంగా దాఖలు చేయబడ్డాయి. (పత్రాల కాపీలతో పాటు దరఖాస్తు మొదలైనవి జతచేయబడ్డాయి).
చట్టంలోని సెక్షన్ 19, సబ్ సెక్షన్ (4) ప్రకారం మీరు, ప్రతివాదులు ఈ క్రింది విధంగా నిర్దేశించబడ్డారు:
(i) సమన్లు వంపిణీ చేసిన ముప్పై రోజులలోగా ప్రతిపాదించిన చర్య ఎందుకు మంజూరు చేయకూడదో చూపించడానికి;
(ii) అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద దరఖాస్తుదారు పేర్కొన్న ఆస్తులు మరియు ఇతర యాజమాన్యాలు కాకుండా ఇతర ఆస్తుల వివరాలను బహిర్గతం చేయడం;
(iii) అసలైన దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద బహిర్గతం చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులు లేదా అటువంటి ఇతర ఆస్తులను అమ్మకం చేయడం లేదా ఇతర క్రయ వ్యవహారాల నుండి మీరు నిరోధించబడ్డారు. ఆస్తుల జోడింపు కొరకు దరఖాస్తు యొక్క విచారణ పెండింగ్‌లో ఉంది.
(iv) మీరు ఈ లోపు ఆ ఆస్తులను క్రయం ద్వారా బదిలీ చేయకూడదు. విక్రయం లేదా ఇతరత్రా తమ వ్యాపారం యొక్క సాధారణ పద్ధతి తప్ప, భద్రతా ఆసక్తిని సృష్టించిన మరియు / లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులపై ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా బహిర్గతం చేయబడిన ఆస్తులను విక్రయించరాదు, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదలాయించకూడదు.
(v) సురక్షితమైన ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చిన అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అటువంటి విక్రయ ఆదాయాన్ని బ్యాంకు లేదా ఆర్థిక సంస్థల వద్ద సెక్యూరిటీ వడ్డీని కలిగి ఉన్న ఖాతాలో జమ చేయాలి.
మీకు దరఖాస్తుదారు అందించిన దావా యొక్క కాపీతో వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయాలని మరియు తేది. 10-12-2024న ఉదయం 10:30 ని॥లకు ప్రిసైడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని కూడా మీరు నిర్దేశించబడ్డారు. మీరు దరఖాస్తు చేయుటలో విఫలమైతే మీ గైర్హాజరు సమయంలో నిర్ణయం తీసుకోబడుతుంది.
నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది 10.09.2024న జారీచేయబడినది.
సమన్లు జారీ చేసిన అధీకృత అధికారి వారి సంతకం



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: ఎస్ఎల్‌టి ఎస్ఎమ్‌టి దోభి, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : శ్రీమతి కెవిఎన్ఎన్ రత్నం, భర్త : కె. శ్రీనివాసరావు, డి.నెం.10-1-104, పిల్లా వారి వీధి, ఫిష్ మార్కెట్ దగ్గర, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా - 531001. శ్రీమతి వెదురుపర్తి దుర్గ మల్లేశ్వరి, భర్త : వి. శ్రీనివాసరావు, డి.నెం.12-4/1-13, సత్య సాయి నగర్, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా - 531001. వేరొక చిరునామా: శ్రీమతి వెదురుపర్తి దుర్గ మల్లేశ్వరి, భర్త: వి. శ్రీనివాసరావు, డి.నెం.2-117, సత్యనారాయణపురం, రామాలయం దగ్గర, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా - 531001.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.17-06-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.16-06-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.94,77,525/- (అక్షరాల తొంభై నాలుగు లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.17.06.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.24.08.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 31-08-2022న (వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.17-06-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**చరాస్తి వివరములు**
డాక్యుమెంట్లలో తెలిపిన హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తి ప్లాంట్ & మెషినరీ మొ॥, మెస్సర్స్ ఎస్ఎల్‌టి ఎస్ఎమ్‌టి దోభి, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : శ్రీమతి కెవిఎన్ఎన్ రత్నం, భర్త : కె. శ్రీనివాసరావు మరియు పార్టనర్ : శ్రీమతి వెదురుపర్తి దుర్గ మల్లేశ్వరి, భర్త: వి. శ్రీనివాసరావు, డి.నెం.12-4/1-13, సత్య సాయి నగర్, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా - 531001 చిరునామా వద్ద కలదు.

తేది: 30-09-2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# ప్రపంచ సవాళ్లకు తత్వ చింతన దోహదం

## - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు - ప్రముఖ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి వేడుకల్లో ప్రసంగం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను భారతీయ తత్వ చింతనే పరిష్కరమని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు



వెంకయ్యనాయుడు చెప్పారు. ప్రముఖ భారతీయ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి శతజయంతి సందర్భంగా సోమవారం నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ సచ్చిదానందమూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో-ఏషియన్ ఫిలాసఫీ నిర్వ హించిన ప్రత్యేక సదస్సుకు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొత్త సచ్చిదానందమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ఇప్పటివరకు ముద్రితం కాని ఆచార్య సచ్చిదానందమూర్తి రచనలను "ఆన్ ఎడ్యుకేషన్ అండ్ ది ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్" పేరుతో ప్రొఫెసర్ అశోక్ వోహ్రా,కె.రమేష్ సంపాదక త్వంలో తీసుకొచ్చిన పుస్తకాన్ని,ఆయన స్మృతి చిహ్నంగా తీసుకొచ్చిన పోస్టల్ కవర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఆధునిక విద్యా బ్యాసంలో తత్వశాస్త్రం ఒక ప్రత్యేక విభాగంగా రూపుదిద్దుకోవడం మనిషి వికాసానికి,సమాజ వికాసానికి ఎంతో మేలుచేసే విషయం.అయితే ఒక ప్రత్యేక విభాగానికే పరిమితం కాకుండా బాల్యదశ నుంచే పాఠ్యప్రణాళికలో మన తత్వ విజ్ఞానాన్ని క్రమ బద్ధమైన భాగంగా చేయడంవల్ల దీర్ఘ కాలికంగా మన దేశా నికి ఎంతో ప్రయో జనకరం, అని సూ చించారు. విద్యార్థి దశలోనే సరైన, సానుకూల బీజాలు నాట గలిగినప్పుడే మంచి పౌరులు, తద్వారా మంచి సమాజం ఏర్పడుతుందని చెప్పారు. 20వ శతాబ్దంలోనేడు కృష్ణమూర్తి,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తర్వాత భారతీయ తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తంచేసిన గొప్ప జ్ఞాని కొత్త సచ్చిదానందమూర్తి అన్నారు." జ్ఞా నస ముపా ర్జనలో దాన్ని పదిమందితో పంచు కోవడంలో వారు చూపిన తపన నేటి తరానికి స్ఫూర్తి దాయకం" అని వెంకయ్యనాయుడు అన్నారు. ఒకసాధారణ రైతు కుటుంబంలో పుట్టిన సచ్చిదానంద మూర్తి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్థాయికి ఎదగడం వెనుక ఆయన స్వయంకృషి ఉందన్నారు. సచ్చిదానంద భారతీయ తత్వాన్ని అనుభవం వునా జీర్ణించుకొని ఆచరించి చూపిన ఆధునిక ఋషి అన్నారు."భారతీయ తత్వ దర్శనం పట్ల ఏకాదు ఇతర దేశాల్లోని తత్వ చింతనలను కూడా పూర్తిగా ఆకళింపు చేసుకున్న గొప్ప జ్ఞాననిధి" అని చెప్పారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సచ్చిదానంద మూర్తి పేరిట ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో -ఏషియన్ ఫిలాసఫీ పేరుతో తత్వ శాస్త్ర కేంద్రాన్ని ఏర్పాటుచేయడం సంతోషకరమన్నారు.నేటితరం విద్యార్థులు కొత్త సచ్చిదానంద మూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కులమతాలతో పాటు యుద్ధాలు లేని సమాజాలు,దేశాలు, ఉన్నప్పుడు మానవాళి సుఖశాంతులతో ఉంటుందన్నారు. ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి గుంటూరులో ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధంగా పిజి కేంద్రం ఏర్పాటుకు ముఖ్య భూమిక పోషించారని పేర్కొన్నారు.తన తండ్రి మండలి వెంకటకృష్ణరావు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు సచ్చిదానంద మూర్తి వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి వీసిగా నియమించారని చెప్పారు. కీలకోపన్యాసం చేసిన ప్రొఫెసర్ అశోక్ వోహ్రా మాట్లాడుతూ విశ్వవిద్యాల యంలో పూర్తిస్థాయి ఫిలాసఫీ విభాగాన్ని ఏర్పాటుచేసి విద్యార్థులకు బోధన,పరిశోధన అందు బాటులోకి తేవాలన్నారు.ఫిలాసఫీ అవసరాన్ని గుర్తించటట్లే నేడు ప్రతిష్టాత్మక విద్యాసంస్థలైన ఐఐటీలు సైతం ఫిలాసఫీ విభాగాలను ఏర్పాటుచేసి అక్కడి విద్యార్థులకు బోధిస్తున్నా రని వివరించారు.కొత్త సచ్చిదానంద మూర్తి రచనలు వివిధ భాషల్లోకి అనువదించాలని సూచించారు.

సమకాలిన అంశాలకు అనుగుణం గా సచ్చిదానంద మూర్తి తత్వశాస్త్రం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సదస్సులో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు, రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్న షీల మణి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం మాట్లాడారు. ఈ సదస్సులో అధికారులు, విద్యావేత్తలు, మేధావులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుస్తకంపై వచ్చిన రూ.50 లక్షల ఆదాయం పేద విద్యార్థులకు: మాజీ మంత్రి గల్లా అరుణకుమారి



తన స్వీయచరిత్ర పుస్తకాన్ని చంద్రబాబుకు అందిస్తున్న మాజీ మంత్రి గల్లా అరుణకుమారి

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** చిన్నతనంలోనే తల్లి మరనించగా తండ్రి పెంపకంలో సమాజాన్ని చదివారు ఆమె. మాజీ మంత్రిగా, అమరరాజ సంస్థల సహ వ్యవ స్థాపకురాలిగా పేరుప్రఖ్యాతులున్నా ఆమె నిత్య సమాజ సేవకురాలు, రాజగోపాల నాయుడు కుమార్తెగా, రామచంద్ర నాయుడు భార్యగా జయదేవ్ రమాదేవిల తల్లిగా మాత్రమే కాక ఓ రచయితగా అవతారమెత్తి తన జీవితాన్ని తానే రాసుకున్నారు. ఆమే చిత్తూరు జిల్లాకు చెందిన గల్లా అరుణకుమారి, ఇటీవల ఆవిష్కరించిన ఆమె స్వీయచరిత్ర పుస్తకం మొదటి ప్రతులు 5000లకు పైగా అమ్ముడయ్యాయి. వచ్చిన నగదును పేద విద్యార్థుల చదువులకు ఉపయోగపడేలా ట్రస్ట్‌కు విరాళంగా అందించనున్నారు. ఈ సందర్భంగా ఆమె ఈనాడుతో మాట్లాడారు. నిజానికి ఈ పుస్తకాన్ని ఉచితంగానే ఇవ్వాలన్న ఆలోచన ఉండేది. కానీ నా స్వీయచరిత్ర రాయడంలో సహకరించిన రచయితల నామిని సుబ్రహ్మణ్యం నాయుడు, సాకం నాగరాజాలు ఉచితంగా ఇవ్వడం వల్ల ఎదురయ్యే పరిస్థితులను వివరించారు. వెయ్యి పేజీలు ఉన్న ఈ పుస్తక ప్రతులను అమ్మిన సొమ్మును సేవా కార్యక్రమాలకు వాడాలని అప్పటికప్పుడే, అను కున్నా. పుస్తకం వెల రూ.1000 గా నిర్ణయించింది. ఆ సందర్భంలోనే తొలి ముద్రణలో 5000 పైగా పుస్తకాలు అమ్ముడుపోయాయి. వచ్చిన డబ్బు రూ.50 లక్షలనే అక్టోబరు 2న శ్రీకృష్ణదేవరాయ ఎడ్యు కేషనల్ ట్రస్ట్‌కు విరాళంగా ఇస్తున్నా. నేను చదువుకునే రోజుల్లో మా ఊళ్లో బాగా చదివే ఓ విద్యార్థి ఉండేవారు. పేదరికంవల్ల చదువుకు ఇబ్బంది ఏర్పడటంతో మా నాన్న అతనికి పాకెట్ మనీగా కొంత సొమ్మిచ్చేవారు. అది గమనించిన నేను నా మిత్రుల సహకారంతో నెలకు కొంత సొమ్ము జమచేసి, ఆ అబ్బాయి పుస్తకాల ఖర్చులకు ఇచ్చేవాళ్లం, పెళ్లి తరువాత మా ఆయనకు ఈ విషయం తెలియడంతో అలాంటి వాళ్లకోసం ఏదైనా చేయాలని ఆలోచించి స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. అప్పటినుంచి చదువుకునే పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తున్నాం. నా ఈ విరాళం కూడా వాళ్లకు ఈ విధంగానే ఉపయోగపడ నుంది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు పుస్తకం అందజేశా వాళ్లిద్దరి దగ్గరా డబ్బులు తీసుకున్నాం.

రూ.వెయ్యి ఇచ్చిన తరువాత ఈ పుస్తకం చదువుతాను. ఒకవేళ కంటెంట్ లేకుంటే నా రూ.వెయ్యి నాకు తిరిగివ్వాలి అని సీఎం సరదాగా అన్నారు. వెంటనే కంటెంట్ నచ్చకపోతో రూ.వెయ్యి కాదు నేనే మీకు రూ.రెండు వేలు ఇస్తా అని నవ్వుతూ నేనూ సవాల్ విసిరాను. నిజానికి ఒకప్పటిలా పుస్తకాలు చదివేవాళ్లు లేరు. చిన్నపిల్లలకు కథలు చెప్పి గోరుముద్దలు తినిపించే రోజుల నుంచి సెల్‌ఫోన్‌లో వీడియోలు చూపించి అన్నం పెట్టే రోజుల్లోకి వచ్చాం. చేతిరాతలు తగ్గిపోయాయి. ఎంత సాంకేతికత పెరిగినా వచ్చిన పుస్తకాన్ని చేతుల్లోకి తీసుకొని చదవడం లోనే సంతృప్తి ఉంటుంది అని గల్లా అరుణకుమారి వివరించారు.

# ఏడేళ్ల చిన్నారి అస్వియ కిడ్నాప్ -11బృందాలతో దర్యాప్తు ముమ్మరం



అస్వియాఅంజుం

**పుంగనూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణానికి చెందిన ఉబేదుల్లా కాంపౌండు నుంచి ఏడేళ్ళ అస్వియా అంజుం ఆదివారం రాత్రి ఏడు గంటల నుంచి అదృశ్యం కావడం ప్రజలలో తీవ్ర ఆందోళన రేకెత్తిం చింది. వివరాలిలా ఉన్నాయి. ఉబేదుల్లా కాంపౌండుకు చెందిన అమ్జాద్‌కుమార్తె అస్వియ ఆదివారం ఇంటికి దగ్గరలోనే ట్యూషన్‌కు వెళ్ళి ఇంటికి తిరిగి వచ్చింది. అనంతరం ఇంటివద్ద చుట్టుపక్కల పిల్లలతో ఆడుకుంటుండగా కుటుంబీకులు గమనించారు. కొంతసేపటికి అస్వియ జాడ లేకపోవడంతో ఖంగారుగా కుటుంబీకులు వీధి మొత్తం వెదికారు. ప్రయోజనం లేకపోవడంతో తెలిసిన వారిండ్ల వద్దకు వెళ్ళి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.

ఆదివారం రాత్రి మొత్తం ఎక్కడ వెదికినా బాలిక కనుపించక పోవడంతో, బహుశా కిడ్నాప్ జరిగిఉంటుం దని, ఆదివారం రాత్రి పదిగంటలకు కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సీసిఐ భాస్కర్ ఆధ్వర్యంలో మూడు బృందాలు తీవ్రంగా వెదికినా జాడలేక పోవడంతో సమాచారాన్ని ఎస్పీకు అంద చేశారు. దీంతో గంటల వ్యవధిలో ఎస్పీ మణికంఠ చందోళ్ ఆదేశాలమేరకు క్లూస్‌టీం, డాగ్‌టీం రంగంలోనికి దిగాయి.బాలిక ఇంటి వద్ద నుంచి వెళ్ళి జాడలను పోలీసుజాగిలం పసిగట్టి పలు దారులలో పరుగులు తీసింది. సోమవారం మొత్తం ఏడు బృందాలు బాలిక ఆచూకి కోసం తీవ్రంగా గాలించారు. ఈసందర్భంగా పోలీసులు కుటుంబీకుల సెల్‌ఫోన్‌ల చాటింగ్‌తో పాటూ తండ్రి అమ్జాద్ ఫైనాన్స్ వ్యాపారానికి చెందిన వ్యక్తుల వివరాలు కూడా సేకరించారు.బాలికను ఎవరో కిడ్నాప్ చేసిఉంటారనే అనుమానాలు వెల్లడౌతున్నాయి.

# తిరుమల సమాచారం

## తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు - అక్టోబర్ 3న అంకురార్పణ - 4న ధ్వజారోహణం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వైకుంఠం నుంచి శ్రీనివాసుడు వేంకటాద్రిపై వెలసిన తొలిరోజుల్లోనే బ్రహ్మదేవుడు లోకకల్యాణం కోసం జరిపించిన ఉత్సవాలకు బ్రహ్మోత్సవాలు అని పేరు వచ్చాయి. ఏడుకొండలదేవుడికి తొమ్మిదిరోజులు భక్తిశ్రద్ధలతో, వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా అక్టోబర్ 3వతేదీ గురువారం రాత్రి అంకురార్పణతో శ్రీకారం చుట్టనున్నారు. అక్టోబర్ 4వతేదీ శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో ఉత్సవాలు మొదలవుతాయి. తొలిరోజురాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహన సేవతో మొదలై చివరగా అక్టోబర్ 12వతేదీ ఉదయం చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి.ఆలయ మాఢవీధుల్లో వాహనసేవలు నిర్వహిస్తుండటంతో దసరా సెలవులు ప్రారంభంతో భారీగా భక్తులు తిరుమలకు చేరుకోనున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లు టిటిడి అధికారులు ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్ ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. ఆలయ మాఢవీధుల్లో ఉండే భక్తులకు గ్యాలరీలు, తాగునీరు, అన్నప్రసాదాలు, మజ్జిగ,వైద్యసేవలు అన్నీ అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లుచేశారు. గురువారం సాయంత్రం శ్రీవారి సేనాధిపతి శ్రీవిశ్వక్సేనులు ఆలయానికి నైరుతుమూలలో వున్న వసంతమండపానికి ఛత్రఛామర మంగళవాయిద్యాలతో వెళతారు. అక్కడ పుణ్యాహవచనం, భూమిపూజ తదితరాలు నిర్వహించి పుట్టమనున్న సేకరించి మృత్సంగ్రహణంచేస్తారు. ప్రదక్షిణగా ఆలయంలోనికి చేరుకుంటారు. నవధాన్యాలతో అంకురార్పణం జరుగుతుంది. వైఖానస ఆగమశాస్త్రంగా గరుడకేతన ప్రతిష్ట, కంకణధారణ, శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్పస్వామి



సమక్షంలో ఆలయ అర్చకులు, జీయ్యంగార్లు,వేదపండితులు వేదమంత్రోచ్చరణల మధ్య మంగళవాయిద్యాలు మోగుతుండగా బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేస్తారు. బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శుక్రవారంరాత్రి తొలివాహనంగా ఏడుతలల శేషునిపై ఉభయనాంచారులతో కలసి విహరిస్తారు.స్వామిని నిత్యం కొలిచి సేవించే వారిలో శేషుడు ఒకడు. స్వామికి క్షీరసాగరంలో ,పరమపదంలో శయనమందిరంగా ,పడకగా, ఆసనంగా ,పాదుకలుగా, వస్త్రంగా ,గొడుగుగా ఆయా అవసరాలకు తగినట్లు రూపాంతరం చెంది కైంకర్యం చేసే మూర్తి. విశేష జ్ఞాన బలముకలిగినవాడు. ఈ శేషవాహనం దాస్యభక్తికి నిదర్శనం.


**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.10.2024న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం 22-10-18/3, 1st Floor, Thatavarthy Vari Street, Opp. IDBI Bank, Bhimavaram - 534201. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**BHIMAVARAM ARVOG BRANCH:** BHIM-24516, BHIM-20618, BHIM-81062, BHIM-63851, BHIM-33705, BHIM-86621, BHIM-06631, BHIM-90263, BHIM-88141, BHIM-75895, BHIM-51363, BHIM-40701, BHIM-85664, BHIM-20042, BHIM-65256, BHIM-27277, BHIM-93107, BHIM-45753, BHIM-13414. **TADEPALLIGUDEM ARVOG BRANCH:** TADE-05378, TADE-49078, TADE-38042, TADE-25963.

For More Details, Call : VEERA BHADRARAO, Mob. : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.10.2024 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # D. No. 4-4-6, Beside Vijaya Ganpati Temple , Near Income Tax Office, Palakonda Road, Srikakulam - 532001. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**SRIKAKULAM OBS ARVOG DOORSTEP :** SRIK-58068, SRIK-23503, SRIK-64581, SRIK-74461, SRIK-79374. **SRIKAKULAM VIZAG AROVG BRANCH:** SRIK-57797, SRIK-47241, SRIK-81480, SRIK-40575, SRIK-29303, SRIK-04170, SRIK-04696, SRIK-52460, SRIK-44189, SRIK-59372, SRIK-34422, SRIK-20388, SRIK-42562, SRIK-14857, SRIK-66554, SRIK-10005, SRIK-37794.

For More Details, Please Contact:
VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



**బ్యాంక్ ఆఫ్ బరోడా** Bank of Baroda
ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎంవిపి కాలనీ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత : 1. శ్రీ మళ్ళ రామారావు, తండ్రి: శ్రీ ఎమ్. రాము నాయుడు, నివాసం : డి.నెం. 58-26-21/2, గవర వీధి, బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027. 2. శ్రీమతి మళ్ళ మహాలక్ష్మి, భర్త : ఎమ్. రామారావు, నివాసం : డి.నెం. 19-161/1,2, చంద్రానగర్ రామాలయం దగ్గర, చంద్రానగర్ ఏరియా, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.21,59,566/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల యాభై తొమ్మిది వేల ఐదు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) + అన్‌సర్వీడ్ వడ్డీ రూ.51,581.19/- + తేది.22-06-2024 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్/ఇతర ఛార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.25-06-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది మరియు తేది.18.07.2024న "ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్" (ఇంగ్లీష్) మరియు "వార్త (తెలుగు)" దిన పత్రికలలో ప్రచురించబడినది.
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 9 ప్రకారము తేది.28-09-2024న దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం రూ.21,59,566/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల యాభై తొమ్మిది వేల ఐదు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) + అన్‌సర్వీడ్ వడ్డీ రూ.51,581.19/- + తేది.22-06-2024 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్/ఇతర ఛార్జీలు మొ॥నవి, బ్యాంక్ ఆఫ్ బరోడా వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.
సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**
సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా - 530027, గోపాలపట్నం, రామాలయం, చంద్రానగర్ దగ్గర, సర్వే నెం.24/2పి, డి.నెం.19-161/1లోని మొదటి అంతస్తు మొత్తానికి హద్దులు: తూర్పు : ఓపెన్ స్పేస్, పడమర : నడకదారి, కామన్ కారిడార్, మెట్లు, ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం : నడక దారి, కామన్ కారిడార్, మెట్లు.

తేది: 28-09-2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా



**U GRO CAPITAL LIMITED**
4వ అంతస్తు, టవర్ 3, ఈక్వినాక్స్ బిజినెస్ పార్క్, LBS రోడ్, కుర్లా, ముంబై 400070

**డిమాండ్ ప్రకటన**

ది సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్") యొక్క ఏర్పాట్ల క్రింద. చట్టం క్రింద U GRO క్యాపిటల్ లిమిటెడ్ అధీకృత అధికారి అయినందున క్రింది సంతకందారుడు మరియు నిబంధన 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)కు సంబంధిత నోటీస్(లు) పేర్కొనబడిన మొత్తాన్ని సదరు నోటీస్ అందిన తేదీ నుండి 60 రోజులలో తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్(లు)జారీ చేసారు. దిగువ సంతకందారుడు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీస్(లు) యొక్క సర్వీస్‌ను కావాలని తప్పించుకుంటున్నారని నమ్ముతూ అందువలన నిబంధనల ప్రకారం డిమాండ్ నోటీస్ యొక్క సర్వీస్ ఎఫెక్ట్ చేయడం మరియు ప్రచురించడం కారణమైనట్లు ప్రకటించారు. డిమాండ్ నోటీస్(లు)లోని విషయాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| రుణగ్రహీత(లు) పేరు & LAN | డిమాండ్ నోటీస్ తేదీ మరియు సొమ్ము |
|---|---|
| 1) పవర్ టెక్నాలజీస్ 2) K S V లక్ష్మి 2) కేతా లక్ష్మీ నారాయణ LAN - UGVZGTH0000011341 | డిమాండ్ నోటీస్ తేదీ: 10.09.2024 మొత్తం: రూ.5372125/- 05.09.2024 నాటికి |
| తనఖా ఆస్తులు / స్థిరాస్తి వివరణ | |
| రిజిస్ట్రేషన్ కార్యాలయం లంకెలపాలెం వద్ద ఉన్న మరియు అనకాపల్లి యొక్క రిజిస్ట్రేషన్ జిల్లా, విశాఖపట్నం జిల్లా పరిధిలో గాజువాక మండలం, సానివాడ గ్రామం యొక్క సర్వే నం.100/2Aచే కవర్ అయిన నెం.10163/2007/ACP.V/G3, తేది: 15.03.2007చే ప్రకారం మహానగర GVMCచే ఆమోదం పొందిన 19,021.2 చ.గజాలు లేదా 15903.625 చ.మీ. యొక్క మొత్తం విస్తీర్ణం మరియు మొత్తం విస్తీర్ణ భూమి ఎక.3.93 సెంట్లు లేదా 10587 హెక్టార్లు అయివుండి దానిలోని అవిభాజ్య మరియు నిర్దేశిత వాటా భూమి 40 చ.గజాలు లేదా 33.44 చ.మీ. కలిగి ఉన్న స్థిరాస్తి మొత్తం అదంతా. సరిహద్దులచే: ఎ.3.93 సెంట్లు లేదా 1.587 హెక్టార్లు మొత్తం విస్తీర్ణ సరిహద్దులలో అయివుండి మరియు 19,021.2 చ.గజాలు యొక్క మొత్తం విస్తీర్ణం. ఉత్తరం: గ్లోబల్ కన్‌స్ట్రక్షన్ (ప్యాలస్ హైట్స్ అపార్ట్‌మెంట్)కు చెందిన భూములు, దక్షిణం: విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీకి చెందిన భూములు, తూర్పు: విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీకి చెందిన భూములు, పడమర: విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీకి చెందిన భూములు మరియు 1270 చ.అడుగుల కొలత Asst నం.100007/05493తో బ్లాక్ Bలో పూర్తయిన ఫ్లాట్ నం.G-9 మొత్తం అదంతా. కామన్ ఏరియా సుమారు 256 చ.అ'.తో కలుపుకొని, షెడ్యూల్-A స్థలంలో 'ఫార్చ్యూన్ హైట్స్'లో B-బ్లాక్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోనిది మరియు సరిహద్దులచే: ఉత్తరం: బహిరంగ ప్రదేశం మరియు B-బ్లాక్ యొక్క నం.G-8 ఫ్లాట్, దక్షిణం: బహిరంగ ప్రదేశం మరియు B-బ్లాక్ యొక్క నం.G-10 ఫ్లాట్, తూర్పు: బహిరంగ ప్రదేశం మరియు ఫార్చ్యూన్ హైట్స్ యొక్క C-బ్లాక్, పడమర: కామన్ కారిడార్ మరియు మోర్టిగాగోర్స్‌కు బదిలీ అయిన 40 చ.గజాలు లేదా 33.44 చ.మీ. యొక్క అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటాతోసహా B-బ్లాక్ యొక్క నం.G-6 ఫ్లాట్. | |

రుణగ్రహీత(లు)కు ఇందుమూలముగా సూచించునది ఏమనగా డిమాండ్ నోటీస్(లు)కు అనుగుణంగా వ్యవహరించి మరియు అందులో పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలో వర్తించే వడ్డీ, ఆలస్య చెల్లింపు పెనాల్టీ, బౌన్స్ ఛార్జీలు, ధర మరియు వ్యయాలు వగైరాతో కలిపి చెల్లింపు యొక్క రియలైజేషన్ తేదీ వరకు చెల్లించవలసినదిగా సూచించడమైనది. రుణగ్రహీత(లు) U GRO క్యాపిటల్ లిమిటెడ్ మరియు పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌గా గమనించి మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకొన్న రుణ సౌకర్యం U GRO క్యాపిటల్ లిమిటెడ్‌తో రుణగ్రహీత(లు)చే తనఖాపెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు), స్థిరాస్తి(లు) దాని సెక్యూర్డ్ రుణంగా అమలుపరచవలెను. రుణగ్రహీత(లు) సకాలంలో వారి బాధ్యతలను నిర్వర్తించడంలో ఒకవేళ పూర్తిగా విఫలమైతే, U GRO క్యాపిటల్ లిమిటెడ్ చట్టం 13(4) సెక్షన్ క్రింద సంక్రమించిన అన్ని హక్కుల వినియోగించుకొని సెక్యూర్డ్ ఆస్తి(లు) స్వాధీనం చేసుకొని చట్టప్రకారం అందుబాటులో ఉన్న ఏ పరిష్కారం నిమిత్తమైనా వాటిని అమ్మకం ద్వారా బదిలీకి పరిమితి అయి ఉండదు. మరియు రుణగ్రహీత(లు) నుండి రుణ ఖాతా బకాయి మొత్తాన్ని పూర్తి మొత్తం వసూలు నిమిత్తం దానిలో నిబంధనల ప్రకారం U GRO క్యాపిటల్ లిమిటెడ్ సెక్యూర్డ్ ఆస్తి(లు) ఎటాచ్ మరియు/లేదా సీల్‌కు అమ్మకం లేదా బదిలీకి ముందే ఎన్‌ఫోర్స్‌చేసే అధికారం కలిగి ఉన్నది. ఆపై సెక్యూర్డ్ ఆస్తి(లు) విక్రయానికి సంబంధించి U GRO క్యాపిటల్ లిమిటెడ్ రుణ బకాయి వసూలుకు ఉపక్రమించడానికి చట్టపరంగా ప్రత్యేక చర్యలు చేపట్టగలదు. ఒకవేళ సెక్యూర్డ్ ఆస్తుల విలువ ఒకాయి మొత్తానికి సరిపోకపోయినట్లయితే U GRO క్యాపిటల్ లిమిటెడ్ మిగిలిన బకాయి సొమ్ము వసూలుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలు ఉపక్రమించే హక్కు కలిగి ఉంది. ఆ పరిష్కారం అదనమైనదిగా మరియు స్వతంత్రమైనదిగా అన్ని పరిష్కారాలకంటే U GRO క్యాపిటల్ లిమిటెడ్ వ్యవహరించే హక్కు కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తి(లు) తిరిగి పొందడానికి కాలలభ్యతకు సంబంధించి సెక్షన్ 13(8) సౌకర్యాన్ని రుణగ్రహీత(లు), దృష్టికి తీసుకురావడమైనది. మరియు తదుపరి చట్టం యొక్క 13(13) ప్రకారం రుణగ్రహీత(లు) U GRO క్యాపిటల్ లిమిటెడ్ నుండి రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(లు) ఏదైనా (సాధారణ వ్యాపార వ్యవహారాలు కాకుండా) ఇతరత్రా లేదా అమ్మకం, లీజు ఏ మార్గంలో అయినా బదిలీ లేదా ఆస్తు(లు)తో ఎటువంటి లావాదేవీలు, పరిష్కారాలకు చట్టప్రకారం నిలుపుదల/నిషేధింపబడినారు. మరియు అటువంటి లావాదేవీలు జరిపినట్లయితే చట్టం యొక్క సెక్షన్ 29 క్రింద నేరుగా శిక్షార్హులు కావలసి ఉంటుందని హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీస్(లు) కాపీ క్రింది సంతకందారుని వద్ద అందుబాటులో ఉంది. రుణగ్రహీత(లు) కాపీ కావాలనుకుంటే దిగువ సంతకందారుని నుంచి పొందవచ్చును.

ప్రదేశం: వైజాగ్
తేది: 01.10.2024
సం/- మోక్షి సోని (అధీకృత అధికారి) U GRO క్యాపిటల్ లిమిటెడ్ తరపున (authorised.officer@ugrocapital.com)

1-10Pg6exHMNWJQE.qxd:1-10Pg6exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1



# డిటొనేటర్లతో జరిగిన దాడిలో - వీఆర్ఏ నరసింహులు మృతి

## - భార్యకు తీవ్రగాయాలు - రిమ్స్‌కు తరలింపు



**పులివెందుల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలోని వి.కొత్తపల్లె గ్రామంలో గ్రామ రెవెన్యూ సహాయకుడు (వీఆర్ఏ)గా పనిచేస్తున్న ఎలంకూరి నరసింహులు కుటుంబంపై ఆదివారం రాత్రి 10.30గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు డిటొనేటర్‌తో దాడి చేసిన సంఘటనలో వీఆర్ఏ ఎలంకూరి నరసింహులు (45) మృతిచెందగా అతని భార్య సుబ్బలక్షుమ్మకు తీవ్రగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. ఆదివారం రాత్రి నరసింహులు తన నివాసంలో భార్య సుబ్బలక్షుమ్మ, ఇద్దరు కుమారులతో కలిసి నిద్రిస్తుండగా నరసింహులు మంచం కింద గుర్తు తెలియని వ్యక్తులు డిటొనేటర్‌ను పెట్టి పేల్చడంతో నరసింహులుకు, అతని భార్య సుబ్బలక్షుమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చుట్టుపక్కల వారు, కుటుంబ సభ్యులు వెంటనే 108 వాహనం ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు. నందిపల్లె గ్రామం వద్దకు వెళ్లే సరికి నరసింహులు మృతిచెందగా తీవ్రగాయాలైన సుబ్బలక్షుమ్మను కడప రిమ్స్‌కు తరలించారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ మురళినాయక్, సీఐ నాగరాజు, ఎస్సై ప్రవీణ్‌కుమార్‌లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. సంఘటనా స్థలంలోని పలు వస్తువులను స్వాధీనం చేసుకుని అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. విషయం తెలుసుకున్న వేముల మండల తహసీల్దారు ఇందిరారాణి, రెవెన్యూ ఇన్‌స్పెక్టరు రేఖ, సిబ్బందితో కలిసి సోమవారం ఉదయాన్నే సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అయితే ఈ హత్యకు వీఆర్ఏ నరసింహులు భార్య సుబ్బలక్షుమ్మ అక్రమ సంబంధమే ప్రధాన కారణమంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సీఐ తెలిపారు. గ్రామంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తీని ఏర్పాటు చేశారు.

# మంత్రి సవిత మాట ఇచ్చిన 24 గంటల్లోనే సాయం

## - పిడుగుపాటుతో మృతి చెందిన కుటుంబానికి రూ.8.75 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత



బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెక్కును అందచేస్తున్న మంత్రి

**గోరంట్ల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** గోరంట్ల మండలం దిగువగంగంపల్లితాండాలో ఆదివారం తెల్లవారుజామున పిడుగుపాటుకు గురై మృతి చెందిన దశరథినాయక్ కుటుంబాన్ని మంత్రి సవితమ్మ పరామర్శించి వారి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. దిగువగంగంపల్లి తాండాలో జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి మంత్రి సవితమ్మ తీసుకెళ్లి మంజూరు చేపించి హామీ ఇచ్చిన 24 గంటల్లోనే తక్షణ సాయం కింద ఎక్స్‌గ్రేషియా చెక్కును మంత్రి సవితమ్మ బాధిత కుటుంబానికి అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ అధికారులతో కలిసి దిగువగంగంపల్లి తాండాకు సోమవారం చేరుకుని మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి 4 లక్షలు, పాడి ఆవుకు 37,500 చొప్పున మరణించిన ఇద్దరికి 8 లక్షలు, మరణించిన పాడి ఆవులకు 75 వేల రూపాయల చెక్కును దశరథినాయక్ కుమారుడు జగదీష్‌నాయక్‌కు మంత్రి సవితమ్మ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ప్రమాదం ఏ రూపంలో వచ్చినా కూటమి ప్రభుత్వం ఆదుకునేందుకు ఎల్లవేళలా సిద్ధంగా వుంటుందన్నారు. మృతి చెందిన దశరథినాయక్ కుటుంబానికి ప్రభుత్వం రాబోవు రోజుల్లో సైతం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ, మండల టిడిపి నాయకులు అశ్వర్థరెడ్డి, సుబ్బారెడ్డి, చింతా భాస్కర్‌రెడ్డి, ఉత్తమరెడ్డి, బాలకృష్ణ, నరేష్, జయరాం, వసప్పులేటి శ్రీనివాసులు, ఉమర్‌ఖాన్, నరేంద్రరాయల్, రాగిమేకలపల్లి గంగాధర్‌రెడ్డి, కమ్మవారిపల్లి శేఖర్, బెల్లాలచెరువు చంద్ర, హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచు సుధాకర్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, మల్లాపల్లి మహమ్మద్, స్థానిక నాయకులు రుద్రప్రకాష్, రామస్వామి, నరసింహులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిర్మాణాత్మకంగా అమలు

## సిఎం చంద్రబాబుతో సిపిఐ నేతలు

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిర్మాణాత్మకంగా అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర సమితి సీఎం చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేసింది.సోమవార రాష్ట్రసమితి ప్రతినిధి వర్గ సీఎం చంద్రబాబును ఆయన ఛాంబరులో కలుసుకుంది. బుడమేరు, కొల్లేరు అక్రమణల తొలిగింపు, పోలవరం నిర్వాశితులకు న్యాయం చేయడం గాంధీ జయంతి రోజున ఖైదీల విడుదల వంటి అంశాలపై సీపీఐ రాష్ట్రసమితి కార్యదర్శి చంద్రబాబుకు విజ్ఞప్తి చేసారు.సీపీఐ సీనియర్ నాయకులు,మాజీ ఎంఎల్‌సీ జల్లి విల్సన్, సీపీఐ జిల్లా సమితి కార్యదర్శి అక్కినేని వనజ తదితరులు సీఎం చంద్రబాబును కలిసిన వారిలో ఉన్నారు.

# తోబుట్టువులా ఆదరించిన రాజమండ్రి ప్రజలను ఎన్నటికీ మరువలేను!

## - ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ ప్రారంభించిన నారా భువనేశ్వరి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ప్రజలకు ఉపయోపపడే విధంగా మెమోరియల్ ట్రస్ట్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. 1997లో ప్రారంభించిన ట్రస్ట్ విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తోందని ఆమె తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సహాయం చెయ్యడానికి ఎప్పుడూ ముందుంటుందన్నారు. స్థానిక ప్రకాశ్‌నగర్‌లో గోరంట్ల శాంతారావు (జిఎస్ఆర్) మెమోరియల్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో 'ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్'ను సోమవారం ఉదయం ఆమె ప్రారంభించారు. ఎన్టీఆర్ మమోరియల్ ట్రస్ట్ సీఈఓ రాజేంద్రకుమార్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టీ వెంకటలక్ష్మి, ఎండి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భువనేశ్వరి మాట్లాడారు. చంద్రబాబు 53 రోజులు జైల్లో ఉన్నప్పుడు రాజమండ్రి ప్రజలు నన్ను తోబుట్టువులా ఆదరించారన్నారు. మా కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారన్నారు. అప్పట్లో ఎంత బాధలో ఉన్నా, ప్రజలు చూపిస్తున్న ఆదరణ, ఇస్తున్న భరోసాతో ధైర్యం తెచ్చుకున్నానన్నారు. మాకు ఆశ్రయం ఇచ్చి అండగా నిల్చి, నన్ను ముందుకు నడిపించిన రాజమండ్రి ప్రజలు నా కుటుంబ సభ్యులు అని తెలిపారు. వారిని ఎన్నటికి మరువలేనని ఆమె పేర్కొన్నారు. రాజమండ్రి ప్రజలు, దాతలు గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. వారందరికీ పాదాభివందనాలు అని ఆమె పేర్కొన్నారు. బ్లడ్ బ్యాంక్ ఎక్కడ పెట్టాలనే ప్రశ్న వచ్చినప్పుడు రాజమండ్రిలో తప్పకుండా పెట్టాలన్నారు.

# సీమలో తిరిగే తిరుపతి - కదిరిదేవరపల్లి పాసింజర్ మరో నెల రోజులపాటు పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** ఉమ్మడి రాయలసీమ జిల్లాల మీదుగా తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను అక్టోబర్ ఆఖరు వరకు గుంతకల్లు- కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే, హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-కదిరిదేవరపల్లి మధ్య రైల్వే స్టేషన్‌లో యార్డు విస్తరణ ఆధునీ కరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగు తున్నం దున కదిరిదేవరపల్లి- తిరుపతి- కదిరిదేవరపల్లి మధ్య తిరిగే ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీ సులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసారు.

# రాష్ట్రంలో త్వరలో ఎన్ సి సి డైరెక్టరేట్లు

**తిరుపతి విద్య,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** ఏపీ,తెలంగాణా స్టేట్లకు త్వరలో ప్రత్యేక ఎన్ సీ సీ డైరెక్టరేట్లను ఏర్పాటు చేస్తామని ఎన్ సీ సీ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ గుర్బీర్పాల్ సింగ్ పేర్కొన్నారు.సోమవారం తిరుపతి ఎన్ సీ సీ హెడ్ క్వార్టర్ ను సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడారు.తెలుగు రాష్ట్రాలలో ఎన్ సీ సీ పనితీరు అద్భుతంగా ఉందని,క్యాడెట్లు దేశవ్యాప్తంగా జరిగే అన్ని ఈ వెంట్లలో ప్రతిభ చూపుతున్నారని కొనియాడారు.ఏపీలో అమరావతి కేంద్రంగా ప్రత్యేక ఎన్ సీ సీ డైరెక్టరేట్ ఏర్పాటుకు ప్రభుత్వం 5 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు.కేంద్రం ఈ విషయం పై ప్రత్యేక దృష్టి సారించిందని త్వరలో ఏర్పాటుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నామని తెలిపారు.దీంతో పాటు ఎన్ సీ సీ అకాడమీ ఏర్పాటు పై సైతం చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.రాష్ట్రంలో ఎన్సీసీ శిక్షణ,మౌళికవసతులు సంతృప్తికరంగా ఉన్నాయని తెలియజేశారు.ఎన్సీసీ క్యాడెట్ల సంఖ్య పెంచేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

పట్టణ ప్రాంతాలతో పాటు రూరల్ ఏరియాలలో సైతం ఎన్ సీ సీ నీ విస్తరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం ఎన్సీసీ క్యాడెట్ల గార్డ్ ఆఫ్ ఆనర్ ప్రదర్శనను ఆయన అభినందించారు.

ఈ సమావేశంలో ఏపీ,తెలంగాణ గ్రూప్ కమాండర్ సతీందర్ దాహియా,ఎన్ సీ సీ అధికారులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో వైభవోపేతంగా దసరా ఉత్సవాలు

## దేవదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో ఆహ్వానం



మంత్రి నారా లోకేష్‌కు ఆహ్వానం పలుకుతున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 30, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో అక్టోబర్ 3 నుండి వైభవోపేతంగా జరగబోతున్న దసరా ఉత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆహ్వానం పలికారు. సోమవారం రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కమీషనర్ సత్యనారాయణ, ఈఓ కెఎస్ రామారావులు సిఎం చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందించారు. అలాగే రాష్ట్రమంత్రి నారా లోకేష్‌కు కూడా దసరా ఉత్సవ ఆహ్వాన పత్రికను అందించి ఉత్సవాలలో దుర్గమ్మను దర్శించుకోవాలని ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందించారు.

**- హుండీ లెక్కింపుల్లో 2కోట్లు:** దుర్గమ్మకు భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రు.2,05,75,873లు వచ్చినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అలాగే బంగారం 266 గ్రాములు, వెండి 5కెజిల 562 గ్రాములు, విదేశీ కరెన్సీ అయిన యుఎస్ డాలర్స్ 568, యుఎఇ దిర్హామ్స్ 185, ఒమన్ 31 రియల్స్, నైజీరియా 2500నైరాలు, మలేషియా 35 రింగేట్లు, ఇంగ్లాండ్ 20పౌండ్లు, కెనడా 40 డాలర్లు, కువైట్ 1 దినార్, సౌదీ 5 రియాల్స్, కెనడా 5 డాలర్లు, స్కాట్లాండ్ 10 పౌండ్లు, ఇంగ్లాండ్ 30 డాలర్లు, ఆస్ట్రేలియా 50 డాలర్లు, సింగపూర్ 110 డాలర్లు, మాల్దీవ్స్ 10 రుఫియాలు, కతార్ 118 రియాల్స్ లను భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ డిప్యూటి ఇఓ రత్నరాజు, ఏఇఓలు, ఎస్పిఎఫ్, ఆలయ సిబ్బంది, దేవదాయ శాఖ అధికారులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, శ్రీ అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో సినీనటుడు కార్తి:** దుర్గమ్మను సోమవారం సినీనటుడు కార్తి, సత్యం సుందరం చిత్రబృందం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- కూచిపూడి నృత్యంతో దుర్గమ్మకు నీరాజనం:** దుర్గమ్మకు కూచిపూడి నృత్యంతో కళాకారులు నీరాజనాలర్పించారు. సోమవారం జడ్చర్లలోని శ్రీ సాయి కృప కూచిపూడి కళాక్షేత్రంకు చెందిన నాట్యాచార్యులు పడాల బిందు మాధవి మరియు ఆమె శిష్యబృందం ప్రణవాకారం సిద్ది వినాయకం, అష్టలక్ష్మి స్తోత్రం, ఓం జయతాంగి దేవి చాముండి, చక్కటితల్లికి చాంగుభళా, గరుడగమనతవ, ముద్దుగారే యశోద, ఒకపరి ఒకపరి, పుష్పాంజలి లకు అనుగుణంగా నృత్యరీతులను ప్రదర్శించారు.

**- వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా ఆదివారం సూర్యోపాసన సేవను నిర్వహించారు.

# 3నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు - ముస్తాబైన అమ్మవారి ఆలయాలు

**తొట్టంబేడు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** 'అమ్మలగన్నయమ్మ..ముగురమ్మల మూలపుటమ్మ చాల పెద్దమ్మ సురారులమ్మ, కడుపారడి బుచ్చిన యమ్మదన్నులో నమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల నుండెడియమ్మ దుర్గా..మాయమ్మ కృపాబ్ధి యిచ్చుట మహత్వ కవిత్వ పటుత్వ సంపదల్.." హిందూ సంప్రదాయంలో శక్తిస్వరూపిణి అయిన పార్వతీ అవతారాలలో నవదుర్గలు ముఖ్యమైనవిగా భావిస్తారు. ఆ తల్లి బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరుని అంశాలతో మహాసరస్వతీ, మహాలక్ష్మి, మహాకాళిగా అవతరించిందని, ప్రతి అవతారం నుంచి మరొక రెండు రూపాలు వెలువడినాయని పురాణాలు చెబుతున్నాయి. నవదుర్గలు అనగా తొమ్మిది మంది దుర్గాదేవిలు. దసరా ఉత్సవాల్లో ఈ తొమ్మిదిరోజుల్లో దుర్గాదేవి వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చి చివరిరోజు దుర్గాదేవిగా అవతరించి అందరినీ కటాక్షిస్తుందని నమ్మకం. ఈనవరాత్రుల్లో అమ్మవారిని భక్తిశ్రద్దలతో పూజిస్తే సకలశుభాలు కలుగుతాయని, కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఈ తొమ్మిదిరోజుల పాటు భక్తులు ఎర్రని వస్త్రాలో మాలధారణ ధరించి నియమనిష్టలతో ఉండి, చివరిరోజు అమ్మవారిని దర్శించుకుంటారు. నవదుర్గల గురించి మనం తెలుసుకుందాం..

1. శైలపుత్రీ 2.బ్రహ్మచారిణిః3.చంద్రఘంట, 4.కూష్మాండః- చిరునవ్వుతో బ్రహ్మాండమును సృజించునది కాబట్టి ఈదేవిని కూష్మాండ అను పేరుతో పిలుస్తారు. 5.స్కంధమాత 6.కాత్యాయని 7.కాళరాత్రి 8.మహాగౌరిః- అష్టవర్షా భవేద్గౌరీ-మహాగౌరి అష్టవర్షప్రాయము గలది. ఈమె గౌరవర్ణశోభలు మల్లెపూవులను, శంఖమును, చంద్రుని తలపింపచేయును. ఈమె ధరించు వస్త్రములును, ఆభరణములు దవళకాంతులను వెదజల్లుచుండును, ఈమె చతుర్భుజ, వృషభవాహనం కలగి. తన కుడిచేతులో ఒకదానిలో అబయముద్రను, మరొకచేతిలో త్రిశూలం ధరించి ఉంటుంది. అట్లే ఎడమచేతిలో డమరుకం, వరముద్ర కలిగి ఉంటుంది. ఈమెను పూజిస్తే సంసారము నిస్సారమని తెలుసుకోవచ్చును. 9.సిద్ధిదాత్రిః- సర్వవిధ సిద్ధులను ప్రసాదించు తల్లికనుక సిద్ధిదాత్రి. పరమేశ్వరుడు సర్వసిద్దులను దేవి కృపవలనే పొందెనని దేవి పురాణమున పేర్కొనబడింది. ఈమె పరమశివునిపై దయదలచి, ఆయన శరీరమున అర్ధభాగమై నిలిచెను. సిద్ధిదాత్రీదేవి చతుర్భుజ, సింహవాహన. ఈమె కమలముపై ఆశీనురాలై ఉంటుంది. ఈమె కుడిచేతిలో చక్రము, మరొకచేతిలోగద ధరించి ఉంటుంది. ఎడమచేతిలో గదను, శంఖమును, మరొక హస్తములో కమలమును ధరించి ఉంటుంది. ఈమెను నిష్టతో కొలిస్తే సకల సిద్దులు కలుగుతాయి. ఇలా నవరాత్రుల్లో అమ్మవారు ఒక్క రోజు ఒక్కో అలంకారంలో దర్శనమిస్తారు. నవరాత్రుల్లో అమ్మవారి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడుతాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన అమ్మవారు రోజుకొక్కఅలంకరణ లోదర్శనమివ్వడంతో పాటు, పట్టణంలో వెలసి ఉన్న అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతాయి. ఇక కైలాసగిరిపర్వతపంక్తులో వెలసిన దక్షిణకాళికాదేవి రోజుకొక అలంకరణ చేయడంతో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుంది.

# మంగళగిరి నియోజకవర్గంనుంచి స్కిల్ సెన్సస్‌కు శ్రీకారం

## - పైలట్ ప్రాజెక్టుగా అమలుకు యంత్రాంగం సర్వసన్నద్ధం

**మంగళగిరి,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** దేశంలోనే తొలి సారిగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ ప్రాజెక్టుకుమంగళగిరి నుంచి శ్రీకారం చుట్టారు.పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంతోపాటు తుళ్ళూరు మండలంలో స్కిల్ సెన్సస్ చేపట్ట నున్నారు. స్కిల్ సెన్సస్ కోసం 100గ్రామ సచివాలయాల పరిధిలో సెన్సెక్స్ సేకరణకు సంబంధించిన లాగిన్ ఇచ్చారు.మంగళగిరి నియోజకవర్గంలో 1,35,914గృహాలు,తుళ్ళురు మండలంలో 25,507గృహాలు కలపి మొత్తం 1,61,421కుటుంబాల నుంచి 675మంది ఎన్యూమరేటర్లు స్కిల్ సెన్సస్ చేపట్టా మన్నారు.ఎన్యూమరేటర్లు శిక్షణ కూడా పూర్తయింది.ఫీల్డ్ టీమ్స్ కు సహాయం చేసేందుకు టెక్నికల్ టీమ్‌లను కూడా ఏర్పాటుచేశారు.ఇప్పటికే ఎన్యూమరేటర్లు, కుటుంబాలకు సంబధించిన మ్యాపింగ్ పూర్తయింది. కార్యక్రమాన్ని స్కిల్‌డెవలప్‌మెంట్ శాఖ,సిడాప్,న్యాక్ విభాగాల సిబ్బంది స్కిల్ సెన్సస్ కార్యక్రమంలో పాలుపంచుకుంటారు. కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ హెడ్ క్వార్టర్‌నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారు.పైలట్ ప్రాజెక్టులో ఏమైనా లోపాలు గమనిస్తే సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ప్రక్రియను ప్రారంభిస్తారు.

యువతలో నైపుణ్యాలను గుర్తించి అవసరమైన నైపుణ్యాభివృద్ధి అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడం

# పరిశ్రమలకు అవసరమైన స్కిల్స్ అందించేలా సీడ్ యాప్ ద్వారా శిక్షణ :చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి



బాధ్యతలను స్వీకరిస్తున్న దీపక్‌రెడ్డి

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన యువతను అందించేలా సీడ్ యాప్ ద్వారా కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకరాం చేసిన దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. డాక్టర్ నందమూరి తారక రామారావు పరిపాలనా భవనం రెండో బ్లాక్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో చైర్మన్‌గా సోమవారం పదవీ బాద్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కొత్తగా ఎంపిక చేసిన 20 మంది చైర్మన్లతో ముఖ్యమంత్రి మాట్లాడి లక్ష్యాలను నిర్దేశించారన్నారు. ఆ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారని, అందుకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. అదేవిధంగా రాబోయే ఐదు సంవత్సరా కాలంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. సీడ్ యాప్ సంస్థ ద్వారా పరిశ్రమలకు కావాల్సిన శిక్షణను యువతకు ఇచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి కల్పనలో కేంద్ర ప్రభుత్వం తో లింక్ అప్ అయిన పథకాలు అనేకం ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఏపీ సీడ్ యాప్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక సెంటర్లు ద్వారా యువతకు శిక్షణ అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అభివృద్ధి దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలకు అవసరమైన మాన్ పవర్ ను అందిస్తామని, సెక్టర్ల వారీగా పరిశ్రమల వారితో చర్చిస్తామన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న పథకాలకు ఎటువంటి నిధుల కొరత లేకుండా తప్పక కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాకు అప్పగించిన బాధ్య తలను శక్తి వంచన లేకుండా కృషి చేసి అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాకు అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా కృషి చేస్తా మన్నారు. అనంతరం ఆయన వేద పండితుల మంత్రోచ్ఛ రణల మధ్య చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# ఇక హుండీల లెక్కింపు మందుకొట్టు మండపంలో

## ఏర్పాట్లకు ఇఓ ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశాలు



కొత్తగా హుండీల కౌంటింగ్‌కు సూచించిన మండపం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో తిరుపతి ఆర్‌జెసి శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పలు సంస్కరణలను అమలు చేస్తున్నారు. తాజాగా హుండీల లెక్కింపు కేంద్రాన్ని ఇక మీదట మందుకొట్టు మండపంలో నిర్వహించుటకు నిర్ణయించారు.ఇందుకు సంబంధించి ఇంజనీరింగ్ విభాగానికి ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం హుండీల లెక్కింపును గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద నిర్వహిస్తున్నారు. ఇక్కడ 2300 చదరపు అడుగుల స్థలం ఉంది. ఇందులో 200 మంది సిబ్బంది కూర్చొటానికి పర్యవేక్షణకు ఇబ్బందిగా ఉందనిమొదటి సారి హుండీల లెక్కింపుల్లో పాల్గొన్న ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ గుర్తించారు.ఇక్కడ హుండీల లెక్కింపు సందర్భంగా స్వామి అమ్మవార్ల నివేదనలకు సైతం అడ్డంగా ఉన్నట్లు ఇఓ గుర్తించారు. ఇక పవిత్రమైన దేవాలయ ఆవరణలోహుండీల లెక్కింపు సిబ్బంది టీ,కాఫీలు,స్నాక్స్ తినుట వలన ఆలయానికి వచ్చే భక్తులు కౌటింగ్ సిబ్బంది గురౌతున్నారని ఇఓ భావిస్తున్నారు.ఈ అంశానికి సంబంధించి ఆలయ సీనియర్ అధికారులు,అర్చకులతో చర్చించిన మీదట కౌంటింగ్ ప్రదేశాన్ని మార్చుటకు నిర్ణయించారు. గతంలో పరిపాలనా భవనం,ఇఓ కార్యాలయం ఉండు 5వేల చదరపు అడుగుల స్థలం ఉండటం వల్ల అక్కడ ఏర్పాటుకు నిర్ణయిస్తూ ఇక్కడ పలు సదుపాయాలు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి వరస హుండీ కౌటింగ్ వారు కనీసం కనబడువిధంగా కనీసం 100 సిసి కెమెరాలు ఏర్పాటు చేసి రూ.500ల రాహుకేతుదోష నివారణ పూజల మండపం వద్ద మానిటరింగ్ ఏర్పాటు చేయాలన్నారు.మానిటర్‌ను పర్యవేక్షించుటకు ఒక ఎస్.పి.ఎఫ్ సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. నాలుగు స్లిప్ ఎయిర్ కండిషనర్లను ఏర్పాటు చేయాలని కాయిన్స్ నాగపడగల వేరు చేయుటకు షేకింగ్ మిషన్‌ను వెంటనే అనేక విధాలుగా ట్రయల్స్ నిర్వహించుటకు సిద్దంగా ఉంచాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు.మంచినీరు,ఆడవారిని చెక్ చేయుటకు ఒక తాత్కాలిక క్లోజ్డ్ ప్లేస్ ఏర్పాటు చేయాలన్నారు.సరైన లైటింగ్ ముందదస్తుగా ఏర్పాటు చేయాలని,మైక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని బ్యాంక్ సిబ్బంది,దేవస్థానం సిబ్బంది నోట్లను చేయుటకు వీలుగా టేబుళ్ళను,స్టూల్స్ చిన్నబల్లలు ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే సిబ్బంది సంప్రదాయబద్దంగా నుదుట నామం పెట్టుకొని లోపలకు వచ్చేందుకు వీలుగా వాకిట్లో అద్దం, విభూది,గంధం ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ శాఖను ఆదేశించారు.పారిశుద్ధ్య విభాగం ముందు రోజు రాత్రే హాల్‌మొత్తం శుభ్రంగా తుడిచి,కడిగాలని ఆదేశించారు.

# జగన్‌రెడ్డి మతం క్రూరత్వం - మీడియాతో మంత్రి అనగాని

**సచివాలయం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** జగన్‌రెడ్డి మతం మానవత్వం కాదు క్రూరత్వమని రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.గత ఐదేళ్ళలో తన క్రూరత్వంలో ప్రజలను ఇబ్బందులు పెట్టడమే కాక,పేదవారికి శ్రీవారి దర్శనం దక్కకుండా చేశారని విమర్శించారు.దేవుడి ఆస్తులను కూడా కొల్లగొట్టారని చెప్పారు. సోమవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందనేది వాస్తవ మన్నారు. అయితే జగన్‌రెడ్డి కానీ,వైసీపీ నేతలు కానీ హిందూ మతం, దేశం గురించి చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని వైసీపీ నేతలకు కూడా తెలుసునని,అయితే తప్పును ఒప్పుకోలేక,క్షమాపణలు కోరలేక, దేవుడ్ని నమ్మక వెకిలి వేశాలు వేస్తున్నారని,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు. ఈ దేవాలయానికి వెళ్ళినా అక్కడి సాంప్రదాయాలు పాటించడం అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితి అని కానీ జగన్‌రెడ్డి...శ్రీవారిపైన విశ్వాసం లేక,డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టంలేక తిరుమల పర్యటనను రద్దుచేసుకొని తిరిగి కూటమి ప్రభుత్వంపై అభాండాలు వేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చేలాగా వందరోజుల పరిపాలన సాగిందన్నారు.ప్రజల నోటి దగ్గరి ఆహారాన్ని లాగేసే అన్నా క్యాంటీన్లను తీసేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే మొదటి దశలో 100అన్నా క్యాంటీన్లను,మలిదశలో 75క్యాంటీన్లను ప్రారంభించినట్లు చెప్పారు.ఎప్పుడూ లేనివిధంగా 1వ తేదిన లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్నట్లు చెప్పారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో నైపుణ్యాల గణన ప్రారంభించినట్లు చెప్పారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకేరోజున 13వేల పైచిలుకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి భవిష్యత్ కర్తవ్యా లను సూచించినట్లు చెప్పారు.ఈ వందరోజుల్లో సంక్షేమాన్ని,ప్రగతిని రెండు కళ్ళుగా చూసుకుంటూ ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.వరదల వల్ల రెవెన్యూ సదస్సులు కొంత ఆలస్యమైయ్యాయని,అయితే కొద్ది రోజుల్లో రెవెన్యూ సదసులతోపాటు రీసర్వే పూర్తయిన గ్రామాల్లో తప్పులను సరిదిద్దే ప్రక్రియ జరుగుతుందని మంత్రి అన్నారు.

1-10Pg5.qxd:1-10Pg5.qxd 1/1/02 6:07 AM Page 1



# 'ఒకదేశం ఒకే ఎన్నిక'కు కేంద్రం కసరత్తు



## మొత్తం 18 సవరణలకు కోవింద్ కమిటీ సిఫారసులు

## పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఒకదేశం ఒకే ఎన్నిక అమలుచేసేందుకుగాను కేంద్రం వచ్చే శీతాకాల సమావేశాల్లో మూడు బిల్లులను ప్రవేశ పెడుతోంది. వీటిలో రెండు బిల్లులు రాజ్యాంగ సవరణకు ఉద్దేశించినవి. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు దశలవారీగా ఎన్నికల నిర్వహణాస్థానంలో ఏకకాలంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈమేరకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తన నివేదికను అందజేసిన సంగతి తెలిసిందే. కోవింద్ కమిటీ ఇప్పటికే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు సూచించింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు మొదటి విడత ఆ తర్వాత 100 రోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని సిఫార్సుచేసింది. ఇందుకోసం రాజ్యాంగానికి 15 సవరణలను చేయాల్సి ఉంటుందని ప్రతిపాదించింది. ఈ 15 సవరణలను రెండు రాజ్యాంగసవరణ బిల్లులు ఆమోదించవలసి ఉంటుందని కూడా వెల్లడించింది. దీనితో ప్రభుత్వం కోవింద్‌కమిటీ సిఫార్సులను 2029 నుంచి అమలుకు తీసుకురావాలని నిర్ణయించింది. దేశంలోని 17 రాష్ట్రాలు అసెంబ్లీల కాల పరిమితి మూడు ఏళ్లకంటే తక్కువ కాలమే ఉంది. మొత్తం మూడు అధికరణాలకు సవరణలు చేయడంతోపాటు మొత్తం 12 కొత్త ఉప క్లాజ్‌లను చేర్చాల్సి ఉంటుందని కూడా కోవింద్ కమిటీ సూచించింది. ఈ మూడు చట్టాలు కూడా అసెంబ్లీలు ఉన్న కేంద్రపాలితప్రాంతాలకు సంబంధించినవి. దీనితో కొత్తగా చేర్చాల్సిన ఉప క్లాజ్‌లు సవరణలతోపాటు 18కి పెరిగాయి. అయితే వీటిని చట్టసభల్లో ఆమోదించేందుకు మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం అవుతుంది. ఇందుకు ప్రభుత్వానికి 362 మంది సభ్యుల మద్దతు అవసరం అవుతున్నది. ఎన్డీయేకు 292 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. ఎక్కువ విపక్ష పార్టీలు, తటస్థంగా ఉన్న పార్టీలు కూడా ఈ ఏకకాలం ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. మిత్రపక్షంగా ఉంటూ వచ్చిన బిజెడి కూడా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించింది. ఇపుడు రాజ్యాంగంలోని 82ఎ అధికరణానికి ఉపక్లాజ్(1) చేర్చడం అంటే నియమిత తేదీని చేర్చాల్సి ఉంటుంది. అలాగే ఉప క్లాస్(2)ను 32ఎ అధికరణానికి చేర్చి లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు నియమనిబంధనలను తెలియజేస్తుంది. 83వ అధికరణం(2)కు కొత్తగా రెండు ఉపక్లాజ్‌లు (3)(4)లను చేర్చాలి. లోక్‌సభ కాల పరమితి, రద్దుకు సంబంధించి వీటిని చేర్చాల్సి ఉంటుంది. ఏకకాలం ఎన్నికలు అన్న పదం చేర్చేందుకుగాను 327వ అధికరణాన్ని సవరించాల్సి ఉంటుంది. అలాగే ఉభయ సభల్లో ఆమోదం పొందిన తర్వాత దేశంలో కనీసం 50శాతం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి కేంద్రానికి తిప్పిపంపాల్సి ఉంటుంది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూడా 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం పొందాల్సి ఉంటుంది.

ఇక రెండో రాజ్యాంగ సవరణ బిల్లులో ఓటర్ల జాబితాల తయారీ ఎన్నికల సంఘంతో సంప్రదింపులు, రాష్ట్రాల ఎన్నికల కమిషన్లతో సంప్రదింపులకు సంబంధించి చేయాల్సి ఉంటుంది. మున్సిపాలిటీలు, పంచా యతీలకు సంబంధించి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణకు సంబంధించిన సవరణలో 324(ఎ) అధికరణానికి సవరణలుచేపట్టాల్సి ఉంది. ఇక మూడో బిల్లుఉ మూడు చట్టాల్లోని ఉన్న నిబం దనలను సవరించడానికి సంబంధించింది. అసెంబ్లీలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాల్లో వీటిని అమలుచేయాలి. పుదుచ్చేరి, జమ్ము కాశ్మీర్, ఢిల్లీ రాష్ట్రాల అసెంబ్లీల నియమని బంధనలు మార్చాల్సి ఉంటుంది. ఇందుకోసం జాతీయ రాజధాని ప్రాదేశికప్రాంతం ఢిల్లీచట్టం 1991ని కూడా సవరించాలి. అలాగే కేంద్రపా లిత ప్రాంతాల చట్టం 1963ని, జమ్ముకాశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టం 2019ని కూడా సవరించాల్సి ఉంటుంది.



## మహారాష్ట్ర 'రాజ్యమాత'గా గోమాత

**ముంబయి,సెప్టెంబరు 30:** మహారాష్ట్ర ప్రభుత్వం ఆవును తమ రాష్ట్ర సంపదగా గుర్తించింది. "రాజ్యమాత గోమాత"గా ప్రకటిస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. వేదాలు, పురాణాల్లో కూడా గోమాత ప్రాశస్త్యాన్ని గుర్తించారని, అందుకే ఆవును తను రాజ్యమాతగా పరిగణిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. ఆయుర్వేదం, పంచగవ్య చికిత్సల్లో కూడా ఆవు పాలను వినియోగిస్తారని సేంద్రియ వ్యవసాయంలో గోమూత్రం, ఆవుపేడను నుసితం వినియోగిస్తారని, బహుళప్రయోజనకారి అయిన గోమాతను విస్మరించడం భావ్యం కాదని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని రాష్ట్ర వ్యవసాయం, పాడి పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ సర్క్యులర్‌ను జారీచేసింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో రాబోతున్న తరుణంలో గోమాతను దైవమాతగా భావిస్తూ ఆధ్యాత్మిక భావనలు, శాస్త్రీయ, చారిత్రాత్మక ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలని నిర్ణయించినట్లు పశుసంవర్ధకశాఖ వెల్లడించింది. శతాబ్దాలుగా గోమాత భారత సంస్కృతి సాంప్రదాయాల్లో భాగం అయిందని అందువల్లనే గోమాతను రాజ్యమాతగా పరిగణించినట్లు తెలిపింది. సేంద్రీయ వ్యవసాయంలో గోమూత్రం, గోవు పేడలను వినియోగించడం ద్వారా పౌష్టికాహార ఉత్పత్తులను సాధించుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నందుననే ఆవును రాజమాతగా గుర్తించినట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

## సుప్రీం జోక్యంతో దళిత యువకుడికి ఐఐటి సీటు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ప్రతిష్టాత్మకమైన ఐఐటి ధన్‌భాద్‌లో ఫీజు చెల్లించలేని పరిస్థితుల్లో న్యాయం కోరిన విద్యార్థికి సుప్రీంకోర్టు భరోసా ఇచ్చింది. ఒక ప్రతిభ ఉన్న దళిత బాలుడు ఇలా ఆతడు తన చదువు కాలాన్ని వృధా కానీయడం ఉపేక్షించదగినది కాదని, వెంటనే ఆతడికి అడ్మిషన్ ఇవ్వాలని సుప్రీం చీఫ్‌జస్టిస్ డివైచంద్ర చూడ్ ఐఐటి ధన్‌బాద్‌కు ఆదేశాలు జారీచేసారు. ఆతడు చెల్లించాల్సిన ఫీజు కోసం విద్యార్థి తండ్రి ఎస్సీఎస్టీ కమిషన్, జార్ఖండ్; మద్రాస్ న్యాయసేవా అథారిటీ, చివరకు హైకోర్టులను ఆశ్రయించినా ఫలితం దక్కలేదని, చివరకు సర్వోన్నత న్యాయస్థానానికి వచ్చాడంటే చదువుపట్ల ఆతనికి ఉన్న ఆపేక్ష, శ్రద్ధ, అకుంఠిత పట్టుదల అర్థం అవుతోందని సుప్రీం చీఫ్‌జస్టిస్ వ్యాఖ్యలుచేసారు. ఇలాంటి ప్రతిభ కలిగిన విద్యారులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఫీజు చెల్లించేందుకు నాలుగు రోజులే గడువు ఉంది. ఆతని తండ్రి ఉత్తరప్రదేశ్‌కు చెందిన వాడు కావడం సాధ్యమైన అన్ని చోట్లా ఫీజు సొమ్ములకోసం తిరగడం కనిపించింది. మూడునెలల తర్వాత ఫీజు గడువు ముగిసపోయింది. దీనితో ఎస్సీఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించాడు. ఆ తర్వాత జార్ఖండ్, మద్రాస్ హైకోర్టులను ఆశ్రయించినా న్యాయం జరగలేదు. చివరకు సుప్రీంకోర్టు తలుపులు తట్టాడు. ఇలాంటి యువ ప్రతిభావంతుడు వృధాగా పోనీయమని న్యాయపరంగా అన్ని సంస్థలను ఆశ్రయించాడు. పిల్లర్‌నుంచి పైవరకూ అన్ని చోట్లా తిరిగాడని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని, వెంటనే ఆతడికి సీటు ఇవ్వాలని ఐఐటి ధన్‌భాద్‌కు సుప్రీం చీఫ్‌జస్టిస్ ఆదేశాలు జారీ చేసారు.

## భారతీయులకు అందుబాటులో మరో 2.5లక్షల వీసా అపాయింట్‌మెంట్లు




**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** అమెరికా వెళ్లాలని అనుకునే భారతీయుకు అగ్రరాజ్యం మరో అవకాశం కల్పించింది. అదనంగా 2.5 లక్షల వీసా అపాయింట్‌మెంట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రకటించింది. పర్యాటకులు, నైపుణ్యం కలిగిన కార్మికులతోపాటు విద్యార్థులకు ఇవి దోహదం చేస్తాయని తెలిపింది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేసింది. తాజాగా విడుదల చేసిన స్లాట్‌ల వల్ల వేలాది మంది భారతీయ దరఖాస్తుదారులు సకాలంలో ఇంటర్వ్యూలు పొందడానికి దోహదం చేస్తాయని అమెరికా రాయబార కార్యాలయం పేర్కొంది. అంతేకాకుండా అమెరికా-భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కీలకమైన ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని అభిప్రాయపడింది. వరుసగా రెండో యేడాది కూడా పది లక్షలకుపైగా నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా అపాయింట్‌మెంట్లను చేపట్టినట్లు యుఎస్ ఎంబసీ పేర్కొంది. ప్రస్తుతం కుటుంబీలు, బిజెనెట్, పర్యాటకులపై దృష్టి సారించింది. మరోవైపు గతేడాది మాదిరిగానే ఈసారి కూడా భారీ సంఖ్యలో విద్యార్థి వీసాలు జారీ చేసినట్లు అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. విద్యార్థి వీసాలు భారీగా జారీ చేయడం వరుసగా నాలుగోసారి కావడం గమనార్హం. అయితే, ఇప్పటివరకు ఎన్ని జారీ చేసిందనే విషయమై స్పష్టత ఇవ్వలేదు. 2023లో మాత్రం 1.4 లక్షల మంది భారతీయ విద్యార్థులకు అమెరికా వీసాలు ఇచ్చింది.

## ఇక ఇజ్రాయెల్‌పై సుదీర్ఘయుద్ధమే!

### హెజ్బుల్లా డిప్యూటీ చీఫ్ కమాండెంట్



**బీరూట్, సెప్టెంబరు 30:** ఇజ్రాయెల్ హెజ్బుల్లా మధ్యవైరం మరింత తీవ్రతరం అవుతోంది. భీకర దాడులతో హెజ్‌బొల్లాకు చెందిన కీలక నేతలను ఇజ్రాయిల్ హతమార్చడంతో ఉద్రిక్తతలు మరింతగాపెరిగాయి. నస్రల్లా మరణం తర్వాత హెజ్‌బొల్లా డిప్యూటి సెక్రటరీ జనరల్ తాత్కాలిక నాయకుడిగా నైమ్ కసేమ్ ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆయన తొలిసారి ప్రసంగించారు. ఇజ్రాయెల్‌పై పోరాటం కొనసాగుతుందని ప్రతిజ్ఞ చేసారు. భూతలదాడులుప్రారంభించాను కుంటే మేం కూడా సిద్ధమేనని, హెజ్బుల్లాలోని కీలక మిలిటరీక మాండర్లను లక్ష్యంగాచేసుకుని దాడులు చేసారు కానీ ఆ దాడులు మా సైనిక సామర్థ్యాలను ప్రభావితంచేయలేకపోయాయని, వారిస్థానంలో కొత్తవారిని భర్తీచేసామని, మాప్రాంతాలను రక్షించుకునేందుకు ఇజ్రాయిల్‌పై పోరాటంకొనసాగిస్తామని సంస్థ సుదీర్ఘయుద్ధానికి సిద్ధం అయిందని నైమ్ కసేమ్ చెప్పారు. హెజ్‌బొల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులతో విరుచుకుపడుతోంది. అధిపతి హసన్ నస్రల్లాప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తర్వాత మరో కీలకనేతను కూడా ఐడిఎఫ్ దళాలు హతమార్చాయి. దీనితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. దాడులుప్రారంభం అయిన తర్వాత నస్రల్లాతోనే సహా ఆరుగురు కీలక కమాండర్లు మరణించారు. లెబనాన్‌లో వేయికిపైగా మృతిచెందినట్లు తెలుస్తోంది. కాగా మరణించిన నస్రల్లా మృతదేహం స్వాధీనంచేసుకున్నట్లు ప్రకటించింది. ఆయన ఒంటిపై ఎలాంటి గాయాలు కనిపించలేదు. బాంబుల వర్షం కురిసిన సమయంలో షాక్‌కి గురై ఆయన ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే హెజ్‌బొల్లానుంచి స్పష్టత రాలేదు. ఇజ్రాయెల్ దాడులకారణంగా పదిలక్షలమంది తమ నివాసాలను వీడివెళ్లిపోయారని లెబనాన్ ప్రకటించింది.

## ఇజ్రాయెల్ కాల్పుల్లో సిరియా అధ్యక్షుడి సోదరుడు మృతి



**డమాస్కస్, సెప్టెంబరు 30:** సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ సోదరుడు మహేర్ అల్ అసద్ ఇజ్రాయిలీ దళాలు కాల్చిచంపినట్లు ప్రక టిం చింది. ఇజ్రాయిలీ సైనిక అధికారులు ప్రకటించినా సిరియావైపునుంచి మాత్రం మహేర్ అల్ అసద్ హత్యను ధృవీకరిస్తూ అధికారిక ప్రక టనలు రాలేదు. ఇప్పటికే సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ బావమరిది డమాస్కస్‌లో జరిగిన బాంబు పేలుడులో మరణించారు. జనరల్ అస్సెఫ్ షాకత్ అసద్ అక్క బుష్రాను వివాహమాడారు. కేబినెట్‌లో డిప్యూటి రక్షణ మంత్రిగా కొనసాగుతున్నారు అసద్ అంతర్గత సర్కిల్‌లో ఆస్సెఫ్‌కు అత్యంత ప్రాధాన్యం ఉం టుంది. అలాగే రక్షణమంత్రి దావుద్ రజీహా ను కూడా ఇజ్రాయిల్ దాడుల్లోనే చనిపోయారు. అం తర్గత వ్యవహారాల మంత్రి మహ్మద్ షార్‌కు తీవ్ర గాయాలయ్యాయి.


## టెహ్రాన్‌లో పర్యటించనున్న రష్యా ప్రధాని



**మాస్కో, సెప్టెంబరు 30:** హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇరాన్ మద్దతున్న ఆ గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లాను మట్టుబెట్టిన సంగతి విదితమే. ఈ దాడులు కొనసాగుతున్న వేళ.. రష్యా కీలక ప్రకటన చేసింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో తమ ప్రధాని మిఖాయిల్ మిషుస్తిన్ పర్యటించనున్నారని తెలిపింది. ఆ దేశ అధ్యక్షుడితో సమావేశం కానున్నారని వెల్లడించింది. ప్రస్తుత ఉద్రిక్తతల వేళ.. ఇప్పటికే ఇరాన్, లెబనాన్ విదేశాంగ మంత్రులతో రష్యా విదేశాంగ మంత్రి చర్చలు జరిపారు. నస్రల్లా మరణాన్ని మరో రాజకీయ హత్యగా అభివర్ణించింది. లెబనాన్‌పై దాడులు ఆపాలని సూచించింది. ఇటు ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం చేస్తుంటే అటు ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య తీవ్ర ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో రష్యా, ఇరాన్ తమ మైత్రిని పెంపొందించుకుంటున్నాయి. 'ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదని మేము విశ్వసిస్తాం. యుద్ధంలో అన్నీ కోల్పోవాల్సి వస్తుంది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అగ్రరాజ్యం మాపై ఆంక్షలు విధించి వాణిజ్యపరమైన అవకాశాలు మూసేసింది. కష్టకాలంలో సాయం చేసేవారిని టెహ్రాన్ ఎప్పటికీ మరచిపోదు. మేము వ్యాపార సంబంధాలు పెంపొందిం చుకుంటున్నాం. అందులో భాగంగానే రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తాం. ఇరాన్‌లో అన్ని వ్యాపారాలను ఎందుకు మూసివేశారో యూరోపియన్లు సమాధానం చెప్పాలి. ఇరాన్ ఏమైనా ఒప్పందాలను ఉల్లంఘించిందా?' అని ఇరాన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జావేద్ జరీఫ్ ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. హెజ్‌బొల్లా అం తమే లక్ష్యంగా ముందుకు సాగుతోన్న ఇజ్రా యెల్.. తాజాగా లెబనాన్ రాజధాని బీరుట్ నగరంలో ఓ నివాస భవనంపై వైమానిక దాడులతో విరుచుకు పడింది. ఈ నగరంలోని నివాస సముదాయాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు దాడులు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. హెజబొల్లా ఉగ్రవాదులు నివాస సముదాయాలోలన తమ ఆయుధాలు, క్షిపణులను దాచి పెట్టారని, వాటిని నిర్వీర్యం ఇప్పటికే ఐడిఎఫ్ ప్రకటించింది. పౌరులు ఆ ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోవాలని హెచ్చరించిన సంగతి విదితమే.

## రెజ్లర్లను కలవడానికి ప్రధానికి 5 నిమిషాలు దొరకలేదా?

### మోడీపై ప్రియాంక విమర్శలు



**చండీగఢ్, సెప్టెంబర్ 30:** అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అధికార పీఠాన్ని సొంతం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అంబాలలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మోడీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మనదేశ స్టార్ రెజ్లర్లు అసలు ఏం చేశారు? న్యాయం కోసం రోడ్డుపై నిరసనలు తెలిపారు. అయినా, రెజ్లర్లను కలవడానికి ప్రధాని నరేంద్ర మోడీకి 5 నిమిషాల సమయం కూడా దొరకలేదు. ఇంతవరకు ఆయన ఒక్కసారి కూడా వారితో సమావేశం కాలేదు. రెజ్లర్లను బిజెపి ప్రభుత్వం రోడ్డున పడేసింది. ఒలింపిక్స్‌లో ఏం జరిగిందో ప్రజలంతా చూశారు. ఆత్మగౌరవం కోసం మీరంతా పోరాడుతున్నారు. ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. ఇంతవరకు మీ కోసం మోడీ సర్కార్ ఏమీ చేయలేదు. హర్యానా ప్రజలు ఆత్మ గౌరవంతో జీవించాలంటే బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉంది అంటూ ప్రియాంకగాంధీ విరుచుకుపడ్డారు. భారత రాజ్యాంగ మార్పు గురించి కొందరు నాయకులు మాట్లాడుతున్నారని, అలాంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని హర్యానా ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. కాగా హర్యానాలో అక్టోబర్ 5న అసెంబ్లీ ఎన్నికలుజరగనుండగా ఫలితాలు 8న విడుదల కానున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్, బిజెపి తో సహా ఇతర పార్టీలు తీవ్రంగా యత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే రెజ్లర్ల సమస్యను ప్రియాంక ప్రస్తావిస్తూ ప్రధాని మోడీపై విమర్శలు కురిపించారు. ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్‌గాంధీ ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల తరువాత హర్యానా లో మార్పు వస్తుంది. కానీ కేంద్రంలో మా ప్రభు త్వం ఏర్పాటయ్యాక పేదల జేబుల్లోకి ఎంత డబ్బు వెళుతోంది. వారి జేబుల నుంచి ఎంత బయటకు వస్తుందన్నది తెలుసుకుంటా. ఈ విషయాన్ని మాత్రం అంత సులభంగా వదిలిపెట్టను. ప్రస్తుతం హర్యానాలో పోటీకి దిగిన చిన్న పార్టీలు బిజెపి చెందినవే. వారి రిమోట్ కంట్రోల్ కాషాయ పార్టీ చేతిలో ఉంది. ప్రధానంగా కాంగ్రెస్, బిజెపి మధ్యే పోరు కొనసాగుతోంది అంటూ విమర్శలు చేశారు.

## కర్ణాటక ముఖ్యమంత్రిపై ఇడి కేసు నమోదు

### మనీలాండరింగ్ అభియోగాలతో ఇసిఐఆర్ దాఖలు



**బెంగళూరు, సెప్టెంబరు 30:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మనీలాండరింగ్ అభియోగాలతో కేసులు నమోదు చేసారు. ముడా భూకుంభకోణంలో పెద్దఎత్తున సొమ్ము చేతులు మారిందని చెపుతూ ఈడీ అధికారులు లోకాయుక్త నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసులునమోదుచేసారు. ఈడీ అధికారులు లోకాయుక్త నివేదిక ఆధారంగానే ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు నమోదుచేసారు. సిద్ధరామయ్య, ఆయన భార్య బిఎం పార్వతి, బావమరిది మల్లికార్జున స్వామి, భూమిని విక్రయించిన దేవరాజులపై కేసులు నమోదయిన సంగతి తెలిసిందే. ఇపుడు ఈడీ అధికారులు కూడా వీరందరిని విచారించనున్నారు. దేవరాజునుంచి భూమిని కొనుగోలుచేసి సిద్ధరామయ్య భార్యకు బహుమతిగా ఇచ్చినట్లు రికార్డుల్లో చూపించడాన్ని లోకాయుక్త, ఇతర దర్యాప్తు సంస్థలు తప్పుపట్టాయి. బెంగళూరులోని ఒక ప్రత్యేక కోర్టు గతవారమే లోకాయుక్త పోలీసులు కేసులునమోదుచేయాలని ఆదేశించడంతో ముడా కుంభకోణానికి ప్రాధాన్యం పెరిగింది. గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ సీఎం సిద్ధరామయ్యను ప్రాసిక్యూషన్‌చేసేందుకు అనుమతి మంజూరుచేయడం ఆపై హైకోర్టు సమర్థించిన నేపథ్యంలో ఈ ముడా భూకుంభకోణం మరింతగా తెరపైకి వచ్చింది. 14 భూమి ప్లాట్లను అక్రమంగా, చట్టవ్యతిరేకంగా కేటాయింపులు జరిపారని తేల్చారు. తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆయనపై మనీలాండరింగ్ అభియోగాలు నమోదుచేసారు. ఎఫ్ఐఆర్‌నమోదయిందంటే ఈడీ అధికారులకు నిందితుడుగా చేర్చినవారిని ప్రశ్నించడం ఆపై వారి ఆస్తులు జప్తుచేసే అధికారాలు కూడాఉన్నాయి. అంతేకాకుండా విచారణలో నిందితులుగా భావిస్తున్నవారిని అరెస్టుచేసే అధికారాలు కూడా ఉన్నాయి. 76 ఏళ్ల సిద్ధరామయ్య ముడా వ్యవహారంతో తనపై కక్షతీర్చుకునే కుట్రలు జరుగుతున్నాయని తానేమి భయపడనని రాజకీయంగా నమోదయిన కేసు అని కొట్టిపారేసారు. కోర్టు తనపై దర్యాప్తుచేయాలని ఆదేశించినా తాను మాత్రం రాజీనామా చేయబోనని వెల్లడించారు.

## స్పీడు తగ్గించమన్నాడని కానిస్టేబుల్‌ను ఈడ్చుకెళ్లిన కారు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** దేశరాజధాని ఢిల్లీ రహదారులపై మరో దారుణం జరిగింది. ఒక కారు అతివేగంగాపోలీస్ కానిస్టేబుల్‌ను ఢీకొట్టి ఆపై ఈడ్చుకుంటూ వెళ్లింది. తలకు తీవ్ర గాయాలయిన ఆతడు ఆసు పత్రికి తీసుకెళ్లేలోపే మరణించాడు. వేగం తగ్గించమని ఆకారు డ్రైవర్‌కు చెప్పడమే ఆ పోలీస్ తప్పిదం అయింది. ఒళ్లు గగు ర్పొ డిచే ఈ ఘోరం సీసీటివి కెమేరాలో రికార్డు అయింది. సందీప్‌అనే 30 ఏళ్ల కానిస్టే బుల్ మఫ్టీలో నాంగ్లోయి ప్రాంతంలో మోటా రుసైకిల్‌పై గస్తీ నిర్వహిస్తుండగా వెనకనుంచి వ్యాగన్ ఆర్ కారు అతివేగంగా వస్తుండడాన్ని గమనించాడు. నెమ్మదిగా వెళ్లమని సైగచేసి ముందుకు కదిలాడు. కానీ ఆ కారుడ్రైవర్ మరింత వేగంగా పోనిచ్చి మోటారుసైకిల్‌పై ఉన్న సందీప్‌ను ఢీకొట్టి ఈడ్చుకెళ్లాడు. దానితో ఆతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆసుపత్రికి తీసుకెళ్లేలోపలే ఆతడు ప్రాణాలు కోల్పోయాడు. ఆకారులోని ఇద్దరు వ్యక్తులు కారును వదిలేసి పరారయ్యారు. హత్యకేసు నమోదుచేసిన పోలీసులు నిందితులకోసం గాలిస్తున్నారు. నిందితులిద్దరిలో ఒకరు అక్రమ మద్యం వ్యాపారం చేస్తుంటాడని సమాచారం. కాగా ఢిల్లీలో రోడ్డుప్రమాదాలపై వాగ్వాదాలు హింసాత్మక ఘటనలకు దారితీస్తున్నాయి. గతనెల ఫరీదాబాద్‌లో తమ కారును తగిలాడనే కోపంతో ఆటోడ్రైవర్‌ను కొందరు వ్యక్తులు కొట్టి చంపారు. జులైలో ఇలాగే రోడ్డుపై గొడవతో ఒక వ్యక్తి మోటారుసైకిల్‌పై ఇద్దరుపిల్లలతోకలిసి వెళుతున్న దంపతులపై కాల్పులుజరిపాడు. బుల్లెట్ తగిలి 30 ఏళ్ల మహిళ చనిపోయింది.



## 29 యేళ్లుగా పరారీలో ఉన్న 65 యేళ్ల మహిళ అరెస్టు

**ముజఫరానగర్(యుపి), సెప్టెంబరు 30:** వరకట్న వేధింపుల కేసుకు సంబంధించి 29 ఏళ్లుగా పరారీలో ఉన్న 65 ఏళ్ల మహిళను యూపి పోలీసులు అరెస్టుచేసారు. ఆదివారం ఆమె నివసిస్తున్న బరౌత్ పట్టణంలోని ఆమె నివాసంనుంచే ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె పేరు వారిసా అని పోలీసులు తెలిపారు. గడచిన 29 ఏళ్లుగా పొరుగుననే ఉన్న భాగ్‌పట్ జిల్లాలో పోలీసులకు దొరక్కుండా తిరుగుతున్నట్లు తేలింది. రఫీసు భార్య వారిసా 1995లో దాఖలయిన కేసుకు సంబంధించి నిందితురాలిగా ఉన్నారు. 498(ఎ) వరకత్న వేధింపులు, 323(ఉద్దేశ్యపూర్వకంగా అవమానించడం), సెక్షన్ 504 (అశాంతిని రెచ్చగొట్టేందుకు ఉద్దేశ్యపూర్వకంగానే అవమానించడం వంటి ఐపిసి సెక్షన్లకింద కేసునమోదుచేసారు. వరకట్న నిషేధ చట్టం సెక్షన్ మూడు, నాలుగు కింద కూడా ఆమెపై కేసులునమోదుచేసారు. ఆమె భర్తపై చేసిన ఫిర్యాదు ఆధారంగా అభియోగాలునమోదయ్యాయి. ఆతని సోదరుడు, ఇతర అత్తింటివారు తమ కోడలిపై వరకట్న వేధింపులు జరుగుతున్నాయని ఫిర్యాదులుచేసారు. వారిసా తప్పించుకుని తిరుగుతుండటంతో ఆమెకు సంబంధించిన సమాచారం తెలియజేసినవారికి పదివేల రూపాయలు నగదు బహుమతి కూడా అందచేస్తామని ఎస్పీ ప్రజాపత్ తెలిపారు. గాలింపులో భాగంగా ఆమె బరౌత్‌లో నివసిస్తున్నట్లు గుర్తించి ఆమెను వెంటనే అదుపులోకి తీసుకున్నారు.

## త్రిపురలో తల్లిని సజీవదహనం చేసిన దుర్మార్గులు

**అగర్తలా, సెప్టెంబరు 30:** కనిపెంచి పెద్దచేసిన మాతృమూర్తిని సజీవదహనంచేసిన ప్రబుద్ధుల వైనం వెలుగులోకి వచ్చింది. ఒక తల్లి ఇద్దరు కుమారులు ఆమెను చెట్టుకు కట్టేసి నిప్పంటించి సజీవదహనంచేసారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆ ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసారు. త్రిపురలోని చంపక్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిదిలో ఈసంఘటన జరిగింది. ఖమర్‌బారిలోనివసించే ఇద్దరు వ్యక్తులు శనివారం రాత్రి 62 ఏళ్ల వృద్ధురాలైన తల్లిని చెట్టుకు కట్టేసారు. ఆమెకు నిప్పంటించడంతో సజీవంగా కాలి మరణించింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరి సజీవదహనం అయిన తల్లి మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణానికి పాల్పడిన ఆమె ఇద్దరు కుమారులను అరెస్టు చేసారు. మరోవైపు ఏడాదిన్నర కిందటభర్తను కోల్పోయిన ఆ మహిళ తన ఇద్దరుకుమారులతో కలిసి జీవిస్తున్నదని పోలీసులు తెలిపారు. ఆమె మరో కుమారుడు అగర్తలాలో ఉంటున్నట్లు చెప్పారు. వృద్ధురాలి దారుణహత్యకు కుటుంబ కలహాలు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## 'యా..యా.. ఏమిటి? ఇదేమీ కాఫీ షాప్ కాదు

### న్యాయవాదిపై చీఫ్‌జస్టిస్ ఆగ్రహం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** సుప్రీంకోర్టులో ఒక న్యాయవాది వాదనలతీరుపై చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఒక కేసు విచారణలో సిజెఐ న్యాయవాదికి చురకలు వేసారు. సదరు న్యాయవాది వాదనలు వినిపించేక్రమంలో పదేపదే యా యా అని పలకడంపై సిజెఐ విస్మయం వ్యక్తం చేసారు. యా యా అనే పదం గౌరవప్రదమైన పదం కాదంటూ సీరియస్ అయ్యారు. మీరు కాఫీషాప్‌లో లేరు. కోర్టు రూమ్‌లో ఉన్నారు. పదాలను జాగ్రత్తగా వాడండి 'యా' అనే పదం అంటే నాకు, మా న్యాయమూర్తుల బెంచ్‌కు అలర్జీ. అలాంటి పదాలు వాడేందుకు మిమ్మల్ని మేం అనుమతించం' అంటూ సిజెఐ చంద్రచూడ్ లాయర్‌కు చీవాట్లుపెట్టారు. ఈ న్యాయవాది 2018లో సుప్రీంకోర్టులో దాఖలైని ఒక రివ్యూ పిటిషన్‌పై వాదనలు వినిపించడం ప్రారంభించారు. ఆ పిటిషన్ రాజ్యాంగంలోని 32వ అధికరణంతో ముడిపడి ఉంది. భారత పౌరుల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగినపుడు వారికి రాజ్యాంగపరిహారపు హక్కును కల్పించడమే ఆర్టికల్ 32 ప్రత్యేకత. ఈ పిటిషన్‌లోప్రతివాదిగా సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గగోయ్‌పేరును కూడా పిటిషనర్ చేర్చారు. దీనిపై చీఫ్‌జస్టిస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిస్థాయి వ్యక్తిపేరును పిటిషన్‌లో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఆపేరును తొలగించాలని కోర్టు రిజిస్ట్రీని చీఫ్‌జస్టిస్ ఆదేశించారు. ఈక్రమంలో మరోసారి లాయర్ స్పందిస్తూ గతంలో ఇదే పిటిషన్‌ను నాటిస ఇజెఐ జస్టిస్ రంజన్ గగోయ్ డిస్మిస్ చేసారని, తదుపరి సిజెఐ ఠాకూర్ ధర్మాసనం ఎదుట రివ్యూ పిటిషన్ వేసామని, దాన్ని కూడా డిస్మిస్‌చేసారని ఇపుడు వేసిన పిటిషన్‌లో అందుకే గొగోయ్‌ను ప్రతివాదిగా చేర్చామని చెప్పారు. దాంతో చీఫ్ జస్టిస్ ఈపిటిషన్‌తో రంజన్‌గగోయ్‌కు సంబంధంలేదని ఆయన పేరు తొలగించాలని ఆదేశించారు.

# సభ్యత్వ నమోదులోనూ అగ్రస్థానంలో భీమిలి

7వ పేజీ తరువాయి..

కాలనీ తపస్య ఫంక్షన్ హాల్లో జరిగిన సభ్యత్వ నమోదు ముందస్తు సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి వచ్చిన ఓట్ల మార్కును సభ్యత్వాల్లో అందుకోవాలని కోరారు. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా ఆన్‌లైన్‌లో సభ్యత్వం తీసుకోవడానికి కూడా అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం సభ్యత్వ నమోదు విధానాన్ని ఐటీడీపీ నాయకులు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పిల్లా వెంకట్రావు గాడు వెంకటప్పడు డిఎఎన్ రాజు, మొల్లి లక్ష్మణరావు, గాడు చిన్ని కుమారి, గంటా నూకరాజు దాసరి శ్రీనివాస్ కె దామోదరరావు, వై జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా అందరం కలిసి పనిచేస్తేనే అభివృద్ధి

ఎలమంచిలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

పట్టణంలోనిమున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం నిర్వహించారు. మున్సిపల్‌చైర్‌పర్సన్ రమాకుమారి అధ్యక్షులు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే విజయకుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా విజయ్‌కుమార్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా ప్రజలు నుంచి ఎన్నుకున్నబడిన కౌన్సిల్ సభ్యులు చైర్పర్సన్ ఎమ్మెలే అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని అలా ముందుకు వెళ్ళినచో మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా తడి చెత్త పొడి చెత్త వేరుచేసి సంపదను సృష్టించే విధంగా అందరూ కృషి చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 12 ప్రాంతాల్లో వాటర్ రీసైకిలింగ్ సిస్టం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వీటి ద్వారా వర్షపు నీటిని మంచినీటిగా మారుస్తాయని భూగర్భ జలాలు మున్సిపాలిటీ పరిధిలో బోరులు వేయ్యడం వల్ల నీరు అడుగంటాయని నీటి నిల్వలు పెంచాలంటే చెరువుల ద్వారా మంచినీటిని శుద్ధి చేసుకోవాలని తెలిపారు. పొలాల్లోకి వాడుకునే నీటిని స్వచ్ఛమైన నీతిగా తయారు చేసి పంపించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో నాలుగు చెరువులు ఉన్నాయని వీటిలో వీటిని మెరుగుపరచుకుంటే అందరికీ అందుబాటులోకి నీరు వస్తాయని తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు వచ్చే విధంగా చర్యలు చేపడతామని అన్నారు ఎలమంచిలి ప్రదాన కేంద్రముగా ఉంటుందని రాంబిల్లి అచ్చుతాపురం నక్కపల్లి ఎస్.రాయవరం ప్రధాన కేంద్రం ఎలమంచిలేనని ఎలమంచిలి రైల్వే స్టేషన్ కుమెయిన్‌రోడ్డు నుంచి వెళ్ళాంటే అక్కడ కూడలి విస్తరించాలని ఇప్పటికే వంద అడుగుల రోడ్డు ప్రణాళిక సిద్ధంగా ఉందని త్వరలోనే దీన్ని అమలులోకి తీసుకొస్తామని దీని ద్వారా రైల్వే స్టేషన్‌కి రోడ్డు మార్గం సుఖం అవుతుందని రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం అందరూ ఒక తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. మనం ఏం చేసినా అది ప్రజల కోసమే అన్నది గుర్తుంచుకోవాలని త్వరలోనే పెద్దపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి కోసం ప్రతిపాదన కన్ఫామ్ అని, పెద్దపల్లికి వెళ్లే దగ్గర పోలవరం కాలవ వద్ద కూడా బ్రిడ్జి ఏర్పాటు చేయడానికి పోలవరం డిఈతో మాట్లాడుతున్నట్లు తెలిపారు. ఎలమంచిలి పట్టణంలో ప్రధాన రహదారి వంద అడుగుల విస్తరణ చేయడం వల్ల ఎవరికి ఇబ్బంది రాకుండా ఒకసారి వందలు అడుగుల విస్తీర్ణం చేస్తే బాగుటుందని అభిప్రాయాన్ని కౌన్సిల్ సభ్యులు మందు ఉంచారు. ఏది ఏమైనా వంద అడుగుల రోడ్డు విస్తీర్ణ జరుగుతాదని అది ఇప్పడు కాకపోయినా తర్వాత అయినా చేయవలసిన పరిస్థితి ఏర్పడు తుందని అన్నారు. దీనికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం చైర్‌పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ మనకు మంచి ఎమ్మెల్యే వచ్చారని అభివృద్ధి ఎలా చేయాలన్నది పూర్తిగా వివరించారని దీని ప్రకారం కౌన్సిల్ సభ్యులు కూడా అందరూ అభివృద్ధికి సహకరించాలని కోరారు తడి చెత్త పొడి చెత్తను సేకరించి దానిద్వారా సంపదని సృష్టించే విధంగా సచివాలయం సిబ్బంది నుంచి ఎవరినైనా ఈ విషయంలో తక్కువగా పనిచేసిన వారిని పై తగిన చర్యలు తీసుకోవాలని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రాజు డిఈ వీరయ్య ఏఈ గణపతి సుబ్బారావు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి ప్రజా ఆరోగ్య శాక అధికారి పల్లా శ్రీనివాసరావు, సర్కిల్ ఎన్స్పెక్టర్ ధనుంజయ రావు, మెప్మా అధికారి పద్మావతి, ఎంఈఓ అరుణ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ వెంకట నాగేశ్వరరావు, గుప్త, మున్సిపల్ కౌన్సిల్ మెంబర్లు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్వాసితులకు అన్యాయం చేయవద్దు.. అభివృద్ధికి వాళ్లే పునాదులు

7వ పేజీ తరువాయి..

మూడు నక్కపల్లి తహశీల్దార్ కార్లాయయంలో ప్రత్యేక గ్రీవెన్స్‌లో ఇచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టాన్ని న్యాయ స్ధానాలు తీర్పులను అమలు చేయకుండా నిర్వాసితులను అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అధికారులు ఏక పక్షంగా నిర్ణయాలు తీసుకుని నిర్వాసితులకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చ రించారు. పరిశ్రమలు ఏర్పాటు అభివృద్ధి ఎంత ముఖ్యమో భూమలు ఇచ్చిన రైతులను కూలీలను మత్స్యకారులను ఆదుకోవడం కూడా అంతే ముఖ్యమని ఆధికారులకు భూములు స్వాధీనం చేసు కోవాలనే దానిపై ఉన్న తపన శ్రద్ధ నిర్వాసితులను అదుకోవడంలో లేదని ఇది ఎంత వరకు సమం జసమని ప్రశ్నించారు. న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం డిప్యూ టీ తహశీల్దార్‌కి వినతి పత్రంతో పాటు వ్యక్తిగత దరఖాస్తులు అందజేశారు.ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ తళ్ళ రోహిణి భార్గవ్, ఎంపిటిసి గంటా తిరుపతిరావు అమలాపురం ఉపసర్పంచ్ గంటా నర్స్ంగ్గరావు ఎం రాజేష్, జీ గోవిందరావు శ్రీను, నానాజీ, అప్పలరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 43 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

7వ పేజీ తరువాయి..

ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఇప్పుడు ప్రతిపాదించే 43 లో నాలుగు డిలీట్ లేదా మెర్జింగ్ అయితే మొత్తం కొత్తగా 39 కేంద్రాలు ఏర్పాటు అవుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ ఆమోదం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ విషయంలో పలు సూచనలు చేశారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్‌రెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్లు సీతారామారావు, శేషశైలజ, లక్ష్మారెడ్డి, తహశీల్దార్లు, ఎలక్షన్ డిటీలు, ఎలక్షన్ సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సాగు రవాణాపై ఉక్కుపాదం..!

7వ పేజీ తరువాయి..

వస్తూ పోలీసులను చూసి ఆ వాహనాలు వదిలి పరారయ్యారు ఆ రెండు కార్ల డ్రైవర్లు చింతపల్లి మండలం కోటగున్నల గ్రామానికి చెందిన పాంగి వంశీ వేలంజిప్పికి చెందిన కొర్ర వసంత్ పోలీసులకు చిక్కారు. అవుల వాహనాల్లో తనిఖీ చేయగా ఒక కారులో 185ప్యాకెట్లు మరొక కారులో 94ప్యాకెట్లు రూపంలో 851 కిలోల గంజాయి పట్టుబడింది ఈ రెండు సంఘటనలకు సంబంధించి నిందితుల వద్ద నుంచి సెల్ ఫోన్లు బైకు కార్లు ఆటో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు. అలాగే ఈ రెండు సంఘటనల్లో పట్టుబడిన నిందితులను జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం కోర్టుకు తరలించినట్టు ఎస్పీ తెలిపారు. పరారైన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. గంజాయి సాగు రవాణా లకు దూరంగా ఉండాలని గంజాయి సాగు చేసినా రవాణా చేసినా ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు.

# పట్టుబడిన ఇసుక.. వేలం వేసిన అధికారులు

7వ పేజీ తరువాయి..

రెవెన్యూ అధికారుల సమక్షంలో అప్పజెప్పడం జరిగింది. జిల్లా అధికారులు నక్కపల్లి సిఐ కుమార స్వామి, ఎస్సై సన్యాసినాయుడు, సిబ్బందిని అభినందించారు. ఐటీవీల ఈ అక్రమ ఇసుక వ్యాపారానికి అడ్డు కట్ట వేసిన లేరా...అంటు 'ప్రభాతవార్తలో' కథనం వచ్చిన విషయం తెల్సిందే. స్పందించిన అధికా రులు దాడులు నిర్వహించా ఇసుక నిల్వలు గుర్తించి వేలంపాట నిర్వహించి ఆదాయాన్ని సమకూ ర్చారు. ఈ మేరకు ప్రభాతవార్తతో సిఐ కుమారస్వామి, తాసిల్దార్ అంబేద్కర్ మాట్లాడుతూ ఈ విధంగా అక్రమంగా వ్యవహరిస్తే రానున్న కాలంలో కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని, ఈవిషయాన్ని గుర్తించి ఇటువంటి అక్రమ వ్యాపారాలకు పాల్పడవద్దని హెచ్చరించారు.

# 10లోగా పీఎం విశ్వకర్మ దరఖాస్తులు పరిశీలించాలి

**100 రోజుల లక్ష్యాలు, ప్రగతిపై దృష్టి సారించాలి -స్వర్ణాంధ్ర, విశాఖ విజన్ డాక్యుమెంట్లు సిద్ధం కావాలి : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**



విశాఖపట్నం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద జిల్లాలో వచ్చిన దరఖాస్తులన్నింటిని అక్టోబర్ 10వ తేదీలోగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. 10వ తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులను అక్టోబర్ 20లోగా పరిశీలించి, ధృవీకరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ కార్యాలయసమావేశ మందిరంలో పీఎం విశ్వకర్మ యోజన 100 రోజుల్లో ప్రభుత్వ శాఖల లక్ష్యాలు ప్రగతి స్వర్ణాంధ్ర విజన్ 2047 విశాఖ విజన్ 2029 లపై జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం విశ్వకర్మ యోజన కింద వచ్చిన దరఖాస్తులను ఎప్పటి కప్పుడు పరిశీలించాలని ఇదివరకే ఆదేశాలు జారీ చేసామన్నారు. ఇప్పటివరకు దరఖాస్తులను పరిశీలించక పోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఇకపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. ఇకపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. అక్టోబర్ 5లోగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించి పీఎంవిశ్వకర్మ పై అవగాహన కల్పించాలన్నారు. అక్టోబర్ 10 నాటికి వచ్చిన దరఖాస్తులు పరిశీలించి , ధృవీకరించాలని తెలిపారు. ఆ తదుపరి వచ్చిన వాటిని అక్టోబర్ 20లోగా పరిశీలించాలని అన్నారు. అక్టోబర్ 28 నాటికి స్టేజ్ 1,2లలో వచ్చిన ఏజన్సీ దరఖాస్తులు పెండింగ్ ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# స్వరూపానందేంద్ర సరస్వతి హిందూ వాదా... జగన్‌వాదా

**తిరుమలలో లడ్డు కోసం కనీసం స్వరూపానందేంద్ర సరస్వతి ఎందుకు నోరు మెదపలేదరు : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**



విశాఖపట్నం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి హిందూ వాదా లేక జగన్‌మోహన్‌రెడ్డి వాదా (అన్య మతస్థుడు) తెలియడం లేదని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. సోమవారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమలలో లడ్డు అపవిత్రమైన అంశంపై తెలుగురాష్ట్రాలలోనే కాకుండా గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ , పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాలలో కూడా హిందువులు ఆందోళన చెందుతున్నారన్నారు. అయినప్పటికి శారదా పీఠాధిపతి స్వరూపనందేంద్ర సరస్వతి మాత్రం కనీసం నోరు మెదపడం లేదన్నారు. కేవలం తిరుపతి లడ్డు అపవిత్రమైన సందర్భంలో మాత్రమే కాకుండా వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహం శిరచ్ఛేదం అయిన సందర్భంలోకూడా శారదా పీఠాధిపతి ఒక హిందువుగా కనీసం స్పందించలేదని ఆయన అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయంలో విలువైన భూములను సోంతం చేసుకున్న స్వరూపానందేంద్ర సరస్వతి అప్పుడు..ఇప్పుడు తన స్వామి భక్తి ని ప్రనదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. గాంధీ జయంతి రోజున శారదా పీఠానికి వెళతానని జగన్‌మోహన్‌రెడ్డి పై ఎందుకు అంత స్వామి భక్తి ప్రదర్శిస్తున్నారో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, డాక్టర్ కే.సురేష్, బొల్లినేని వెంకటేశ్వరరావు, చిన్ని వరలక్ష్మి, పి.రాము, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీని లెఫ్టినెంట్ జనరల్ డీజీ సందర్శన



విశాఖపట్నం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

డీజీ, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ జనరల్ గుర్బీర్‌పాల్ సింగ్ తిరుపతి గ్రూప్ హెచ్‌క్యూని సందర్శించి క్యాడెట్‌ల కొనియాడారు. క్యాడెట్‌లు క్రమశిక్షణగా డీజీకి తమ ప్రతిభను చూపించారు. అనంతరం డీజీకీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమోడోర్ వివిఎమ్ రెడ్డి, తిరుపతి గ్రూప్ కమాండర్ కల్నర్ సతీందర్ దహియా రీజియన్ ఎన్‌సిసి కార్యకలాపాలు అంకితభావాన్ని అభినందించారు. క్యాడెట్‌లకు శిక్షణ అవకాశాలను మరింత పెంపొందించే లక్ష్యంతో కొనసాగుతున్న ప్రాజెక్టులు, భవిష్యత్తు ప్రణాళికల గురించి చర్చలు జరుపుతూ తిరుపతి గ్రూప్ అధికారులతో కూడా ఆయన సంభాషించారు. అధికారులు, క్యాడెట్‌లు చూపిన నిబద్ధతకు డీజీ తన ప్రశంసలను వ్యక్తం చేశారు. యువతలో నాయకత్వం, పాత్ర పౌర భాద్యతను పెంపొందించడంలో వారి ప్రయత్నాలను కొనసాగించాలని వారిని ప్రోత్సహించారు.

# డా.అంబేద్కర్‌ను అవమానించిన ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుపై కేసు నమోదు చేయాలి



జగదాంబ,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ అంబేద్కర్‌ను అవమానించిన హుండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుపై వెంటనే కేసు నమోదు చేయాలని ఎస్సీ న్యాయవాదుల జాయింట్ యాక్షన్ కమిటి విశాఖపట్నం న్యాయవాదులు సోమవారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐకు ఫిర్యాదుచేసారు. వినాయకచవితి సందర్భంగా జరుగుతున్న ఊరేగింపు వెళ్తున్న వైపు దారి పక్కన ఉన్న డా.అంబేడ్కర్ ఫ్లెక్సీలను ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు చించివేసి అవమానపరిచాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో డా.అంబేడ్కర్ గొప్పతనాన్ని విగ్రహాల రూపంలో చాటుతు వరల్డ్ నాలెడ్జ డేగా ప్రకటించి ఐక్యరాజ్య సమితి వంటివి గౌరవిస్తుంటే రఘురామరాజు అంబేద్కర్‌ను అవమానపరుస్తూ చేసిన సంఘటనలో తెలుగు రాష్ట్రాల్లోపెద్ద ఎతుతన ఉద్యమం చేపడితే ఇంతవరకు పశ్చాత్తాపం లేకుండా తాను చేసిన తప్పును నేటికి సమర్థించుకుంటున్నను ఏ ప్రభుత్వాలు ఏమి చేయలేవని మూర్ఖత్వంతో ఉన్న తెలుగు దేశం ఎమె ్మల్యే అయిన రఘురామకృష్ణంరాజుపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు.అధేవిధంగా కాకినాడ జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ గౌవ ప్రధమములో ఉన్న ఎస్సీ డాక్టర్‌ని కులం పేరుతో దూషించి భౌతిక దాడులకు పాల్పడుతు కపటనాటకంతో క్షమాపన దీక్షలో కూర్చొని సమాజాని తప్పుతోవపట్టించిన శ్రీపంతం నానాజీపై ఎస్సీ,ఎస్టీ కేసు బుక్‌చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాకా సత్యనారాయణ,డా.కొంగరపు గణపతి,బంటుకృష్ణారావు, వాగుపల్లి చిన్నారావు,రాయపాటి సామ్యూల్ జాన్, తెరపల్లి సత్యారావు, ఎయు రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద సంస్థ సేవా కార్యక్రమాలకు కె.ఆర్.బ్రహ్మాం ఆటో వితరణ

జగదాంబ, సెప్టెంబర్30,ప్రభాతవార్త



ప్రముఖ సంఘ సేవకులు కంచర్ల రాంరపసాద్, కంచర్ల అన్నపూర్ణమ్మ వివేకానంద సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఐదు సంవత్సరాల క్రితం ఒక ఆటోను బహుకరించారు. ఆ ఆటో కొన్ని మర్మత్తులకు గురయ్యింది. తిరిగి ఆ ఆటో రిపేర్ చేయించి సంస్థకు అందించారు. వారు బహుకరించిన ఆటోలో కరానా టైంలో ప్రతిరోజు అన్నార్తులకు భోజనాలు అందించడం, రపతిరోజు ఘోషా ఆసుపత్రిలోని పషెంట్ల సహాయకులకు భోజనాలు అందించడం, సంస్థ ఆశ్రం వాసులను సినిమాలకు, బీచ్‌లకు తీసుకువెళ్ళడం తదితర సేవా కార్యక్రమాలు ఆ ఆటో ద్వారానే నిర్వహిస్తున్నారు. అన్నిరకాలుగా సంస్థకు సహాయ సహకారాలు అందిస్తున్న కంచర్ల సుగుణగారి కుటుంబ సభ్యులకు కె.ఆర్.బ్రహ్మాం అండ్ సన్‌స వారి సంస్థకు ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏలేరు కాలువకు రోడ్డుకు మధ్యలో గొడ కట్టాలి, పూడిక తీయాలి

అనకాపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమిషనర్ వి అయ్యప్పనాయుడ్ని ఎడిసి చైర్మన్ బలరెడ్డి సత్యనారా యణ కూటమి నాయకులు కలిసి వర్షాకాలం కొప్పాక దగ్గర ఉన్న ఏలేరు కాలువకు రోడ్డుకు మధ్యలో గోడ కట్టాలని కాలువ పూడికలు తీయాలని కోరడమైనది కొప్పాక పరిసర ప్రాం తాలు నివాసకులు వాడిన మురికి నీరు మలమూత్రాలు ఏలేరు కాలువలోకి వదిలిపెడుతున్నారని తద్వారా వచ్చే మంచినీటిని లంకెలపాలెం అగనంపూడి గాజువాక, ప్రాంత వాసులు త్రాగుతుంటారని కావున గతంలో వలే కొప్పాక ప్రజలు వాడిని మురికి నీరు ఏలేరు కాలపై తూము నుంచి ప్రక్కన ఉన్న చెరువులోనికి వెళ్ళేటట్టు చేయాలని వినితిపత్రతం అందజేయడం జరిగింది. వి అయ్యప్ప నాయుడు సానుకూలంగా స్పందించి విస్కో ఎండి జీవీఎంసీ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. టిడిపి నాయకులు వడ్డాది శ్రీను బండారు చందు రమేష్ జనసేన పార్టీ నాయకులు బుదిరెడ్డి అప్పారావు పట్టా పైడి రత్నం స్కూల్ కమిటి మెంబర్ గోపిశెట్టి పద్మ పాల్గొన్నారు.

# కమిషనర్ సింహాచలం, శైలజాలను మర్యాదపూర్వకంగా కలిసిన పౌరసంక్షేమ సంఘం సభ్యులు



మధురవాడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

విశాఖ మహానగరం పాలక సంస్థ మధురవాడ జోన్‌కు కొత్తగా వచ్చిన కమిషనర్ పి.సింహాచలం, మధు రవాడ, పిఈపిడిసిఎల ఎ.ఇ శైలజాని పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు అందరూ మర్యాదపూర్వకంగా కలిసారు ఈకార్యక్రమంలో బెల్లపు పాపారావు, శ్రీపాద వెంకటరమణ, జగన్మోహన్‌చౌదరి, డా.బి యన్‌రావు, వంటాలకుల శ్రీనివాస్‌రావు, ఆషా స్వరూప్ ఆశాలత, యన్.బాబ్జి దువ్వి కావ్యారెడ్డి, యలమల శంకరరావు టి.మోహన్‌రావు, అప్పన్న పాల్గొన్నారు.

# ఒమేగా హాస్పటల్స్‌లో 60ఏళ్ల మహిళకు అరుదైన శస్త్ర చికిత్స



ఆరిలోవ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఆరిలోవ హెల్త్‌సిటీ ప్రాంగణంలో ఉన్న ఒమెగా హాస్పటల్స్ లో 60 ఏళ్ల మహిళకు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. ఈ మేరకు సోమవారం హాస్పటల్స్ లో ఏర్పాటు చేసిన విలేఖర్లు సమావేశంలో ఒమేగా వైద్య నిపుణులు మాట్లాడుతూ అచ్యుతాపురానికి చెందిన 60 ఏళ్ల మహిళ గత కొంత కాలంగా కడుపు నొప్పి, ఉబకాయ నొప్పితో బాధపడుతూ అనకాపల్లిలో జరిగిన వైద్యశిబిరానికి ఆమె వైద్యం కోసం వచ్చింది. దీంతో ఆమెకు వైద్యులు వివిధ పరీక్షలు చేయగా కడుపులో 8కిలోల గడ్డ వుందని తేలింది. ఒమెగా హాస్పటల్స్ డాక్టర్లు ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా ఆమెకు శస్త్ర చికిత్స నిర్వహించాలని సూచించి గడ్డను తొలగించి ప్రాణాలు కాపాడారు. ఎవరికైనా కడుపులో ఎటువంటి గడ్డలు గాని, ఇటువంటి అవరో ధాలు ఉన్న ఒమెగా హాస్పటల్స్ వైద్యులను సంప్రదించాలని కోరారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా శస్త్ర చికిత్స చేస్తామని తెలిపారు. డా.మురళీ ధర్, డా.శ్రీహర్ష, డా.శృతి, అనస్తీస్య డా.విజయకుమార్ పాల్గొన్నారు.

# నాణ్యమైన ఉత్పత్తులే లక్ష్యంగా మీషో

ఆరిలోవ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో, వివిధ వర్గాలలో సరసమైన ప్రీమి యం ఉత్పత్తుల యొక్క క్యూరేటెడ్ ఎంపిక అయిన మీషో గోల్డ్‌ను పరిచయం చేసిందని, సెపెంబర్ 2023లో ప్రారంభించినప్పటి నుండి, మీషో గోల్డ్ ప్లాట్ ఫారమ్‌లో వారి మొత్తం అనుభవాన్ని మెరుగుపరిచే విధంగా అమ్మకందారులకు, అంకితమైన మద్దతుతో సాధికారతను అందించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. గోల్డ్ ట్యాగ్ ధర, నాణ్యత, అనుకూలమైన కస్టమర్ సమీక్షలతో సహ బహుళ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే ఉత్పత్తులకు అందించబడుతుందని, తదనం తరం, గోల్డ్ ట్యాగ్‌తో ఉన్న ఉత్పత్తులు స్థిరమైన సానుకూల రేటింగ్‌లు, ఫీడ్‌బ్యాక్ ద్వారా కస్టమర్ నమ్మకాన్ని పొందాయన్నారు. మీషో గోల్డ్ ట్యాగ్‌తో ఉన్న ఉత్ప త్తులు సరైన ధర, నాణ్యత సానుకుల కస్టమర్ సమీక్షలు వంటి అంశాల కలయిక కారణంగా యాప్‌లో మెరుగైన దృశ్యమానతను పొందాయని, దాని విభిన్న విక్రయదారుల సంఘం వృద్ధి విజయాన్ని పెంచడంలో సహాయపడతాయన్నారు.

# గెలాక్సీ ఎస్ 24 ఎఫ్‌ఈని విడుదల చేసిన సామ్‌సంగ్

ఆరిలోవ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్ 24 ఎఫ్‌ఈని విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇది గెలాక్సీ ఏఐ పర్యావరణ వ్యవస్థకు తాజా చేరిక, ఇది ఎక్కువ మంది వినియోగదారులకు ప్రీమియం మొబైల్ అనుభవాలను అందించనుంది. ఏఐ-ఆధారిత ప్రోవిజువల్ ఇంజిన్ శక్తివంతమైన గెలాక్సీ ఎస్ 24 ఎఫ్‌ఈ, గెలాక్సీ ఏఐ యొక్క ఫోటో అసిస్ట్ ఫీచర్‌ల ద్వారా ఆధారితమైన మెరుగైన కెమెరా సెటప్‌ను ప్రదర్శిస్తుంది. ఇది వినియోగదారులను మరింత సృజనాత్మకంగా ఉండేలా చేస్తుంది. ఇది 6.7 అంగుళాల డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్‌ప్లే, దీర్ఘకాలిక పనితీరు అందించే 4,700 ఎంఏహెచ్ బ్యాటరీ పరికరంగా నిలుస్తుంది. కమ్యూనికేషన్, ఉత్పాదకత, సృజనాత్మకతను మెరుగుపరచడానికి ప్రీమియం గెలాక్సీ ఏఐ సాధనాలు, పర్యావరణ వ్యవస్థ కనెక్టివిటీని గెలాక్సీ ఎస్ 24 ఎఫ్‌ఈ అందిస్తుంది. ఇవన్నీ ఐకానిక్ డిజైన్‌లో ఉంచబడ్డాయి, బలమైన సామ్‌సంగ్ నాక్స్ భద్రత రక్షించబడతాయి.

# ఆకట్టుకున్న 'పంచస్వరాలు' సినీ సంగీత విభావరి

జగదాంబ,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త




పంచస్వరాలు సాంస్కృతిక సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో సోమవారం డాబా గార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం సంగీతప్రియులను అలరించింది. ఈ కార్యక్రమాన్ని ముందుగా విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం అధ్య క్షుడు భయ్యా శ్రీనివాస్, కందర్పరాధ, చెన్నాతిరుమల రావు, మహమ్మద్‌ఖాన్ జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాయనీ, గాయకులు హిందీ, తెలుగు చిత్రాల్లోని పాటలను మధురంగా ఆలపించారు. చూపులు కలిసిన శుభవేళ...పాటను సురేష్, రాధ, నీ కళ్ళుచెబుతున్నాయి. నిను ప్రేమించానని పాటను గంటి నాగేశ్వర రావు, రంజిత, అందగాడా...పాటను వీరేందర పావని, ముద్ద బంతి పువ్వులో పాటను సురేష్, రంజిత, సురేష్‌ఖన్నా, రాంబాబు తదితరులు మధురంగా ఆలపించారు. చెన్నా తిరుమల రావు, సురేష్, నారాయణరావు, పలువురు సంగీత ప్రియులు పాల్గొన్నారు. కార్యక్రమా నికి గాయకుడు వీరేంద్రయాదవ్ యాంకర్‌గా వ్యవహరించి కార్యక్రమాన్ని హుషారెత్తించారు.

# నూతన మద్యం పాలసీని రద్దుచేయాలి


**-మహిళా సంఘాల ఐక్యవేదిక డిమాండ్**

జగదాంబ,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



కుటుంబాన్ని ఛిద్రం చేస్తూ మహిళలపై మరింతగా హింసను పెంచే మద్యాన్ని ప్రభు త్వం ప్రదాన ఆదాయ వనరుగా చూసుకోవ డాన్ని మహిళా సంఘాల ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుంది. ఈ మేరకు మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నూతన మద్యం పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జివిఎంసి మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వేదిక నాయకులు మాట్లాడుతూ మద్యంపై మెరుగైన పాలసీ అంటే వ్యవస్థను విముక్తులను చేసే ప్రతిపాదనలు ఉండాలిగాని మద్యాన్ని సుస్థిరం చేసే విధానం ఏంటని ప్రశ్నించారు. తాము చేపట్టబోయే సూపర్‌సిక్స్ పథకాలకు మద్యం ద్వారా సంపాదన సృష్టిం చాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. కల్తీమద్యం తాగినా, మద్యం తాగి చనిపోయినా, ప్రమాదాలు జరిగినా అవి ప్రభుత్వ హత్యలేనన్నారు. ఇది ఏమైనా హెల్త్ డ్రింకా, మెడిసినా అని ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో పిఒడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు ఎ.విమల, జిల్లా నాయకురాలు బేగం, ఐద్వా రాష్ట్ర నాయకులు ప్రభావతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# గుండె జబ్బులు- అకస్మిక మరణాలు : డా.కుప్పిలి సురేష్‌బాబు



మధురవాడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

గుండెపోటు అనేది ఇదివరకు వయసు పైబిన వారిలో వచ్చేది ఇప్పుడు ఎక్కువగా 18నుంచి 30 సంవత్సరాల మధ్య ఉన్న యువతో వచ్చి మరణానికి దారితీస్తుంది అప్పడప్పుడు చిన్నారులను సైతం బలి తీసుకుంటుంది.ఒక అధ్యయనం ప్రకారం గుండెపోటు పురుషులలో 21.4శాతం స్త్రీలలో 12.7శాతం వస్తుందని తెలిపారు 40 సంవత్సరముల లోపల ఉన్నవారికి ఈ గుండెపోటు వస్తే అసాదారణమైనదిగా భావించాలి ఈ గుండెపోటు సమస్య ఆందోళన కరంగా మారి ప్రస్తుత జీవనశైలిలో 20నుంచి 30సంవత్సరాలు మధ్యనున్న యువతో ఇది కనబడుతుంది. అయితే ఈ గుండెపోటులో రక్తము రక్తనాళాలలో రక్తపు గడ్డగా మారి గుండెకు అందక అది పంపింగ్ చేయ లేక గుండెపోటు వస్తుంది. అయితే ఈ గుండెపోటులో ఆ రక్తపు గడ్డ రక్తనాళాలలో ఎంత ఎక్కువ సేపు ఉంటే గుండెకు అంత నష్టము జరుగును అయితే యువతలో గుండెపోటు లక్షణాలు అంతగా కనిపించకపోవడం అతిపెద్ద సమస్య ఇది చాలాసార్లు నిశ్శబ్ధంగా విరుచుకుబడి ప్రాణాపాయంకు దారితీయును ఈ మధ్యన యువతో జరిగని మరణాలు ప్రజలలో ఆందోళనను పెంచుతున్నాయి. గుండె జబ్బులకు గ లకారణాలు ఏమనగా ఈ గుండెపోటు అనేది ఇప్పుడు కొత్తగా వచ్చినది ఏమీ కాదు ఎప్పటినుండో చనిపోతున్నారు. ప్రజలలో ఈ గుండెపోటు వచ్చిన వాళ్ల సంఖ్య ఎక్కువ ఉన్నటుల కనడుతుంది. చిన్న వయసులో గుండెపోటు వచ్చిన వాళ్ల సంఖ్య ఎక్కువ ఉన్నట్లు కనబడుతుంది. అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు అలాగే ఇప్పుడున్న ఉద్యోగాలలో టార్గెట్ ఓరియెంటెడ్ జాబ్స్ అవ్వడం వనల మానిసిక ఒత్తిడి పెరిగి తద్వారా గుండెపోటు వచ్చే అవకాశం కలదు. వర్క్‌ఫ్రం హోం వలన అలాగే ఈ ఎక్సర్సైజ్ చేయడం వలన అలాగే ఈ ఎక్సర్సైజ్ చేసే వాళ్ళు ఆల్కహాల్ గంజాయి పోగాకు ఉత్పత్తులు తీసుకోనడం వలన కొన్ని ఉత్ప్రేరకాలు వాడడం వలన ఎక్కువగా స్టెరాయిడ్స్ వాడటం వలన కల్తీ మందులు కల్తీ ఆహారం తినడం వలన హార్ట్ ఎటాక్ వచ్చిన ఒక గంటలో అనగా దీనిని గోల్డ్ అవర్ అంటారు కానీ దీనిని చాలమంది గ్యాస్ నొప్పి అనుకొని మెడికల్ స్టోర్‌కి వెళ్లి ఏదో ఒక టాబ్లెట్ తెచ్చుకొని వేసుకోవడం వలన దీనివలన హార్ట్ ఎటాక్ వచ్చిన 12నుంచి 18గంటల మధ్యన వైద్యున్ని సంప్రదించడం వలన గుండె పూర్తిగా దెబ్బతిని మరణం సంభవించును అలాగే అదుపులో లేని మధుమేహం రక్తపోటు కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరగడం జీవన్ శైలి అలవాటైనా ఆల్కహాలు తాగడం పోగాకు ఉత్పత్తులను వినియోగించడం సిగరెట్లు తాగడం వలన విశ్రాంతి లేని జీవితము యువత ఎక్కువగా చనిపోతున్నారంటే వారి వారి కుటుంబ చరిత్రలో ఎవరికైనా గుండె జబ్బులు ఉంటే తెలసుకోవాలని అన్నారు. మద్యపానము, దుమపానము పోగాకు ఉత్పత్తులు తీసుకోవడం మానేయాలి మత్తు మందులు కూడా తీసుకోకూడదు అతి తక్కువగా శారీరక శ్రమ యోగా చేయాలి. పూర్తిగా మదుమేహము రక్తపోటు కొలెస్ట్రాలను అందుబాటులో ఉంచుకోవాలి పూర్తిగా తీసుకోకూడదు అతి తక్కువ శారీరక శ్రమ యోగా చేయాలి పూర్తిగా మదు మేహము రక్తపోటు కొలెస్ట్రాలను అందుబాటులో ఉంచుకోవాలి 30సంవత్సరాల నుంచే ప్రాధమిక గుండె పరీక్షలైనా ఈసీజీ టుడిఈకో టిఎంటి టెస్ట్ షుగర్ టెస్ట్ కొలెస్ట్రాల్ టెస్ట్ మూత్రపిండములు పరీక్షలు చేయంచుకోవాలి.

ఉప్పు జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ తగ్గించాలి. మానసిక ఒత్తిడి తగ్గిం చాలి డాక్టర్ సలహాతో బ్లడ్ తిన్నర్స్ మందులు వాడాలి గాడ నిద్ర తప్పనిసరి పై విధంగా పైన చెప్పిన సూచనలు సలహాలు పాటించి గుండె జబ్బులను నివారించవచ్చునని సామాజిక సేవలో భాగంగా దిపిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ కీన్వనర్ సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సరేష్‌బాబు సామాజిక సేవలో భాగంగా గుండె జబ్బుల అవగాహన కలిగించారు.

# సభ్యత్వ నమోదులోనూ అగ్రస్థానంలో భీమిలి

## పార్టీ శ్రేణులతో గంటా రవితేజ





విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

సభ్యత్వ నమోదులో భీమిలి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టాలని టిడిపి యువ నాయకుడు గంటా రవితేజ పిలుపునిచ్చారు. సోమవారం ఎంవిపి మిగతా 6లో

# గంటాను కలిసిన పీలా గోవింద్



విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. ఇటీవల ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో గోవింద్‌కు ఈ పదవిని ప్రకటించిన విషయం విదితమే అసెంబ్లీ ఎన్నికల పొత్తులో భాగంగా అనకాపల్లి ఎమ్మెల్యే సీటును జనసేనకు వదిలి వేయాల్ని వచ్చింది. దీంతో గోవింద్ నిరాశ చెందినప్పటికీ కూటమి విజయానికి పని చేసినందుకు గుర్తింపుగా పదవి వరించింది. ఈసందర్భంగా ఎంవిపి కాలనీలోని గంటా శ్రీనివాసరావు నివాసంలో అందేలా చూసి పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించలని గోవింద్‌కు గంటా సూచించారు. పెరుగుతున్న పట్టణీకరణను దృష్టిలో ఉంచుకుని మౌలిక సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేయాలని సూచించారు.

# జిల్లాలో 43 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణలో భాగంగా విశాఖపట్నం జిల్లాలో 43 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజవర్గాల పరిధిలో 1941 కేంద్రాల ఉండగా 1500 మంది ఓటర్లు దాటిన చోట కొత్త వాటిని ప్రతిపాదిస్తున్నట్లు సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు క్షేత్ర స్థాయి పరిశీలన, నియోజవర్గ స్థాయి పొలిటికల్ పార్టీలతో జరిగిన సమావేశాలల్లో గుర్తించిన అంశాల మేరకు నివేదిక తయారు చేసి పంపిచనున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయి అవసరాలు, స్థానిక విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకొని 31 కేంద్రాలకు స్థాన చలనం, 12 కేంద్రాలకు పేర్లు మార్పు, నాలుగు కేంద్రాలను విలీనం చేస్తూ మిగతా 6లో



# పార్టీలకతీతంగా అందరం కలిసి పనిచేస్తేనే అభివృద్ధి



మున్సిపాలిటీలో
ఎక్కడ పడితే అక్కడ బోర్లు వేయరాదు
-భూగర్భజాలలు అడుగంటటానికి ప్రధాన
కారణం బోర్లే -నీటి శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేసి
పోలాల్లోకి స్వచ్ఛమైన నీటిని ఉపయోగించాలి
-12 ఎస్‌టిపి ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి చర్యలు
: ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

6లో

కూటమి ప్రభుత్వం హామీని

# తక్షణమే అమలు చేయాలి

## కలెక్టరేట్ వద్ద వాలంటీర్ల ధర్నా
## -జెసికి వాలంటీర్ల సంఘం ప్రతినిధులు వినతిపత్రం



పాడేరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం వాలంటీర్ల సమస్యను తక్షణమే పరిస్కరించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు శ్రీమెద కొండమ్మ అమ్మవారి ఆలయం నుంచి భారీ శాంతియుత నిరసన ర్యాలీ ఏపీ వలాంటీర్స్ అసోసియోషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్ము సురేష్ బాబు, అల్లూరి జిల్లా అధ్యక్షుడు కొమ్ము రాంబాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం ప్రదాన గేటు వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్లకు పదివేలు పెంచుతూ కొనసాగిస్తానని చెప్పడం జరిగిందని తక్షణమే వారిని విధుల్లోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా 2.60లక్షల మంది వాలంటీర్లు రోడ్డున పడ్డారని ప్రభుత్వం వారిపై నిర్ణయం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల మధ్య విభేదాలు ఉండోచ్చని ఎన్నికల ముందు ఒకపార్టీకి పని చేస్తూ వేరే పార్టీకి వెల్లడం సహజం అని వెళ్లినప్పుడు లేని భేదం 5వలే జీతానికి సమాజసేవక అంకితమైన వారిపై చూపించడం భావ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు.జి మాడుగుల మండల అధ్యక్షులు మత్యారాస కూర్మాన్ రాజు పాడేరు మండల అధ్యక్షులు గబ్బాడి మహేష్ ముంచంగిపుట్టు మండల అధ్యక్షులు వేములపూడి పరమేశ్వరరావు జీకే వీధి మండలం గిరి కొయ్యురు మరడల అధ్యక్షులు గిల్లోరి దేవా, చింతపల్లి మండల అధ్యక్షులు వేములపూడి పరమేశ్వరరావు జీకే వీధి, మండలం గిరికొయ్యురు మండలం అధ్యక్షులు మేడ వెంకట్ హుకుంపేట మండల కార్యదర్శి బర్ల కొండబాబు, అరుకు మండల అధ్యక్షులు జానీ డుంబ్రిగుడ ప్రసాద్, అనంతగిరి మండల అధ్యక్షులు విశ్వనాధం పెదబయలు మండల అధ్యక్షులు శశిధర్ జిల్లాలో చెందిన వాలంటీర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా అనంతరం జేసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

# నిర్వాసితులకు అన్యాయం చేయవద్దు.. అభివృద్ధికి వాళ్లే పునాదులు

నక్కపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

భూములు ఇచ్చే నిర్వాసితులకు అన్యాయం చేయవద్దని భవిష్యత్తులో జరిగే అభివృద్ధికి వాళ్లే మూలమని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.అప్పలరాజు అన్నారు. నక్కపల్లి మండలంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ పేరుతో జరుగుతున్న భూసేకరణ సందర్భంగా పరిశ్రమలు ఏర్పాటు కొరకు, అభివృద్ధికొరకు తమ జీవనోపాధిని జీవితాలను త్యాగం చేస్తున్న నిర్వాసితులకు అన్యాయం చేయవద్దని కోరుతూ స్దానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ఐదు రోజల క్రితం వెలువరించిన నిర్వాసితుల కటాఫ్ నోటీసులను లబ్దిదారులు జాబితాలను వ్యతిరేకిస్తూ నిర్వాసితులు తహాశీల్దార్ కార్యాలయంలో ఆందోళన కుదిగారు. 2010, 2011 సంవత్సరాల కటాఫ్ తేదీలను అంగీకరించే ప్రసక్తే లేదని పునరావాసం పునర్నిర్మాణం భూములు చెట్లు నిర్మాణాలకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించి ఎప్పటికైతే భూములు స్వాధీనం చేసుకుంటాం దానిని కటాఫ్‌గా భావించి అప్పటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారిలో ఇళ్లు కోల్పోయిన వారికి ఇరవై ఐదు లక్షలు బాధిత కుటుంబాలకు పదిహేను లక్షలు ప్యాకేజీ చెల్లించాలని వీసం అప్పలరాజు డిమాండ్ చేశారు.గత నెల 17వ తేదీన అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలోను ఇరవై మిగతా 6లో



రాష్ట్రాన్ని పౌష్టికాహార లోపరహితంగా

# మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కశింకోటలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం మాసోత్సవాలు -అంగన్వాడీ పిల్లలకు అన్నప్రసరణ కార్యక్రమం -అంగన్వాడీ కేంద్రాల్లో డ్రింకింగ్ వాటర్, టాయిలెట్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు -ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు -ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ



విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

కశింకోటలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంఓ జరిగిన పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే కొణతాలరామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజ శాసనసభ్యులు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్, బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అంగన్వాడీ కేంద్రాలల్లో డ్రింకింగ్ వాటర్, టాయిలెట్లు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలను నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ పిల్లలకు అన్నప్రాసరణ చేసారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకుల, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సాగు రవాణాపై ఉక్కుపాదం..!

## వేరువేరు చోట్ల 961కిలోల గంజాయి స్వాధీనం -అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఏఎస్పి ధీరజ్



పాడేరు, కొయ్యూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఇక గంజాయి సాగు రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టి, తద్వారా పూర్తి నిరూ ్మలనకు ప్రత్యేక పట్టి చర్యలు చేపట్టనున్నట్లు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు. సోమవారం ఏఎస్పి ధీరజ్ తో కలిసి సోమవారం పాడేరు పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిదిలో రెండు రోజుల వ్యవధిలో రెండు చోట్ల 961కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు. ఈనెల 29న కొయ్యూరు మండలం గుడ్లపల్లి జంక్షన్‌లో అప్పటి కొయ్యూరు ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా ఆటోలో తరలిస్తున్న 110కిలోల గంజాయిని వంతల మామిడి గ్రామానికి చెందిన వంతల శివాజీ దబ్బ గురువుకు చెందిన సేందరి సుందర్‌రావు దోమల గొందికి చెందిన కె ప్రమీల నేరుడు వలసకు చెందిన కె ప్రమీల నేరుడు వలసకు చెందిన పాంగి పార్వతమ్మ మొదలగు నలుగురు నిందితులను ఆదిపులోనికి తీసుకున్నట్టు ఎస్పీ వివరించారు. అలాగే ఈనెల 30న ప్రస్తుత ఎస్సై కెవి నాగార్జున ఆద్వర్యంలో కొయ్యూరు పోలీస్ స్టే ్షన్ దరి చీడిపాలెం జంక్షన్ వద్ద ముందస్తు సమాచారం మేరకు మాటు వేయగా బూదరాళ్ల వైపు నుంచి ఒక ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు మిగతా 6లో

# పట్టుబడిన ఇసుక.. వేలం వేసిన అధికారులు

వార్త ప్రభావం

నక్కపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఒకచోట అక్రమంగా నిల్వచేసిన ఇసుక దిబ్బలను గుర్తించిన పోలీసులు మండల స్థాయి అధికారులు వేలంపాట నిర్వహించారు. నక్కపల్లి సిఐ కె.కుమారస్వామి మండలంలోని అమలాపురం శివారు మూలపర్ర వద్ద అక్రమంగా ఇసుక నిల్వ విషయాన్ని తెల్సుకున్న ఆయన ఆధ్వర్యంలో ఎస్ఐ సన్నీబాబు, సిబ్బందికలిసి జీడితోటలో నిల్వ ఉంచిన ప్రదేశాన్ని గుర్తించారు. ఈ విషయాన్ని తాసిల్దార్ అంబేద్కర్‌తోపాటు డిటి, రెవెన్యూ కార్యదర్శి, పంచాయతీ కార్యదర్శిలకు సమాచారం అందచేసారు. అనాధికారికంగా నిర్వహించిన ఈ అక్రమ ఇసుకను రెవెన్యూ అధికారులు ఆదేశాలమేరకు డిటి అన్నాజీరావు, ఆర్ఐ కన్నబాబు రెవెన్యూ కార్యదర్శి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తుల సమక్షంలో వేలంపాట నిర్వహించారు. సుమరు 12 మంది పాట పాడగా లక్ష మూడు వేల రూపాయలకు ఆ ప్రాంతానికి చెందిన వ్యక్తిసొంతం చేసుకున్నారు. వచ్చిన ఆదాయాన్ని అమలాపురం పంచాయతీకి సంబంధించి అభివృద్ధి విషయానికే కేటాయించడానికి మిగతా 6లో



## శాంతి భద్రతల పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

**- వి.ఆర్.పురం ఎస్ఐ గా ఎం.సంతోష్ కుమార్**



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని, అటువంటప్పుడే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం అందుతుందని వి.ఆర్.పురం ఎస్ఐ ఎం.సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, వి.ఆర్.పురం ఎస్ఐ గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎం.సంతోష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి, శాలువా కప్పి అభినంధనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ అందరిని పరిచయం చేసుకున్నారు. మండల పరిస్థితులను నాయకులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్య ఏర్పడిన, అట్టి సమస్యను తమ దృష్టికి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని ఎస్ఐ నాయకులను కోరారు. అలాంటప్పుడు ఫ్రెండ్లి పోలీస్ వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆయన అన్నారు. ఎస్ఐని కలిసిన వారిలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యాదర్శి బొర్రా నరేష్, టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, బొర్రా నరసింహారావు, మండల నాయకులు ముత్యాల చంద్రశేఖర్ రావు, జంగాల మల్లికార్జున్ రావు, ముత్యాల శేఖర్ తదితర నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ఐక్యంగా పనిచేస్తేనే అభివృద్ధి : ఎమ్మెల్యే సుందరపు..

**మునిసిపాలిటీ పరిధిలో మొత్తం12 ఎస్ టి పి ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి చర్యలు ఎమ్మెల్యే సుందరపు..**

ఎలమంచిలి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త





పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం నిర్వహించారు మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి అధ్యక్షులు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా ప్రజల నుండి ఎన్నుకున్నబడిన కౌన్సిల్ సభ్యులు చైర్పర్సన్ ఎమ్మెల్యే అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని అలా ముందుకు వెళ్ళినచో మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా తడి చెత్త పొడి చెత్త వేరుచేసి సంపదను సృష్టించే విధంగా అందరూ కృషి చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 12 ప్రాంతాల్లో వాటర్ రీసైకిలింగ్ సిస్టం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు వీటి ద్వారా వర్షపు నీటిని మంచినీటిగా మారుస్తాయని భూగర్భ జలాలు మున్సిపాలిటీ పరిధిలో బోరులు వెయ్యడం వల్ల నీరు అడుగంటాయని నీటి నిల్వలు పెంచాలంటే చెరువుల ద్వారా మంచినీటిని శుద్ధి చేసుకోవాలని తెలిపారు. పొలాల్లోకి వాడుకునే నీటిని స్వచ్ఛమైన నీటిగా తయారు చేసి పంపించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో నాలుగు చెవులు ఉన్నాయని వీటిలో వీటిని మెరుగుపరుచుకుంటే అందరికీ అందుబాటులోకి నీరు వస్తాయని తెలిపారు జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు వచ్చే విధంగా చర్యలు చేపడతామని అన్నారు ఎలమంచిలి ప్రధాన కేంద్రంగా నక్కపల్లి దగ్గర ఫార్మాసిటీ వస్తాయని దానివల్ల ఎలమంచిలి ప్రధాన కేంద్రముగా ఉంటుందని రాంబిల్లి అచ్చుతాపురం నక్కపల్లి ఎస్ రాయవరం ప్రధాన కేంద్రం ఎలమంచి లేనని ఎలమంచిలి రైల్వే స్టేషన్ కు మెయిన్ రోడ్డు నుండి వెళ్లాలంటే అక్కడ కూడలి విస్తరించాలని ఇప్పటికే వంద అడుగుల రోడ్డు ప్రణాళిక సిద్ధంగా ఉందని త్వరలోనే దీన్ని అమలులోకి తీసుకొస్తామని దీని ద్వారా రైల్వే స్టేషన్ కి రోడ్డు మార్గం సుఖం అవుతుందని . పెద్దపల్లి కి వెళ్లే దగ్గర పోలవరం కాలవ వద్ద కూడా బ్రిడ్జి ఏర్పాటు చేయడానికి పోలవరం డి ఈ తో మాట్లాడుతున్నట్లు తెలిపారు . ఎలమంచిలి పట్టణంలో ప్రధాన రహదారి వంద అడుగులు విస్తీర్ణం ఊడా అనుమతులు ఇచ్చిందని దీని ద్వారా వంద అడుగులు విస్తరణ చేయడం వల్ల ఎవరికి ఇబ్బంది రాకుండా ఒకసారి వందలు అడుగుల విస్తీర్ణం చేస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని కౌన్సిల్ సభ్యులు ముందు ఉంచారు. ఏది ఏమైనా వంద అడుగుల రోడ్డు విస్తీర్ణ జరుగుతాదని అది ఇప్పుడు కాకపోయినా తర్వాత అయినా చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు దీనికి అందరూ సహకరించాలని కోరారు అనంతరం చైర్పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ మనకు మంచి ఎమ్మెల్యే వచ్చారని అభివృద్ధి ఎలా చేయాలన్నది పూర్తిగా వివరించారని దీని ప్రకారం కౌన్సిల్ సభ్యులు కూడా అందరూ అభివృద్ధికి సహకరించాలని కోరారు.తడి చెత్త పొడి చెత్తను సేకరించి దానిద్వారా సంపదని సృష్టించే విధంగా సచివాలయ సిబ్బంది నుంచి ఎవరినైనా ఈ విషయంలో తక్కువగా పనిచేసిన వారిని పై తగిన చర్యలు తీసుకోవాలని చైర్పర్సన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు డి ఈ వీరయ్య ఏఈ గణపతి సుబ్బారావు టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి. ప్రజా ఆరోగ్య శాఖ అధికారి పల్లా శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ రావు, మెప్మా అధికారి పద్మావతి ఎంఈఓ అరుణ్ కుమార్. మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ వెంకట నాగేశ్వరరావు, గుప్త, మున్సిపల్ కౌన్సిల్ మెంబర్లు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన : ఎమ్మెల్యే రేగం మత్యలింగం



దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

అరకు పంచాయతీ కేంద్రం వద్ద పంచాయతీరాజ్ నిధులతో రూ, 20 లక్షల రూపాయలతో, 400 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సి సి రోడ్డు నిర్మాణం మూడు బిట్లుగా నిర్మాణం జరగనుంది ఒక బిట్టు రూ, 10 లక్షలతో, ఇంకో బిట్టు రూ 5 లక్షలతో నిర్మాణం జరుగుతుందని సిసి రోడ్లు అందుబాటులోకి వస్తే గ్రామాల్లో వృధా నుంచి ఉపాసమానం పొందుతామని గ్రామ ప్రజలు అన్నారు. మంజూరు కోసం స్థానిక జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు ప్రత్యేక కృషి చేశారని అరకు ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు చటారి జానకమ్మ, ఎంపీపీ బాకా ఈశ్వరి, వైస్ ఎంపీపీ లలిత, ఎంపీటీసీ వరహాలమ్మ, స్థానిక సర్పంచ్ శారద, సర్పంచులు గుమ్మా నాగేశ్వరరావు, వైసిపి ఎగ్జిక్యూటివ్ నెంబరు లీలారాణి, సీనియర్ నాయకులు కృష్ణారావు, అశోక్, ఇంజనీరింగ్ ఏఈ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రులకు ముస్తాబవుతున్న శతకం పట్టు కనకదుర్గ ఆలయం

అనకాపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



గవరపాలెం శతకం పట్టు లో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాలు 3 తారీకు నుండి 12 తారీకు వరకు అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ తెలియజేశారు. ప్రతిరోజు అమ్మవారు ఒక్కొక్క అవతారంలో పది రోజులు భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. గత ఏడాది వలె ఈ ఏడాది కూడా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఆలయం చుట్టుపక్కల తాటాకు పందిళ్లు, ఆలయం ముస్తాబుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నవరాత్రులు అమ్మవారికి అవతారాల అలంకరణ ఉదయగిరి చంద్రశేఖర్ చే నిర్వహిస్తామని, ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుషు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజలు అభిషేకాలు జరుగుతాయని అన్నారు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ & ఎల గోవింద సత్యనారాయణ ఆర్థిక సహకారంతో మాల ధారణ చేసిన భవానీ భక్తులకు నవరాత్రి పది రోజులు అన్న సమారాధన నిర్వహించబడుతుందని, కర్రీ రమేష్ జ్ఞాపకార్థం కర్రీ సన్యాసినాయుడు ఆర్థిక సహాయంతో ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటక ఉత్సవాలు మళ్ళ జగన్నాథ కళ్యాణ మండపంలో ఘనంగా జరుగుతాయని అన్నారు. విల్లూరు నానాజీ, కర్రీ వెంకటరమణ బాబు దంపతులు ఆర్థిక సహకారంతో విద్యార్థులకు పారితోషిక కార్యక్రమం బుక్స్ బట్టలు పంపిణీ చేస్తామన్నారు. శాశ్వత చైర్మన్ కాండ్రేగుల నాయుడు, ప్రముఖ వ్యాపారవేత్త మళ్ళ జగ్గారావు దంపతులచే ముత్తైదువులకు వాయినాలు పంపిణీ, ప్రముఖ శిల్పి రమేష్ ఆర్ట్స్ (బ్రదర్స్) రూపొందించిన మహాగణపతి నవదుర్గ భారీ ఊరేగింపు దసరా రోజు జరుగుతుందని తెలిపారు. శ్రీ గౌరీ వ్యాయామశాల అధ్యక్షులు, నవదుర్గా విగ్రహదాత దాడి జైవీర్ విగ్రహాలకు ప్రత్యేక పూజ నిర్వహించారు, నేల వేషాలు డాన్స్ ప్రోగ్రాం, బుర్రకథలు, ముందు గుండు సీతారామయ్యగారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో బాణాసంచా ప్రదర్శన, తిరుమల వ్యవస్థాపకులు ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ కార్యక్రమాలు ఘనంగా జరుగుతాయని కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరహా సూరిబాబు తెలియజేశారు.

## ఇవిఎం స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం పక్కనే ఉన్న ఈవీఎం వేర్హౌస్ నందు భద్రపరిచిన ఈవీఎం మిషన్లను సోమవారం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఆమె ఆ ప్రాంతాన్ని, ఈవిఎం లను, సి.సి.టీవీల ఫుటేజ్ లను వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తో కలిసి తనిఖీ చేశారు. అదేవిధంగా భద్రతాపరమైన చర్యలు గురించి అక్కడ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్నికృష్ణ, జిల్లా ఎన్నికల విభాగం అధికారి ఆర్.వెంకటరమణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, డి.టి. ఎ.రవిబాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ స్వీకరించారు. అధికారులు అర్జీల పట్ల శ్రద్ధ వహించి పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. నిర్దిష్ట సమయంలో అర్జీలను పరిష్కరించినట్లయితే జిల్లా ముందంజ లో ఉంటుందని అన్నారు. అదే విధంగా అర్జీదారు కూడా సంతృప్తి చెందుతారని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి, డిఆర్ఓ దయానిధి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు అన్యాయం చేయొద్దు- అభివృద్ధికి వాళ్లే పునాదులు..

నక్కపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త





భూములు ఇచ్చే నిర్వాసితులకు అన్యాయం చేయవద్దని భవిష్యత్తులో జరిగే అభివృద్ధికి వాళ్లే మూలమని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు అన్నారు. నక్కపల్లి మండలం లో వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో జరుగుతున్న భూ సేకరణ సందర్భంగా పరిశ్రమలు ఏర్పాటు కొరకు, అభివృద్ధి కొరకు తమ జీవనోపాధిని, జీవితాలను త్యాగం చేస్తున్న నిర్వాసితులకు అన్యాయం చేయవద్దని కోరుతూ స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఐదు రోజుల క్రితం వెలువరించిన నిర్వాసితుల కటాఫ్ నోటీసులను లబ్ది దారులు జాబితాలను వ్యతిరేకిస్తూ నిర్వాసితులు తహాశీల్దార్ కార్యాలయం ఆందోళనకు దిగారు. 2010,2011 సంవత్సరాల కటాఫ్ తేదీలను అంగీకరించే ప్రసక్తే లేదని, పునరావాసం, పునర్నిర్మాణం, భూములు, చెట్లు, నిర్మాణాలకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించి ఎప్పటికైతే భూములు స్వాధీనం చేసుకుంటారో దానినే కటాఫ్ గా భావించి అప్పటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారిలో ఇళ్లు కోల్పోయిన వారికి ఇరవై ఐదు లక్షలు,బాధిత కుటుంబాలకు పదిహేను లక్షలు ప్యాకేజీ చెల్లించాలని వీసం అప్పలరాజులు డిమాండ్ చేశారు. గత నెల 17వ తేదీన అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం లో ను, ఇరవై మూడు నక్కపల్లి తహాశీల్దార్ కార్యాలయం లో ప్రత్యేక గ్రీవెన్స్ లో ఇచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టాన్ని, న్యాయ స్థానాలు తీర్పులను అమలు చేయకుండా నిర్వాసితులను అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అధికారులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుని నిర్వాసితులకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పరిశ్రమలు ఏర్పాటు, అభివృద్ధి ఎంత ముఖ్యమో భూములు ఇచ్చిన రైతులను, కూలీలను, మత్స్యకారులను ఆదుకోవడం కూడా అంతే ముఖ్యమని, అధికారులకు భూములు స్వాధీనం చేసుకోవాలనే దాని పై ఉన్న తపన శ్రద్ధ నిర్వాసితులను అందుకోవడం లో లేదని ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం డిప్యూటీ తహాశీల్దార్ కి వినతి పత్రం తో పాటు వ్యక్తిగత దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తళ్ళరోహిణి భార్గవ్, ఎం పిటిసి గంటా తిరుపతిరావు, అమలాపురం ఉపసర్పంచ్ గంటా నర్సింగరావు, ఎం.రాజేష్,జీ.గోవిందరావు, శ్రీను, నానాజీ, అప్పలరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ వివి.రమణను కలిసిన ఎండిఓ "దెందుకూరి"

నక్కపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



నర్సీపట్నం ఆర్డిఓ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వివి రమణ లను నక్కపల్లి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మర్యాదపూర్వ కలిసి అభినందనలు తెలిపారు. వివి రమణ గతంలో నక్కపల్లి తాసిల్దార్ గా పనిచేసిన సందర్భంలో దెందుకూరు సీతారామరాజు కలిసి పనిచేసిన అనుభవం ఉండడంతో ఒక మంచి అధికారి ఆర్డిఓ నర్సీపట్నం రావటం శుభపరిణామని సీతారామరాజు అన్నారు.

## ఎండిఓ సీతారామరాజును సత్కరించిన పంచాయతీ కార్యదర్శులు..



నక్కపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

నక్కపల్లి ఎండిఓ గా బాధ్యతలు చేపట్టిన దెందుకూరు సీతారామరాజును మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. వీరితోపాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ కలసి సీతారామరాజును అభినందించారు. కార్యదర్శులు పివిపి రాజశేఖర్ ,మజ్జి శ్రీనివాసరావు ,నర్సింగరావు, నరసింహమూర్తి ,సాయి లక్ష్మి, అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## వరద గుప్పెట్లో చిక్కుకున్న బాధితులకు జీవన భృతి నగదు చెల్లించాలి

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



ఇటీవల సంభవించిన గోదావరి వరదలకు, వరద గుప్పిట్లో చిక్కుకొని ఉపాధి కోల్పోయిన వి.ఆర్.పురం, వి.ఆర్.పురం బిసి కాలనీ గ్రామాల ప్రజలకు ప్రభుత్వం ప్రకృతి విపత్తుల జీవన భృతి పరిహారం రూ.4.800 వెంటనే చెల్లించాలని వైఎస్.ఎంపిపి ముత్యాల భవాని, వడ్డిగూడెం సర్పంచ్ సోడి నరసమ్మలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం భవాని, నర్సమ్మలు వరద బాధితుల విషయమై మాట్లాడారు. ప్రభుత్వం గోదావరి వరదలకు ఇళ్ళు నీట మునిగిన బాధితులకు రూ.10.వేల రూపాయల నష్టపరిహారం, ఉపాధి కొల్పోయినందుకు జీవన భృతి క్రింద రూ.4,800 చెల్లించిందన్నారు. అదే గోదావరి వరదలకు వరద చుట్టుముట్టి ఉపాధి కోల్పోయిన వి.ఆర్.పురం, వి.ఆర్.పురం బిసి కాలనీ గ్రామాల ప్రజలను ప్రభుత్వం వరద బాధితులుగా గుర్తించలేదని వారు విచారం వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం వరదలకు ఉపాధి కోల్పోయిన పై రెండు గ్రామాల ప్రజలకు జీవన భృతి నగదు చెల్లించి,వారిని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.



## నక్కపల్లి ఉప తాసిల్దార్‌గా అన్నాజీ రావు

నక్కపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

నక్కపల్లి మండల ఉప తాసిల్దార్ గా హెచ్ అన్నాజీ రావు బాధ్యతలు చేపట్టారు. కోటవురట్ల మండలంలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు బాధ్యతలు చేపట్టిన అన్నాజీ రావు తాసిల్దార్ అంబేద్కర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు.

## బాలలకు వరం... సత్వర చికిత్స కేంద్రం

పాడేరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయి అందులో భాగంగా జాతీయ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాలల స్వాస్థ్యకార్యక్రమం కింద జిల్లా సత్వర చికిత్స కేంద్రమునకు (డిఇఐసీ) ఏర్పాటు చేశారు. పాడేరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉన్న ఈ విభాగాల్లో 18 ఏళ్లలోపు పిల్లల ఆరోగ్య పరిస్థితులను గురించి చికిత్స అందిస్తున్నారు చిన్నారుల్లోని ఫోర్ 'డి' స్ జనన డిఫెక్ట్స్ డిసీజెస్, డిఫార్మిటీస్ డెవలప్మెంట్ డిలేస్ గమనించి వాటి ఆధారంగా వైద్య సేవలు

**అందించడం దీని ప్రత్యేకత.**

జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న వైద్య సిబ్బంది ఇంటింటికి, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలకు వెళ్తారు ఆయా చోట్ల జన్యు లోపాలు, న్యూరల్ ట్యూబ్ లోపము, డౌన్ సిండ్రోమ్, గ్రహణ మొర్రి, వంకర పాదాలు, గుండె జబ్బులు, నడుం మీద కాయలు, వినికిడి లోపం, కంటి సమస్యలు, దంత సమస్యలు గాయిటర్, ఆటిజం, అందత్వం, మానసిక వైకల్యం తదితర సమస్యలతో బాధపడుతున్న పిల్లల్ని గుర్తిస్తారు. వారిని పాడేరు కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో డైస్ కేంద్రమునకు పంపుతారు. అక్కడ నిపుణులైన వైద్యులతో పరీక్షలు చేయించి చికిత్స అందిస్తారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి ఇలాంటి లక్షణాలతో బాధపడుతున్న వారిని గుర్తిస్తారు తగిన వైద్య సేవలు అందేలా చూస్తారు.

**సిబ్బంది ఇలా..**

డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కేంద్రములో పిల్లల వైద్య నిపుణులు, మెడికల్ ఆఫీసర్, పిల్లల దంతా వైద్య నిపుణులు, ఫిజియోథెరపిస్ట్ క్లినికల్ సైకాలజిస్ట్, ఆడియాలజిస్ట్ కంస్పీచ్ థెరపీ, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్ స్పెషల్ ఎడ్యుకేటర్, సోషల్ వర్కర్, మేనేజర్ ఉంటారు. సర్వజన ఆస్పత్రిలోని కేంద్రంలో పిల్లల వైద్య నిపుణులు పోస్ట్ ఖాళీగా ఉంది దీని త్వరలో భర్తీ చేయనున్నారు.

**మరిన్ని వివరాలకు ఈ క్రిం ఫోన్ నంబర్లు కి**

08935-293913 పాడేరు డీఇఐసిసెంటర్, జీజీహెచ్ సంప్రదించాల్సిందిగా ఇంచార్జి ప్రోగ్రాం ఆఫీసర్ - ఆర్.బి.ఎస్.కె. మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సి. జమాల్ బాషా తెలియజేసారు.

## శిక్షణ పొంది విధుల్లోకి చేరిన ఎనిమిది మంది ఎఎన్ఎంలు

రాజవొమ్మంగి సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గల మూడు పి.హెచ్.సిల్లో ఏ.ఎన్. ఎం లుగా పనిచేస్తూ రెండున్నర సంవత్సరాలు పాటు స్టాఫ్ నర్సులు గా శిక్షణ పొంది తిరిగి సంబంధిత సబ్ సెంటర్ల లో ఎనిమిది మంది ఏ. ఎన్. ఎం. లుగా విధుల్లోకి చేరారని మూడు పిహెచ్.సి ల వైద్యులు డా. సుస్మ, డా.ఉష్మశ్రీ, డా.యామిని ప్రియ తెలిపారు. లాగరాయికి నాగమణి, రాజవొమ్మంగి ఎస్.పాప, ఎర్రంపాడు వీరలక్ష్మి, బడదనాంపల్లి సరస్వతి, శరభవరం సూర్యా కాంతం, చెరుకుంపాలెం కొరకూటి లక్ష్మి, అమినాబాద్ వరలక్ష్మి, చికిలింత సబ్ సెంటర్ కు కన్నయ్యమ్మ లు ఏ. ఎన్. ఎం లుగా సోమవారం మూడు పి.హెచ్.సి ల్లో వైద్యాధికారులను కలిసి అనంతరం రంపచోడవరం ఆడిషినల్ డి.యం.అండ్ హెచ్.ఓ శిరీషను కలవడానికి వెళ్లారని వైద్యులు అన్నారు..

## దోనెలపాలెంలో వైద్యశిబిరం



రాజవొమ్మంగి సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

సోమవారం దోనెలపాలెం గ్రామంలో. ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. లాగరాయి పి.హెచ్.సి వైద్యాధికారి డా.నాగార్జున 31 మంది రోగులకు వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, ఎం. ఎల్.హెచ్ పి.సుస్మ, హెల్త్ అసిస్టెంట్ రామిరెడ్డి, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు కె.వెంకటలక్ష్మి, కె.దేవి పాల్గొన్నారు.

**నేడు శరభవరం లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం**

రాజవొమ్మంగి పి.హెచ్.సి పరిదిలో గల శరభవరం గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగితుందని డా.సుస్మ, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్ తెలిపారు

## గంజాయి సాగు,రవాణాపై ఉక్కు పాదం...!

**వేరువేరు చోట్ల 961 కిలోల గంజాయి స్వాధీనం - అల్లూరిజిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఏఎస్పి ధీరజ్**

పాడేరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త






ఇక గంజాయి సాగు, రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టి, తద్వారా పూర్తి నిర్మూలనకు ప్రత్యేక పటిష్ట చర్యలు చేపట్టనున్నట్టు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు. సోమవారం ఏఎస్పి ధీరజ్ తో కలిసి సోమవారం పాడేరు పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ - జిల్లాలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల వ్యవధిలో రెండు చోట్ల 961 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ వివరించారు. ఈనెల 29న కొయ్యూరు మండలం గుడ్లపల్లి జంక్షన్ లో అప్పటి కొయ్యూరు ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా ఆటోలో తరలిస్తున్న 110కిలోల గంజాయిని, వంతల మామిడి గ్రామానికి చెందిన వంతల శివాజీ, దబ్బ గరువుకు చెందిన సేందరి సుందర్ రావు, దోమల గొందికి చెందిన కె.ప్రమీల, నేరేడు వలస కు చెందిన పాంగి పార్వతమ్మ మొదలగు నలుగురు నిందితులను అదుపులోనికి తీసుకున్నట్టు ఎస్పీ వివరించారు. అలాగే ఈ నెల 30న ప్రస్తుత ఎస్సై కె.వి నాగార్జున ఆధ్వర్యంలో కొయ్యూరు పోలీస్ స్టేషన్ దరి చీడిపాలెం జంక్షన్ వద్ద ముందస్తు సమాచారం మేరకు మాటు వేయగా, బూదరాళ్ల వైపు నుండి ఒక ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు, ఒక కారు లో, మరొక కారులో ఇద్దరు వ్యక్తులు వస్తూ, పోలీసులను చూసి ఆ వాహనాలు వదిలి పరారవగా, ఆ రెండు కార్ల డ్రైవర్లు చింతపల్లి మండలం, కోటగున్నల గ్రామానికి చెందిన పాంగి వంశీ, వేలంజివ్వికి చెందిన కొర్ర వసంతు పోలీసులకు చిక్కారు. ఆవుల వాహనాల్లో తనిఖీ చేయగా ఒక కారులో 185 ప్యాకెట్లు, మరొక కారులో 94 ప్యాకెట్లు రూపంలో 851 కిలోల గంజాయి పట్టుబడింది. ఈ రెండు సంఘటనలకు సంబంధించి నిందితుల వద్ద నుండి వద్ద నుంచి సెల్ ఫోన్లు, బైకు కార్లు,ఆటో స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ వివరించారు. అలాగే ఈ రెండు సంఘటనల్లో పట్టుబడిన నిందితులను జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం, కోర్టుకు తర లించినట్టు ఎస్పీ తెలిపారు. పరారైన నిందితుల కోసం గాలిస్తున్నట్టు ఆయన వివరించారు. గంజాయి సాగు, రవాణా లకు దూరంగా ఉండాలని, గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు.

## 2 తేదీ నుండి ఉపాధిహామీ పనుల గుర్తింపునకు గ్రామసభలు



రాజవొమ్మంగి సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

అక్టోబరు రెండో తేదీ నుండి 2025..26 సం. ఉపాధిహామీ శాఖాపరమైన పనులు గుర్తింపు గ్రామసభల్లో అనుబంధ శాఖల అధికారులు పాల్గొనాలని రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు సూచించారు.సోమవారం ఉపాధిహామీ మీటింగ్ హాలులో పంచాయితీ కార్యదర్శులు, ఉపాధిహామీ టి.ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్స్ తో సమావేశం ఏ. పిఓ సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ పనులు గుర్తింపును ప్రతీ పంచాయితీకి ప్రత్యేకాధికారి ఉంటారన్నారు. ఈగ్రామసభకు టి.ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్స్, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, సెరీకల్చర్ అసిస్టెంట్స్, సర్వేయర్లు, మహిళా సంఘ లీడర్లు హాజరు కావాలన్నారు. 78 రకాలు పనులను గుర్తించవచ్చునని అన్నారు. ముఖ్యంగా మునగ సాగు, రోడ్డు కు ఇరుప్రక్కల, పాఠశాలలు, ప్రభుత్వ భవనాలు వద్ద.మొక్కలు నాటి సంరక్షణ, చెత్త నుండి సంపద కేంద్రాలు వినియోగం వంటి కొన్ని పనులకు ప్రాధాన్యత ను ఇవ్వాలన్నారు. 19 తేదీన రెండో గ్రామసభ అనంతరం పంచాయితీ తీర్మానం చేసి పంపాలన్నారు. ప్రతీ గ్రామసభలో పంచాయితీకి ఇద్దరు వంతున మహిళా సంఘ సభ్యులను ఎంపిక చేసి విలేజ్ రిసోర్స్ పర్సన్లుగా శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఉపాధిహామీ సామాజిక తనిఖీలో వి.ఆర్.పి.లు కూడా ఉంటారని ఏ. పి.ఓ వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎం. పి.డి.ఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ. పి.ఓ సురేష్ కుమార్, పంచాయితీ కార్యదర్శులు, టి.ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

**ఉపాధి హామీ గ్రామసభలు తేదీలు ఇవే**

అక్టోబరు రెండో తేదీన గడుఓకుర్తి, కొండపల్లి, దూసరపాము, తంటికొండ, బడదనాంపల్లి, లోదొడ్డి, వాతంగి, వంచంగి, చికిలింత, లబ్బర్తి లాగరాయి, రాజవొమ్మంగి, 3 తేదీన అమినాబాద్, చెరుకుంపాలెం, 4 తేదీ న జడ్డంగి గ్రామపంచాయతీ లో మొదట విడత గ్రామసభలు ముగుస్తాయని ఏ. పి.ఓ.సురేష్ కుమార్ అన్నారు. రెండో విడత గ్రామసభల్లో 5న గడుఓకుర్తి, కొండపల్లి, 7న దూసరపాము, తంటికొండ, 8న బడదనాంపల్లి, అమినాబాద్, 9న లోదొడ్డి, వాతంగి, 10న జడ్డంగి, చేరుకుంపాలెం, 14న వంచంగి, చికిలింత, 15న లబ్బర్తి, లాగరాయి, 16న కింద్ర, కిర్రాబు, 17న శరభవరం, 18న రాజవొమ్మంగి, 19న మారేడుబాక పంచాయతీ తో రెండో విడత గ్రామసభలు పూర్తి అవుతాయని అన్నారు.

## జిల్లాస్థాయి ఆటల పోటీలకు విద్యార్థులు ఎంపిక..

నక్కపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం ఎస్. నరసాపురం ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత నెల 27, 28 తేదీలలో నియోజకవర్గ స్థాయి లో జరిగిన క్రీడలు పోటీలలో గోడిచెర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా పోటీలకు ఎంపిక కాబడినట్లు పీడీలు కే. నాగమణి ఎం. లోవకృష్ణ తెలిపారు. అండర్ 14 విభాగంలో కోకో లో కే. సత్యవాణి, కే త్రిపుర, పి. సిద్దు, ఎస్ వరదుర్గ, కబడ్డీ లో ఏ సత్య సాయి నాగేంద్ర, జె భవ్యశ్రీ, కే దివ్య సంపూర్ణ, బ్యాడ్మింటన్ లో ఏ. సత్య సాయి, నాగేంద్ర, పి ఎల్ డి చరణ్, లాంగ్ జంప్ లో జీ. రామలక్ష్మి, అండర్ 17 విభాగంలో కబడ్డీలో పి. కిషోర్,కోకోలో పి. హేమంత్, సంతోష్,ఏ. నిఖిల్ సాయి సుధా, ఎం. రవితేజ, కే ప్రైజీ గ్రేస్,చెస్లో సిద్దు అభిలాష్, జావలిన్ త్రో లో కే. భాస్కర్, డిస్కస్ త్రోలో సిహెచ్. లోకేష్ 800 మీటర్స్ రన్ లో ప్రేజిగ్రేస్ ఎంపిక కాబడినారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. అప్పారావు తో పాటు ఉపాధ్యాయ అభినందించారు .

## పారిశుద్ధ్యం ప్రతి ఒక్కరీ బాధ్యత

**శ్రమదానంతో బాగు చేసుకుందాం : - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**



పాడేరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

ఈ నెల 14 నుండి సెప్టెంబర్ ఒకటి వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా చివరి రోజైన మంగళవారం అన్ని కార్యాలయాలు, విద్యాసంస్థలు, వసతి గృహాలు, బస్ డిపోలు, ప్రధాన రహదారులు, హైవేలు, పరిసరాలు, ఖాళీ స్థలాలు, త్రాగు నీటి వనరులు, పర్యాటక ప్రదేశాలు, మతపరమైన స్థలాలు, ప్రజా మరుగుదొడ్లు, తదితరాలను శ్రమదానంతో బాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో సూచించారు. పారిశుధ్య నిర్వహణకు ప్రతి ఒక్కరూ భాద్యత వహించాలని, శ్రమదానంకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పాటశాలలు, కళాశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు వారి వారి గదులను వసతి గృహాల గదులను శుభ్రపరచాలని, డిస్ ఇన్ఫెక్షన్ చేయాలని, సూచించారు. ప్రతి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రతి ఉద్యోగి, అధికారి శ్రమదానంలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు.

## నేడు 6,357 మంది పించనుదారులకు సొమ్ములు పంపిణీ

రాజవొమ్మంగి సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

మండలంలో గల 19 పంచాయితీలకు చెందిన 6357 మంది పించను దారులకు రూ.2 కోట్ల 62 లక్షల 28 వేలు సొమ్ములను 105 మంది సచివాలయ ఉద్యోగులు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు.

**నేడు అన్ని పంచాయితీల్లో శ్రమదానం**

మంగళవారం మండలంలో గల అన్ని పంచాయితీలు, మండల కేంద్రంల్లో శ్రమదానం కార్యాక్రమాన్ని చేయడం జరుగుతుందని ఎంపీడీఓ తెలిపారు. అక్టోబరు రెండో తేదీన గాంధీ జయంతి సందర్భంగా చట్ట గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు అన్నారు.

## కొయ్యూరు నూతన ఎస్ఐగా కె.వి.నాగార్జున



కొయ్యూరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

కొయ్యూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా కె.వి నాగార్జున ఆదివారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఇక్కడ ఎస్ఐ గా పని చేస్తున్న రామకృష్ణ అల్లూరు జిల్లా ఎస్పీ ఆఫీసుకు బదిలీపై వెళ్లగా, అల్లూరిజిల్లా దేవీపట్నం ఎస్ఐగా ఇంతవరకు పనిచేసిన కెవి నాగార్జున కొయ్యూరు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. కాగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే 851 కిలోల గంజాయిని, ఇద్దరు నిందితులను స్థానిక సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నాగర్జున మాట్లాడుతూ - సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని, గంజాయి, నాటుసారాలతో పాటు జూదాలను నియంత్రస్తానని తెలిపారు.

## జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిగా డాక్టర్ పి.రోహిణి

పాడేరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన నైపుణ్య అభివృద్ధి అధికారి గా డా. పి. రోహిణి నియమితులయ్యారు, సోమవారం నాడు ఉద్యోగులందరూ మర్యాదపూర్వకంగా దుస్సాలువతో సత్కరించి ఆహ్వానం పలకడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అల్లూరి జిల్లా రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సిబ్బంది పాల్గొన్నారు.

## సాక్ష్యం అంగన్వాడీ కేంద్రం ప్రారంభం



నక్కపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

మండలంలోని కాగిత గ్రామంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన సక్షము అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ పోతంశెట్టి రాజేష్, ఎంపిటిసి సభ్యులు ఆకేటి గోవిందరావులు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. సూపర్వైజర్ సత్యవతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని ఈ కేంద్రంలో పోషకాహార విలువలు గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండడం ఎటువంటి ఆహారం తీసుకోవాలనే దానిపైన ప్రతిరోజు తెలియజేయడం జరుగుతుందని, ప్రధానంగా ఎల్ఈడీ ల ద్వారా వివరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త, గ్రామ పెద్దలు, స్కూలు కమిటీ చైర్మన్, తల్లులు కమిటీలు పాల్గొన్నారు.

## జడ్డంగి పెట్రోల్ బంకు స్థలాన్ని హైవే కన్సల్టెంట్ సర్వే

రాజవొమ్మంగి సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామశివారున జాతీయ రహదారి ప్రక్కన జి.సి.సి పెట్రోల్ బంకు నిర్మాణానికి జి.సి.సి వారు రెవిన్యూ అధికారులు నుండి స్థలం కొనుగోలు చేసి సిద్ధంగా ఉన్నట్లు మేనేజర్ అన్నారు. అన్ని శాఖల. అధికారులు పరిశీలన చేసి అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రాంతాన్ని హై వే కన్సల్టెంట్ వారు సర్వే చేశారు. బంకు నిర్మాణం చేసే స్థలం కంటే జాతీయ రహదారి ఎత్తుగా ఉండటంతో అదే స్థాయిలో మట్టి తో రోడ్లు ఎత్తుకు సరి చేయాలని సూచించారని కన్సల్టెంట్స్ వారు అన్నారని మేనేజర్ విజయలక్ష్మి వెల్లడించారు. బంకు చుట్టూ ప్రహరీగోడ నిర్మాణం చేయాల్సి ఉంటుందని కన్సల్టెంట్ వారు అన్నట్లు మేనేజర్ వెల్లడించారు.. ఈకార్యక్రమంలో మేనేజర్ విజయలక్ష్మి, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బిసి వసతి గృహాల్లో మరుగుదొడ్లకు తలుపులు లేక ఇబ్బందులు



రాజవొమ్మంగి సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల కేంద్రంలో గల బి.సి బాలికలు, బాలురు వసతి గృహాల్లో మరుగుదొడ్లకు తలుపులు లేని పరిస్థితి ఏర్పడింది. బాలురు వసతి గృహ భవనం కూడా క్షీణదశ చేరుకొంది. ఈ విషయంపై అల్లూరిజిల్లా ఇన్ ఛార్జ్ బి.సి సంక్షేమాధికారి నరసింహారావును ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా ఇప్పటికే జిల్లాలో గల చింతపల్లి, కొయ్యూరు , రాజవొమ్మంగి బాలురు, బాలికలు, కళాశాల వసతి గృహాలు, రంపచోడవరం, చింతూరు, వి.ఆర్.పురం లోగల బి.సి వసతి గృహాల పరిస్థితులుపై రిపేర్లు కు ఎస్టిమేషన్లు వేసి ప్రతిపాదనలను పంపామన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 ఫిర్యాదులు

అనకాపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా అదనపు ఎస్పీలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 40 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు ఎస్పీలు నేరుగా ఫిర్యాదు దారులు నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

## సాక్ష్యం అంగన్వాడీతో ఎంతో ప్రయోజనం : సిడిపిఓ నీలిమ



దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

అంగన్వాడి కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సాక్ష్యం అంగన్వాడి కేంద్రాలను చిన్నారులు, బాలింతలు, గర్భవతులు సద్వినియోగంపరచుకోవాలని సిడిపిఓ నీలిమ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం దుంబ్రిగూడ, నేరేడువలస, పలు అంగన్వాడి కేంద్రంలో ఎంపీటీసీ గీత, సిడిపిఓ నీలిమ చేతుల మీదుగా కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు సంవత్సరాల వయసులోపు బాలులు, గర్భవతులు, కిషోర్ బాలికల కొరకు సమగ్ర పోషణ పరిరక్షణ కేంద్రం బాలియా రంభ దశ సంరక్షణ మరియు విద్య, పోషణ వాటిక, ఎల్ఈడి దృశ్య శ్రవణ టీవీ, మంచినీటి శుద్ధికరణ మిషన్, పిల్లల శారీరక మానసిక మరియు భావనాత్మక అభివృద్ధి అవసరమైన వాటి ద్వారా అవగాహన పరుస్తున్నామని సామీ అన్నారు. మండలంలో సాగర, నేరేడువలస, లైగండ, దుంబ్రిగుడ, గేదెల బంధ, సరాయి, గోరాపూర్, పరిడి, కురిడి, మజ్జిపుట్టు, అడప వలస అంగన్వాడి కేంద్రాల్లో ఎల్ఈడి టీవీలను అందజేస్తామన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 ఈవెంట్లలో విజేతలైన ఉత్తమ విద్యార్థులకు బహుమతులు : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో అన్ని పాఠశాలలు, కాలేజీల్లో స్వర్ణ ఆంధ్ర 2047 అనే అంశం పైన ప్రసంగాలు, చర్చలు, వ్యాస రచన లు నిర్వహించబడ్డాయి. ఉత్తమ ప్రదర్శన ఇచ్చి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో ఉన్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మెమోంటోలను అందజేశారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. ఎల్లప్పుడూ తల్లిదండ్రులను గౌరవించాలని, క్రమశిక్షణతో ఉండాలని అన్నారు. పెద్దగా కలలు కని వాటికి అనుగుణంగా ఆచరించేవారు ఉన్నత స్థానానికి చేరుకుంటారని, కాబట్టి విద్యార్థులు పెద్ద కలలు కంటూ తమ లక్ష్యం దిశగా అడుగులు వేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

## ఆస్పత్రి నుంచి విద్యార్థి కొర్రా సురేష్ పరార్..!

### అందిస్తున్నా 'ఇంగ్లీషు'వైద్యం... 'మూఢనమ్మకం' కోరుతోంది 'నాటు'వైద్యం



కొయ్యూరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

స్వగ్రామానికి వెళ్లి అనారోగ్యానికి గురై విశాఖపట్నం కెజిహెచ్ లో గత నాలుగు రోజులుగా చికిత్స పొందుతున్న చింతపల్లి మండలం కొడసింగి గ్రామానికి చెందిన కొర్రా సురేష్ సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కేజీహెచ్ నుంచి అనధికారకంగా స్వగ్రామానికి వెళ్లిపోయాడు. డౌనూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి కొర్రా సురేష్ అస్వస్థ గురయ్యాడని తెలుసుకున్న సహాయ గిరిజన సంక్షేమ అధికారి క్రాంతి కుమార్, ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్ పట్టుపట్టి విశాఖపట్నం కెజిహెచ్ లో ఈనెల 25వ తారీఖున చేర్పించారు . గత నాలుగు రోజులుగా కేజీహెచ్ లోని భావనగర్ వార్డులో వైద్య సేవలు పొందుతున్నాడని సహాయ గిరిజన సంక్షేమ అధికారి క్రాంతి కుమార్ తెలిపారు .విద్యార్థి స్వల్పంగా కోలుకున్నాడని మరో నాలుగు రోజుల్లో ఆసుపత్రి నుంచి డిస్చార్జ్ చేస్తారని చెప్పారు. విద్యార్థి తండ్రి రాముడు, హెచ్డబ్ల్యూవో కె.హరిదేవ్ విద్యార్థికి సహాయంగా ఆసుపత్రిలోనే ఉంటున్నారని అన్నారు. మధ్యాహ్నం 12 గంటలకి హరిదేవ్ రిపోర్ట్ తీసుకోవడానికి ల్యాబ్ కువెళ్ళిన సమయంలో తల్లిదండ్రులు విద్యార్థులు తీసుకొని స్వగ్రామానికి వెళ్లిపోయారని అన్నారు. నాటు వైద్యం చేయించడానికి స్వగ్రామానికి వెళ్లి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. విద్యార్థికి ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని? అధికారులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం అర్ధరాత్రి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ ఆదేశాల మేరకు, ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఎంతో వ్యయ ప్రయాసలు పడి గిరిజన విద్యార్థి కొర్ర సురేష్ ను ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించారు. వైద్య సేవలు పొందకుండా తిరిగి స్వగ్రామానికి వెళ్ళిపోయారని ఏటిడబ్ల్యూఓ, హెచ్డబ్ల్యూఓ, హెచ్ఎం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రం ప్రారంభం..

నక్కపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



మండలంలోని ఉద్దండపురం -1 అంగన్వాడి కేంద్రం ప్రభుత్వం పేరు మార్పు చేయడంతో ఆ సెంటర్ ను సక్షం అంగన్వాడి కేంద్రం గా సోమవారం ప్రారంభించారు. ఉద్దండపురం అంగన్వాడి కేంద్రం లో జరిగిన సమావేశం లో గ్రామ పెద్దలు, నాయకులు, అంగన్వాడి పిల్లలు తల్లులుకు సమక్షం లో పొడగట్ల అశ్విని ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రం లక్ష్యాలను పోషకాహార విలువలను తెలియజేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు టిడిపి పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరమణ, మాజీ సర్పంచ్ పోడగట్ల రమణ, మాజీ ఉప సర్పంచ్ బొల్లం రమణ ,జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్, జనసేన పార్టీ అధ్యక్షుడు హరికృష్ణ, జనసేన సీనియర్ నాయకులు బోడ్డా రాజు, టిడిపి సీనియర్ నాయకులు తుమ్మల లక్ష్మణరావు, టిడిపి ఉపాధ్యక్షుడు కొంతం వీరబాబు, హైస్కూల్ ఛైర్మెన్ వెలగా శ్రీను, జనసేన కార్యదర్శి గణసాల శివ ,ఐటిడిపి ఇన్చార్జ్ పో దకట్ల వీరబాబు, నాయకులు దొరబాబు,రాము, సాయి,కుమార్, బాబురావు, శ్రీను , అప్పారావు పాల్గొన్నారు.

## అర్జీలు సత్వరమే పరిష్కారం : తాసిల్దార్ "అంబేద్కర్"



నక్కపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని తాసిల్దార్ అంబేద్కర్ తెలిపారు. సోమవారం స్పందన కార్యక్రమం అర్జీలను శాఖల వారీగా పరిష్కరించే దిశలో భాగంగా మండల స్థాయిలో ఉన్న వీఆర్వోలు సంబంధిత అధికారులతో చర్చించారు. ఆలస్యం కావడానికి వీల్లేదని పూర్తిస్థాయిలో పరిశీలించి న్యాయం చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. డిటి అన్నాజీ రావు, ఆర్ ఐ కన్నబాబు, వీఆర్వోలు కామరాజు, రాంబాబు, రాజబాబు, రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఆదాయం

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయంతో ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని సెంటర్ ఫర్ పీపుల్స్ పారెస్ట్రీ సంస్థ ప్రొగ్రాం అధికారిణి నాగమణి అన్నారు. మండలంలోని గుంటగన్నెల పంచాయతీ కేంద్రంలో ఆదివాసీ జీవనోపాధి, సుస్థిర వ్యవసాయం పద్ధతులపై గిరిజన రైతులకు సెంటర్ ఫర్ పీపుల్స్ పారెస్ట్రీ సంస్థ శిక్షణను ఇచ్చారు. ఒకే పంట, వాణిజ్య పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంతో పెట్టుబడి ఖర్చు చేసిన ఆహార భద్రత లేకుండా పోతుందన్నారు. కూరగాయలు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, చిరుధాన్యాల పంట సాగుకు ఊతమిచ్చుకోవాలన్నారు. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయం. అడవి ఆధారిత ఫలాశయంతోపాటు పోడు వ్యవసాయంతో ఆహార పంటలను పండిస్తే ఆదాయం పెంపుకు దోహదపడుతుందని ఆమె సూచించారు. ఆ సంస్థ సమన్వయకర్త గాసినాయుడు, ప్రతినిధులు రమణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి ఐదేళ్ల కారాగార శిక్ష

అనకాపల్లి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

బాలికపై ల్కెంగిక దాడికి పాల్పిడిన కేసులో నిందితుడికి 5 సం., కారాగార శిక్ష, 17,000/- జరిమానా విధిస్తూ విశాఖపట్నం, పోక్సో కోర్టు తీర్పు నిచ్చారని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. అనకాపల్లి జిల్లా, మునగపాక మండలం, నాగవరానికి చెందిన కిరాణా దుకాణం నడుపుతున్న వ్యక్తికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. ఫిబ్రవరి 10, 2019న 3వ తరగతి చదువుతున్న కుమార్తెను నిందితుడు బండారు రమణ అనే లారీ క్లీనర్ మాయమాటలు చెప్పి ఇంటి డాబాపైకి తీసుకుని వెళ్లి మైనర్ బాలికపై ల్కెంగిక దాడికి పాల్పడ్డాడన్నది అభియోగం. నిత్యం తమ దుకాణానికి వస్తూ పిల్లలతో చనువుగా ఉంటున్న వ్యక్తి ఈ దారుణానికి ఒడిగట్టడంతో బాధిత కుటుంబం పోలీసుల్ని ఆశ్రయించగా, పోక్సో కేసు నమోదు చేసారు. నేరం రుజువు కావడంతో నిందితుడు బండారు రమణకు 5 సం.,లు కారాగార శిక్షతో పాటు రూ.17,000/- జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.ఆనందిని సోమవారం తీర్పు ఇచ్చారు. బాధిత కుటుంబానికి ఆ సొమ్ము చెల్లించాలని ఆదేశించారు.

## రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు డి. పి.ఎన్ విద్యార్థులు

కశింకోట సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



పాడేరు సి.ఎ.హేచ్. ఆశ్రమ పాఠశాల లో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కుస్తీ పోటీలలో కశింకోట డి. పి. ఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చె%శీ%దిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక ఐయినటల్లు పాఠశాల ప్రాధనోపాధ్యాయులు ఆచంట రవి తెలిపారు. అండర్ 17బాలుర గ్రీకో- రోమన్ విభాగంలో బి. రోహిత్, కె . అఖిల్ స్వర్ణ పతకములు, జె రాంచరణ్, సయ్యద్ అబ్దుల్ అజీజ్ షా ఖాదరి రజిత పతకములు సాధించారు. స్వర్ణ పతకములు సాధించిన ఇద్దరు విద్యార్థులు త్వరలో విజవాడ లో జరుగు రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో పాలుగుంటారని పాఠశాల వ్యామామ ఉపాధ్యాయులు వేదుల.ప్రభాకర్ తెలిపారు. ఈ విద్యార్థులను పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ నక్కా నాగమణి, ఉపాధ్యాయులు ఎన్. జె. వి. ప్రసాద్, శ్రీమతి సూర్య ప్రభ, వరలక్ష్మి పి.ఎమ్. అప్పారావు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి



మోతుగూడెం, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

ఏపీ జెన్కో సీలేరు కాంప్లెక్స్ లోని కాంట్రాక్ట్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలంటూ మోతుగూడెం లో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం వరకు కార్మోకులు ర్యాలీ నిర్వహించారు. చీఫ్ ఇంజనీర్ కు వాసుదేవరావుకు వినతి పత్రం అందించారు. విద్యుత్ సంస్థలో పనిచేసే ప్రతి కార్మికులను పర్మినెంట్ చేయాలని 2022 పిఆర్సి ప్రకారం వేతనాలు ఏరియర్స్ ఇవ్వాలని17 మంది కాంట్రాక్ట్ కార్మికులను పీస్ రేట్ నుండి మ్యాన్ పవర్ గా మార్చాలని, కార్మికులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఏపీ జెన్కో ఆసుపత్రిలో కార్మికులకు వైద్య సహాయం అందించాలని తెలుపుతూ చీఫ్ ఇంజనీర్ కి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో రత్నాకర్ చింత రాంబాబు బి.వి.రమణ సీలేరు సుభాని కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు

## హిందూ పవిత్ర దేవాలయాల నిర్వహణను హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించాలి: విశ్వ హిందూ పరిషత్ డిమాండ్:

పాడేరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



హిందూ పవిత్ర దేవాలయాల నిర్వహణను ప్రభుత్వ నియంత్రణ నుండి హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించాలని కోరుతూ తిరుపతి లడ్డూ ప్రసాదం వ్యవహారంవిశ్వ హిందూ పరిషత్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ముందుగా పాడేరు అంబేద్కర్ జంక్షన్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యా లయం వరకూ నిరసన ర్యాలీ చేసారు.అనంతరం అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ కు విహెచ్ పీ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కూడా రామకృష్ణ పరమహంస, వై హెచ్ పి ప్రాంత అధికారి ఎస్. కాళహస్తి, జిల్లా కో ఆర్డినేటర్ ఈరే మల్లిబాబు, జిల్లా ధర్మ ప్రచారకులు రీమెల అప్పలరాజు, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు 11 మండలాల నుంచి సుమారు 265 మంది పాల్గొన్నారు

## వైద్యఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ - అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి: జిల్లా జాయింట్ కలెక్టర్కి వినతిపత్రం అందజేత



పాడేరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేస్తున్న వైద్యాధిక శాఖలోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ప్రాతిపదికన మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ ( మేల్ ం ఫిమేల్) రెండవ ఎ ఎన్ ఎం లు మరియు స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎం. ఎన్. ఓ , ఎఫ్. ఎన్. ఓ, అటెండర్స్ , అంబులెన్స్ డ్రైవర్, సుమారుగా 348 మంది విధులు నిర్వహిస్తున్నామని. గత ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి జి ఓ ఎం ఎస్ నంబర్ .167 ప్రకారం సమాన పనికి సమాన వేతనం, 100% గ్రాఫ్ శాలరీ ఇచ్చుటకు గాను తేది 14.09.2023 జీవో జారీ చేయడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం కూడా 100% గ్రాస్ సాలరీ కు అర్హులైన కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది యొక్క వివరాలు పంపించాలని తేదీ 9 .7. 2024న ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారనీ ఆ వివరాలు పంపించినప్పటికీ నేటి వరకు 100% గ్రాసెలరీ అమలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందనీ కావున అల్లూరి సీతారామరాజు గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బంది కి 100% గ్రాఫ్ శాలరీ అమలు చేసేలాగా చర్యలు తీసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించేలాగా ప్రభుత్వానికి నివేదిక పంపించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ నీ యూనియన్ నాయకకులు కోరారు.ఈ కార్య క్రమంలో సప్పి బాలయ్య. కంబిడి లక్ష్మణరావు. కె.మమ్ముట్టి, సంతోషి, క్రిష్ణ వేణి స్టాఫ్ నర్స్ 11 మండలాల నుండి స్టాఫ్ నర్స్ లు, లాబ్ టెక్నీషియన్ లు ఎం ఎన్ ఓ , ఎఫ్ఎన్ఓ లు, పార్మాసిస్ట్ లు, అటెండర్స్ పాల్గొన్నారు.

## కసింకోట తాహసిల్దార్గా అడబాల శ్రీనివాసరావు



కశింకోట సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

కసింకోట తాహసిల్దారు గా అడబాల శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. తాహసిల్దారులు బదిలీలలో భాగంగా విశాఖపట్నం కలెక్టర్ ఆఫీస్ నుండి కసింకోట తాహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు ఇకడ పనిచేస్తున్న జి సత్యనారాయణ పాయకరావుపేట తాహసిల్దార్ గా బదిలీ అయ్యారు. నూతనంగా జాయిన్ అయినా తాహసిల్దార్కు రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ నాయుడు, పి. రమేష్, జి భాస్కరరావు, పాల్గొన్నారు

## 13 మంది నిర్వాసితులకు ఇళ్లపట్టాలివ్వండి



దేవీపట్నం, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం చిన్న రమణయ్యపేట పంచాయతీ చిన్న రమణయ్యపేట గ్రామానికి చెందిన నిర్వాసితులు తోట రమణ మాన్యం పని మోహన్ సుమారు 13 మంది నిర్వాసితులు ఇప్పటిదాకా చిన్న రమణయ్యపేట నిర్వాసితులకు ఇంటి పట్టాలు ఇవ్వలేదని గ్రామ సమస్యలను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పెషల్ కలెక్టర్ సరళ దేవిని కలసి సమస్యలను వివరించారు ఈ కార్యక్రమంలో చిన్న రమణయ్యపేట గ్రామ నిర్వాసితులు పాల్గొన్నారు

## స్వర్ణాంధ్ర విజన్ 2047పై అవగాహన సదస్సు-స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ

చింతూరు, సెప్టెంబర్, 30 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర విజన్ 2047 స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ అనే అంశంపై అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.కె.రత్న మాణిక్యం తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న ఆర్థికపరమైన కార్యకలాపాలు 2047 నాటికి మరింత అభివృద్ధి సాధించాలని,రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని చదువుకునే విద్యార్థులు వృత్తి నైపుణ్య విషయాలు బాగుగా నేర్చుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ నేటి ఆర్థిక అభివృద్ధికి భౌతికంగా ప్రకృతి పరమైన అడ్డంకులు వస్తాయని వాటిని ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు ప్రజలు కలిగి ఉండాలన్నారు.ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి జి. వెంకట్రావు మాట్లాడుతూ 2047 నాటికి ఈ రాష్ట్ర ఆర్థిక సరళీకరణలో అనేక మార్పులు వస్తాయని ప్రజలు ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి సిద్ధంగా ఉన్నట్లయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలో అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వరిలో సుడి దోమ నివారణకు తూటికాడ కషాయం ఉపయోగకరం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



వరి పంటకు వచ్చే సుడి దోమ నివారణకు తూటికాడ కషాయాన్ని పిచికారీ చేయడం వలన ఉపయోగకరమని యం.సి ఆర్.పి.కోసూరి అప్పలరాజు తెలిపారు. సోమవారం వాతంగి గ్రామంలో తూటికాడ కషాయాన్ని రైతులకు తయారు చేసి చూపించారు. కషాయం తయారు చేసే విధానంలో 10 కేజీలు తూటికాడ ఆకులు, 15 లీటర్లు ఆవు మూత్రంతో కలిపి ఉడికించాలన్నారు. కషాయం తయారయిన తరువాత దానిని 100 లీటర్లు నీటిలో కలిపి వరి పైరు మొదలు వరకూ కషాయం దిగేలా పిచికారి చేయాలన్నారు. ఈ కషాయాన్ని రైతులు అందరూ తయారు చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎం.సి.ఆర్.పి. కె.అప్పలరాజు, ఐసిఆర్పిలు లోవరేడ్డి సత్యనారాయణ , వి. ఓ.ఏ లోసుల చంటిబాబు, రైతులు కె రాజారావు కె ముసలి పాల్గొన్నారు.

## ఎలమంచిలి నుండి బడి బస్సులు అదనంగా నడపాలి... ఎస్ఎఫ్ఐ.



ఎలమంచిలి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

పట్టణము నుండి ప్రాంతానికి పాయకరావుపేట వెళ్లి మార్గమునకు అదనంగా రెండు బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎలమంచిలి మండల తహసిల్దార్ వినతిపత్రం సమర్పించిన ఎస్ఎఫ్ఐ ఎలమంచిలి మండల కార్యదర్శి ఏ మణికంత. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కే మణికంత మాట్లాడుతూ ఎలమంచిలి పట్నం నుండి సుధీర్ ప్రాంతాల నుండి విద్య అభ్యసించి కొరకు చాలామంది విద్యార్థులు వస్తున్నారని వారికి బస్సు సౌకర్యం మాత్రం అంతంత మాత్రమేనని దీని రోడ్డు మార్గం నుండి అయితే అధిక మొత్తంలో విద్యార్థులు వస్తున్న ఒక ఒక్క బడి బస్సు కూడా లేదని ఆ రోడ్డుకి ప్రత్యేక భజన బస్సు ఏర్పాటు చేయాలని పాయకరావుపేట నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు వస్తున్న బడి బస్సు ఒకటి మాత్రమే తెలిపారు. అదనంగా బడి బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎస్ఐ సంతోష్ కుమార్ను కలిసిన సిపిఎం నాయకులు

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



వి.ఆర్.పురం ఎస్ఐ గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఎం.సంతోష్ కుమార్ ను సోమవారం సిపిఎం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్ఐ కి పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి సత్కరించారు. ఈ సంధర్భంగా ఎస్ఐ నాయకులను పరిచయం చేసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే,తన దృష్టికి తీసుకొనిరావాలని ఎస్ఐ ఈ సిపిఎం నాయకులను కోరారు. ఎస్ఐని కలిసిన వారిలో శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సిపిఎం మండల కార్యాదర్శి సోయం.చినబాబు, మండల నాయకులు పంకు.సత్తిబాబు,కారం.సుందరరామయ్య, కమ్మచ్చిచ్చు.సత్యనారాయణ, సోడి.మల్లయ్య, చీరపు తాతబాబు తదితరులు ఉన్నారు.

## వైకాపాను వీడిన వారికి గిడ్డి ఈశ్వరి గతే పడుతుంది

### ప్రలోభాలతో రాజకీయ వినాశనం తప్పదు :వైకాపా నేతలు



గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

ప్రలోభాలకు గురై కూటమిలో చేరిన ఎంపీపీ ఎంపీటీసీలకు రాజకీయ వినాశనం ఖాయమని నమ్మి ఓట్లేసిన ప్రజలకు మోసగించడం ఆత్మసాక్షిని అమ్ముకున్నట్లేనని జీకేవీది వైకాపా నేతలు అన్నారు. ప్రలోభాలకు గురై పార్టీలు మారినంత మాత్రాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒరిగేదేమీ లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వేరే పార్టీల తీర్థం పుచ్చుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. వైకాపా పార్టీలో గెలిచి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న గిడ్డి ఈశ్వరి పరిస్థితి ప్రస్తుతం అందరికీ తెలుసని ఓట్లేసి కూటమిలో చేరిన వారికి ఇదే గతి పడుతుందన్నారు. గెలిపించిన ప్రజలకు సమాధానం చెప్పలేక దాక్కొని తిరగాల్సిన పరిస్థితులు పార్టీ మారిన వారికి ఎదురవుతుందన్నారు. గెలుపోటములను సహజంగా స్వీకరించాలని అధికారంలో ఉన్న పార్టీ ప్రలోభాలకు లొంగిపోవడం మరణంతో సమానమన్నారు.రాజకీయ అనుభవాలు లేకపోయినప్పటికీ ఉత్తమ పదవులు ఇచ్చినా ఘనత వైకాపాదేనని భవిష్యత్తు శూన్యం కాక తప్పదన్నారు. రాజీనామాలు చేస్తేనే కూటమిలో చేర్చుకుంటామన్న నాయకులు మాటలు మంటగలసిపోయాయ ఉత్తుత్తి వాగ్దానాలతో ప్రజలకు మోసం చేయడం తెలుగుదేశం పార్టీకి తగునా అంటూ ప్రశ్నించారు. టిడిపి తీర్థం పుచ్చుకున్న నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రాజీనామా చేసి వెళ్లాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందా అని తెలిసిన కూటమి ప్రభుత్వానికి అమ్ముడుపోయారని విమర్శించారు.ఓటు వేసి గెలిపించిన ప్రజలకు సమాధానం చెప్పక తప్పదని వైకాపా పార్టీలో నమ్ముకున్న వారికి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, అల్లూరి జిల్లా వైకాపా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్,సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్,పిఎసిఎస్ చైర్మన్ అరుణ్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకిపాటి రామారావు,కో ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, ఎంపీటీసీ సత్యనారాయణ, వైస్ సర్పంచ్ రాంబాబు, జిల్లా కార్యదర్శి మజీద్, బాబి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం హామీని తక్షణమే అమలు చేయాలి

### కలక్టరేట్ వద్ద వాలంటీర్లు ధర్నా..ఆందోళన: జెసి కి వాలంటీర్లు సంఘం ప్రతినిధులు వినతి

పాడేరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం వాలంటీర్లు సమస్యను తక్షణమే పరిష్కరించాలని .ఎన్నికల్లో ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆలూరి జిల్లా కేంద్రం పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయం నుంచి భారీ శాంతియుత నిరసన ర్యాలీ ఏపీ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్ము సురేష్ బాబు,అల్లూరి జిల్లా అధ్యక్షుడు కొమ్ము రాంబాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లారు.కార్యాలయం ప్రధాన గేటు వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్లకు పదివేలు పెంచుతూ కొనసాగిస్తానని చెప్పడం జరిగిందని తక్షణమే వారిని విధుల్లోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని, రాష్ట్ర వ్యాప్తంగా 2.60 లక్షలమంది వాలంటీర్లు రోడ్డున పడ్డారని, ప్రభుత్వం వారిపై నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు ఉందొచ్చని ఎన్నికల ముందు ఒక పార్టీకి పని చేస్తూ వేరే పార్టీకి వెళ్లడం సహజం అని, వెళ్ళినప్పుడు లేని భేదం 5000 జీతానికి సమాజసేవక అంకితమైన వారిపై చూపించడం భావ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు, జి. మాడుగుల మండల అధ్యక్షులు మత్యారాస కూర్మాన్ రాజు,పాడేరు మండల అధ్యక్షులు గబ్బాడి మహేష్,ముంచంగిపుట్టు మండల అధ్యక్షులు గొల్లోరి దేవా,చింతపల్లి మండల అధ్యక్షులు వేములపూడి పరమేశ్వర రావు, జీకేవీధి మండలం గిరి,కొయ్యూరు మండల అధ్యక్షులు మేడ వెంకట్,హుకుంపేట మండల కార్యదర్శి బర్లు కొండబాబు అరుకు మండల అధ్యక్షులు జానీ, డుంబ్రిగుడ ప్రసాద్, అనంతగిరి మండల అధ్యక్షులు విశ్వనాధం, పెదబయలు మండల అధ్యక్షులు శశిధర్, జిల్లా లో చెందిన వాలంటీర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ధర్నా అనంతరం జే సి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

## సభ్యత్వ నమోదు అక్టోబర్15 నాటికి పూర్తి చేయాలి

### బిజెపి మండలాధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు



కొయ్యూరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

బిజెపి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, అక్టోబర్ 15 కల్లా పూర్తి చేయాలని బిజెపి మండలాధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు కోరారు. మండల కేంద్రంలో పలువురు బిజెపి నేతలు కార్యకర్తలు అభిమానులతో సమావేశమైన పార్టీ సభ్యత్వ నమోదు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ద్వారా సభ్యత్వ నమోదును పెంచాలని ఆయన కోరారు. వచ్చేనెల 15 తారీఖు లోపు ఆన్ లైన్ - ఆఫ్ లైన్ లో బిజెపి సభ్యత్వాలు విధిగా చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు సంపరి శివ కుమార్, గాలి దేమూడు, నెల్లి సత్తిబాబు, శరభయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించండి : జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్





రంపచోడవరం సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కెరీర్ గార్డెన్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఏజెన్సీలోని పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్ కోర్సులపై అవగాహన కల్పించాలని చెప్పారు. స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఏ టి డబ్ల్యూ వోలకు , మండలానికి ముగ్గురు చొప్పున ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు సోమవారం మార్గదర్శి కెరీర్ గైడెన్స్ పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గదర్శి ప్రోగ్రాం లో ముందుగా మాస్టర్ ట్రైలర్లు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. మాస్టర్ ట్రైనర్లు మండలాల్లోని ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్ పై శిక్షణ అందించి వారి ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. నే జిల్లాలోని 22 మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పదో తరగతి పాసైన యువతి యువకులకు . మార్గదర్శి ప్రోగ్రాం ద్వారా అగ్రికల్చరల్, డిప్లమా టెక్నికల్ కోర్సులు అయినటువంటి ఇంజనీరింగ్, ఫ్యాషన్ టెక్నాలజీ , డిజైనింగ్, ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్, ఇంటీరియర్ డిజైనింగ్, నేషనల్ డిఫెన్స్ అకాడమీ, పైలట్, సైంటిస్ట్, డాక్టర్, న్యూట్రినిస్ట్ డైటి ఫేషియన్, ఫార్మసిస్ట్, పారామెడికల్ కోర్సులు, ఫిజియోథెరపిస్ట్, నర్సింగ్, అగ్రికల్చర్, చార్టెడ్ అకౌంట్స్, కంపెనీ సెక్రటరీ, కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంట్స్, ఎంబీఏ, ఎయిర్ హూ స్టాస్, హోటల్ మేనేజ్మెంట్, హాస్పటల్ మేనేజ్మెంట్, ట్రావెలింగ్ టూరిస్ట్, టీచర్, పోలీస్, లాయర్, జర్నలిస్ట్, లలిత కళలు, సోషల్ వర్క్, హోమ్ సైన్స్, ఇంటిగ్రేటెడ్ పీజీ, దూరవిద్య, బ్యాంకింగ్, సివిల్ సర్వీసెస్ తదితర కోర్సులు పదో తరగతి పాస్ అయిన వెంటనే ఏ కోర్సులు మీద విద్యార్థులకు ఆసక్తి కలవారిని గుర్తించి విద్యార్థుల ఉన్నత చదువులుపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో వారానికి ఒకరోజు గంట మార్గదర్శి ఒక సబ్జెక్టు చొప్పున ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు పర్యవేక్షించి బాగా చదివే విధంగా మాస్టర్ ట్రైనర్స్ ఒక రోల్ మోడల్ గా విద్యార్థులను తయారు చేయాలని ఆయన అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య అభివృద్ధి చేయుటకు వివిధ రకాలైన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా మార్గదర్శి ప్రోగ్రాం ద్వారా వివిధ రకాలైన కోర్సులు చదివి మంచి ఉద్యోగాలు పొందే మంచి ప్రోగ్రామ్ అని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు డాక్టర్ ఇంజనీరింగ్ కోర్సులు తీసుకునే విధంగా ముందుగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. అగ్రికల్చరల్, హార్టికల్చర్ సబ్జెక్టులు తీసుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. మంచి ఉద్యోగాలు సంపాదించాలంటే కష్టపడి విద్యార్థులు బాగా చదవాలని అదేవిధంగా మంచి ఉద్యోగాలు పొందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ రవీంద్ర, అల్లూరయ్య, హనుమంతరావు, డాక్టర్ మంజునా బిబి, ఎ టి డబ్ల్యూ ఓ లు, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి ఎల్ రజిని,క్రాంతి కుమార్, రామ తులసి, మాస్టర్ ట్రైనర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## పీహెచ్‌సీలలో మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి : కలెక్టర్ దినేష్ కుమార్

రంపచోడవరం సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



ఏజెన్సీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా వివిధ స్వచ్ఛంద సేవ సంస్థలు ముందుకు రావాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ కార్యాలయం సమావేశపు హాలు దగ్గర విశాఖపట్నం దివిస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత సురేష్ కుమార్ 128 వీల్ చైర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో నడవలేని రోగులకు వీల్ చైర్ లో ఆసుపత్రి లోపలికి వైద్య సేవలు అందించుట కొరకు అల్లూరి సీతారామరాజు జిల్లాకు ప్రభుత్వ ఆసుపత్రులకు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా రంపచోడవరం డివిజన్లోని 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రెండేసి వీల్ చైర్ చొప్పున మొత్తం 64 వీల్ చైర్లు అదేవిధంగా స్థానిక ఏరియా ఆసుపత్రికి నాలుగు వీల్ చైర్లు ఏర్పాటు చేసిన దివిస్ స్వచ్ఛంద సేవ సంస్థ సురేష్ కు అభినందనలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం వారి చేతుల మీదుగా, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ వారి చేతుల మీదుగా వైద్యారోగ్య శాఖ వైద్యాధికారులకు వీల్ చైర్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో జమాల్ భాష, ఏడిఎం అండ్ హెచ్ ఓ జి. శిరీష, ఏరియా ఆసుపత్రి ఆర్ఎం వెంకట ఇందిరా, ఏపీ ఓ జనరల్ డిఎన్వి రమణ, వైద్యాధికారులు కెవిన్, నిరంజన్, తాసిల్దార్ కృష్ణ జ్యోతి, డి ఎల్ డి ఓ కోటేశ్వరరావు, ఎంపీ డి ఓ వీర కిషోర్,ఏ ఎం ఓ రాజు, డిసి. చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి కృషి



రంపచోడవరం సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

సమస్యల దరఖాస్తులను స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్,రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్ట.సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ, ఎల్ఎంసి స్పెషల్ కలెక్టర్ సరళ వందనం,ఐటీడిఎ ఏపీఓ జనరల్ డి ఎన్ వి రమణ నిర్వహించారు, ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ నేషనల్ హైవే 516 ఇ రోడ్డు కిరువైపులా భూములు కోల్పోయిన బాధితులతో సమావేశం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఏజెన్సీలోని ఈవారం వివిధ సమస్యలపై 242 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. దేవీపట్నం మండలం తున్నూరు పంచాయతీలోని వేములకొండ నుండి తున్నూరు వరకు నాలుగు కిలోమీటర్లు బీటీ రోడ్ ఏర్పాటు చేయాలని, ఆకూరు నుండి మామిడి వలస వరకు ఐదు కిలోమీటర్లకు మెటల్ రోడ్డు ఏర్పాటు చేయాలని తున్నూరు పంచాయతీ సర్పంచ్ సాదల విజయభాస్కర్ రెడ్డి, బచ్చల బొజ్జిరెడ్డి, బచ్చల సునీత దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం పందిరి మామిడి జంక్షన్ నుండి వై రామవరం మండలం చవిటి దిబ్బల వరకు ఏర్పాటుచేసిన రోడ్డు పనులు పూర్తిచేయాలని ఎంపీటీసీ బచ్చలమారు, చికకల సత్యనారాయణ, కొంటుకూరి సూరిబాబు తోపాటు మరో వంద మంది దరఖాస్తు సమర్పించారు. పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ఏర్పాటుచేస్తున్న పెద్ద భీంపల్లి 3లో గిరిజనులకు నిర్మాటుచేసిన అర్ అండ్ ఆర్ కాలనీలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని, స్కూలు భవనం ఏర్పాటు చేయాలని, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా కాలనీ చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఏర్పాటు చేయాలని, పివిటిజిలకు ఐదు ఎకరాల సాగు భూమి ఏర్పాటు చేయాలని నడిపూడి భాను శంకర్, కుంజ సాయి కుమార్ రెడ్డి, కుంజ కృష్ణారెడ్డి దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు గ్రామంలో గ్రామ కంఠం భూములకు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని, గుర్తేడు పంచాయతీలోని గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఆకు మామిడి కోట గ్రామము నుండి పాతకోట వరకు రోడ్డు మొత్తం పాడైపోయిందని కొత్త రోడ్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా పాతకోట వరకు ప్రస్తుతం ఒక బస్సు తిరుగుతున్నదని ఇంకొక బస్సు ఏర్పాటు చేయాలని గుర్తేడు పంచాయతీ సర్పంచ్ గొర్లె దుష్యంతుడు దరఖాస్తు సమర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డైలీ వేజ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి

పాడేరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డైలీ వేజ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తూ సోమవారం పాడేరు కలెక్టర్ ఆఫీస్ వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు అంతకుముందు ఐటిడిఎ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, డైలీ వేజ్, క్యాజువల్, గౌరవేతనం, గెస్ట్, పీస్ రేటు, అగ్రిమెంట్, అప్రెంటిస్ పేరుతో వేలాదిమంది పనిచేస్తున్నారు. వీరంతా ఎక్కువ కష్టం తక్కువ జీతం పొందే కార్మికులు పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నారు. జిల్లాలో ఐటీడీఏ, గిరిజన సంక్షేమ శాఖ, గురుకులాలు, కాఫీ ట్రైబల్ వర్కర్స్, మెడికల్ అండ్ హెల్త్, విద్యా శాఖలో సమగ్ర శిక్ష, విద్యుత్, ఆర్టీసీ ఎస్ ఆర్ జి ఎస్, రైల్వే, ఏపీ టూరిజం, జిసిసి హాస్పిటల్ ప్రాసెసింగ్ కార్మికులు, గ్రామసచివాలయం, కలెక్టర్ ఆఫీస్, రెవిన్యూ శాఖలో వేలాదిమంది ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారు పేరు ఏదైనా వీరంతా నాన్ పర్మినెంట్ ఉద్యోగులు రోజురోజుకు మార్కెట్లో నిత్యవసర ధరలు పెరుగుతున్నా వేతనాలు పెరగడం లేదు దీంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. సెలవులు ఇవ్వరు, కార్మికులు మృతి చెందిన ఎటువంటి నష్టపరిహారం ఇవ్వరు, రిటైర్ బెనిఫిట్ స్కీమ్స్ లేవు, పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలు అమలు కావు పర్మినెంట్ తో పోలిస్తే ఒకే పనిలో ప్రక్క ప్రక్కనే పనిచేసే కార్మికులకు నాలుగైదు రెట్లు తక్కువ ఇస్తున్నారు. నాన్ పర్మినెంట్ ఉద్యోగులందరినీ తక్షణం పర్మినెంట్ చేయాలని సిఐటియు డిమాండ్. చేస్తుంది సమాన పనికి సమాన వేతనం. పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా సౌకర్యాలు కల్పించాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది సెప్టెంబర్ 30న దేశవ్యాప్తంగా డిమాండ్స్ డే కార్యక్రమంగా సిఐటియు పిలుపుమేరకు కలెక్టర్ ఆఫీస్ వద్ద మహాధర్నా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ఎల్.సుందరరావు అధ్యక్షత జరిగింది ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘ నాయకులు లక్ష్మణరావు ,బాలన్న ఐటిడి వర్కర్స్ యూనియన్ రాజు, హాస్టల్ వర్కర్స్ యూనియన్ కొండలరావు, ఐటీడీఏ కాఫీ ట్రైబల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీను, హాస్పటల్ వర్కర్స్, సమగ్ర శిక్ష జేఏసీ కన్వీనర్ జయరాజ్, కేజీబీవీ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శంకర్రావు, పడాల్, పాల్గొన్నారు.

# రక్త హీనత అరికట్టడానికి ఐసిడిఎస్ కృషి చేయాలి

## చింతూరు ఐ.టీ.డి.ఏ. పి.ఓ అపూర్వ భరత్



చింతూరు, సెప్టెంబర్, 30 ప్రభాతవార్త

ఐ. సి. డి. ఎస్. ధ్వారా బాలింతలు, పసిపిల్లల తల్లులు, చిన్నారుల్లో రక్తహీనత సమస్య రాకుండా ఐసీడీఎస్ ద్వారా చర్యలు చేపట్టాలని చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భారత్ పేర్కొన్నారు. సోమవారం చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ, శ్రీమంతా లా కార్యక్రమానికి ఆయన ముఖ్యగా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జ్యోతి ప్రజ్వాలన చేసి, జాతీయ గీతం ఆలపించిన అనంతరం శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలను ఉద్దేశించి పి. ఓ మాట్లాడుతూ చింతూరు మండలంలోని రక్తహీనతకు గురి అవుతున్న లబ్ధిదారులను గుర్తించి,వారికి తగినటువంటి సేవలు అందే విధంగా అందరూ పని చేయాలని కోరినారు. రక్తహీనతకు గురి అవుతున్న గర్భిణీ మరియు బాలింతలను గుర్తించి, వాటికి గల కారణాలను గుర్తించి, ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఐసీడీఎస్ సిబ్బందిని ఆదేశించారు.లోప పోషణకు గురవుతున్న పిల్లలను, న్యూట్రిషన్ రీహాబిలిటేషన్ సెంటర్ కు తరలించాలని, మరియు వారికి ప్రత్యేక పోషణ అందించాలని సూచించారు . క్షేత్రస్థాయిలో కార్యకర్తల అందరూ కష్టపడి పనిచేస్తున్నారని, వారి యొక్క సేవలు ప్రతి లబ్ధిదారునికి అందేలా చూడాలని సూచించారు . శ్రీమంతం కార్యక్రమం లో పాల్గొని గర్భిణిలను వారి యొక్క హిమోగ్లోబిన్ శాతం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పోషణ ప్రదర్శనశాలలను సందర్శించి అంగన్వాడి కార్యకర్తల తయారుచేసిన వివిధ రకాల పోషకాలతో కూడిన వంటకాలను రుచి చూసి వాటి యొక్క పోషక విలువలను అడిగి తెలుసుకున్నారు.ఐసీడీఎస్ సి. డి. పి. ఓ పి. విజయ మాట్లాడుతూ గృహ సందర్శన క్రమం తప్పకుండా చేసి, శాఖకు సంబంధించి వివిధ అంశాల మరియు సేవల పై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బాల్యవివాహాల నిర్మూలన కొరకు అంగన్వాడీ కేంద్రం నందు కమిటీ ఏర్పాటు చేసి ప్రతి నెల మొదటి శుక్రవారం సమావేశం నిర్వహించాలని మరియు కళాశాల , పాఠశాల, డ్వాక్రా మహిళా సమావేశం నందు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారికి రక్తహీనత, బాల్యవివాహాల, 18 సంవత్సరాలు నిండకుండా గర్భం దాల్చడం వల్ల కలిగే అనర్థాలు మరియు ఇతర అంశాల పై దిశ నిర్దేశం చేయాలని, ప్రతి పిల్లవాడికి టీ హె చ్ ర్ ఇచ్చే సమయంలో పెరుగుదలను లెక్కించి, వారి పోషణ స్థితి మరియు ఎదుగుదల పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కో సమన్వయకర్త పవన్ , రాజు మరియు చింతూరు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న అంగన్వాడి కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్‌లో డివిజన్ స్థాయిలో ప్రతిభను చాటిన విద్యార్థులు

గొలుగొండ సెప్టెంబర్, 30 ప్రభాతవార్త



స్కూల్ గేమ్స్ లో... జరిగిన ఆటల పోటీల్లో డివిజన్ స్థాయిలో మండలంలో ఉన్న పలు హైస్కూల్ నుండి విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఏ ఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాలురు మరియు బాలికల నియోజకవర్గ సాయి ఆటల పోటీలలో 20 మంది, చోద్యం హైస్కూల్ నుండి 22, జోగుంపేట హైస్కూల్ నుండి విద్యార్థు 9 మంది జిల్లా స్థాయికి ఆటల పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులతో వారు సమావేశం ఏర్పాటు చేసి జిల్లా స్థాయిలో నిర్వహించే ఆటల పోటీల్లో విజయం సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.నాగభూషణం, పి శ్రీనివాసరావు, సరోజుని వ్యాయామ ఉపాధ్యాయులు టి.వి.రమణ, సిహెచ్ వి రమణ, లోవరాజు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు జి.వరలక్ష్మీ, యల్.రమేష్, మరొక వ్యాయామ ఉపాధ్యాయురాలు జి. మాధవి వారికి శుభాకాంక్షలు తెలియపరిచారు.

## వాలంటీర్ వ్యవస్థని మోసం చేసిన చంద్రబాబు: పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు



పాడేరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఇంటింటికి సేవలు అందించే వాలంటీర్స్ కీ చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఐదు వేలు రూపాయలు నుండీ పది వేలు రూపాయలు పెంచి ఇచ్చే బాధ్యత మాది అని చెప్పి భూటకపు మాయమాటలు చెప్పి నమ్మించి అధికారనికి వచ్చారు వంద రోజులు గడిచిన వాలంటీర్స్ విధుల్లోకి తీసుకోలేదు, గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఒక వాలంటీర్ వ్యవస్థని పెట్టి కుటుంబానికి లబ్ధి కల్పించి ఆదుకున్నారు, అదే వ్యవస్థని చంద్రబాబు రోడ్డున పడేశారు ఇంతటి దిగజారుడు రాజకీయాలు చెయ్యడం ప్రజలకు మోసం చెయ్యడం సరికాదు అని శాసన సభ్యులు అన్నారు, ఎన్నికల ముందు ప్రజలకు సూపర్ సిక్సలు హామీలు నమ్మించి మోసం చేశారు, చిత్తశుద్ధి ఉంటే తక్షణమే వాలంటీర్ లకు విధులకు తీసుకుని ఆదుకోవాలని అన్నారు,బి

## వాలంటీర్లకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలి: మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త



ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం వాలంటీర్లకు ఇచ్చిన హామీలను అమలు చేసి వాటి జీతాన్ని నెలకు పది వేల రూపాయలు అందజేసి రాష్ట్రం లో ఉన్న వాలంటీర్లందరినీ విధుల్లో కి తేదు కొని న్యాయం చేయాలని పాడేరు మాజీ ఎమ్మెల్యే,వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు.సోమవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఇంటింటికి చెరవేసి సేవలు అందించే వాలంటీర్స్ కీ చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ న్యాయం చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా 10 వేల రూపాయలు జీతం పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన తర్వాత వాలంటీర్లకు పట్టించుకోకుండా కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాలంటీర్స్ విధుల్లోకి తీసుకోకుండా అన్యాయం చేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థని పెట్టి ప్రతీ ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూర్చారు. చిత్తశుద్ధి ఉంటే తక్షణమే వాలంటీర్ లకు విధుల్లోకి తీసుకుని జీతాలు పెంచి న్యాయం చేయాలని భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు.

## జిల్లాస్థాయి కబాడీకి 'ఆశ్రమ' విద్యార్థిని ఎంపిక



కొయ్యూరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ లో భాగంగా అండర్ 17 విభాగంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని జన్ని ఐశ్వర్య ఎంపికయింది. ఈనెల 28న పాడేరు లో నిర్వహించిన సెలక్షన్స్ లో విద్యార్థిని ఎంపికవడంతో పాఠశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేస్తోంది. కబాడీకి ఎంపిక కాబడిన విద్యార్థిని జన్ని ఐశ్వర్యను ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్, రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం గోపాల్, ఉపాధ్యాయులు సుజ్ఞాన రత్నం, జ్యోతి, పద్మ, సునీత తదితరులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.


## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ట్రేడింగ్ -షేర్ మార్కెటింగ్ వర్క్ షాప్

పాడేరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

వాణిజ్య శాఖ విభాగం ఆధ్వర్యంలో బీకాం జనరల్ బికాం కంప్యూటర్స్ ప్రథమ ద్వితీయ తృతీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు "ట్రేడింగ్ -షేర్ మార్కెటింగ్ పై మూడు రోజులు వర్క్ షాప్ ను నిర్వహించడం అయినది. ఎన్.పి.ఆర్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి ప్రతాప్ రాజు మరియు చందు విశాఖపట్నం వారు ఈ ఇద్దరు కూడా రిసోర్స్ పర్సన్ గా కళాశాలలో మూడు రోజులు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనుము చిట్టబ్బాయి మాట్లాడుతూ బీకాం విద్యార్థిని విద్యార్థులు ట్రేడింగ్ పై మరియు డిజిటల్ మార్కెటింగ్ షేర్ మార్కెట్ పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టిఎన్ రసూల్ మాట్లాడుతూ యువతీ యువకులు వాణిజ్య రంగంపై మరియు ట్రేడింగ్ వస్తువుల నాణ్యత పై మరియు డిజిటల్ మార్కెటింగ్ షేర్ మార్కెటింగ్ అప్ అండ్ డౌన్స్ గురించి పరిశోధన చేయాలని తెలియజేశారు. వాణిజ్య శాఖ విభాగ్యపతులు వి శంకర్రావు సిహెచ్ అచ్యుత్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు వర్తక వ్యాపార రంగాలలో షేర్స్ అమ్మడం కొనడం వాటి యొక్క తారతమ్యాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.

## ప్రశస్త యాప్ ద్వారా విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ చేయాలి.. జిల్లా కోఆర్డినేటర్ శకుంతల

గొలుగొండ సెప్టెంబర్, 30 ప్రభాతవార్త



ఏ ఎల్ పురం హై స్కూల్ ను సందర్శించిన సాహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ శకుంతల. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రశస్త యాప్ ను ప్రతి ఉపాధ్యాయుడు తమ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా ప్రతి విద్యార్థికి స్క్రీనింగ్ టెస్ట్ జరిపించాలని అన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులతో ఆమె వారికి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు వారికి అర్థమయ్యేలా ప్రస్తుతం ఉన్న విద్య అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ యాప్ ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించేందుకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగభూషణం ప్రత్యేక ఉపాధ్యాయులు మాణిక్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ హెల్త్ క్లినిక్‌ను సందర్శించిన సిహెచ్ఓ బిజెవి ప్రసాద్



గొలుగొండ సెప్టెంబర్, 30 ప్రభాతవార్త

పుత్తడిగైరంపేటలో నిర్వహిస్తున్న గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ బి జె వి ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం లో అందుతున్న వైద్య సేవలు వైద్యం పొందుతున్న వారి వివరాలు, స్టాక్ రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందాలని ఇందుకు అనుగుణంగా సిబ్బంది పనిచేయాలన్నారు ప్రాథమిక వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలను పారద్రోలండీ : జనవిజ్ఞాన వేదిక

గొలుగొండ సెప్టెంబర్, 30 ప్రభాతవార్త



మూఢనమ్మకాలపై ప్రతి ఒక్కరు అవగాహన చేసుకుని వాటికి దూరంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏ ఎల్ పురం హైస్కూల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు వి.నాగభూషణం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో విద్యార్థులకు అవగాహన కలిగేలా పలు అంశాలపై వివరించారు. జన విజ్ఞాన వేదిక (ఆ,, ప్ర,,) నర్సీపట్నం డివిజన్ కమిటీ రాష్ట్ర జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు కే త్రిమూర్తుల రెడ్డి, రాష్ట్ర ఇంద్రజాలకుడు సిహెచ్ రాములు, జన విజ్ఞాన వేదిక సభ్యులు జోగి నాయుడు ఆధ్వర్యంలో సైన్స్ మ్యాజిక్స్ ద్వారా మూఢనమ్మకాలపై ఉన్న నమ్మకాన్ని పారద్రోలే ప్రయత్నం చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి లోచల సుజాత, ఎంపీపీ గజ్జలపు మణికుమారి పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లగుడు వెంకటరాజుల నాయుడు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ సైన్స్ మరియు ఇంతటి సాంకేతికత అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో ఇంకా మూఢనమ్మకాలు నమ్మవద్దని దానివలన అనేక అనర్థాలు జరిగే అవకాశం ఉందని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు తెలియజేశారు.

## ఉమ్మడి జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీల సెలక్షన్ ముగింపు



పాడేరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా, డివిజన్ కేంద్రమైన పాడేరులోని సి ఎ హెచ్ స్కూల్ తలార్ సింగిలో, రెజ్లింగ్ అండర్-14,17 బాల,బాలికల విభాగంలో సెలక్షన్స్ నిర్వహించారు. ఈ యొక్క సెలక్షన్స్ ను, అల్లూరి సీతారామరాజు జిల్లా, విద్యాశాఖ ఏడి ఎంఎం గిడ్డి అప్పారావు నాయుడు గారు, లాంచనంగా ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్రీడాకారులను, క్రమశిక్షణ పౌరులుగా తయారు కావడానికి ,క్రీడలు ఎంతగానో దోహదపడుతుందని, క్రీడల పట్ల, మక్కువ చూపించిన వ్యక్తి, అన్ని రంగాలలో కూడా రాణించడానికి ఆస్కారం ఉంటుందని , అయన అన్నారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, స్థానిక పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు స్టి మత్స్యరాజు,జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటరమణ,తదితరులు క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ పోటీల సెలక్షన్స్ లో, ఉమ్మడి జిల్లాలైన ,విశాఖపట్నం,, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల నుండి 200 మంది పాల్గొన్నారు. ఇందులో సెలక్షన్ కాబడిన వారిని, రాష్ట్రస్థాయిలో అక్టోబర్ 3 వ తేదీ నుంచి నుండి ఎంటే అర్ జిల్లాలో జెడ్పీ హెచ్ నున్న జరుగు సెలక్షన్స్ లో పాల్గొనడం జరుగుతుందని, అల్లూరి జిల్లా, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ, వండలం. కొండబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ కార్యక్రమంలోని, ఎస్ జి ఎఫ్ మాజీ సెక్రటరీ, పాంగి. సూరిబాబు, ,రెజ్లింగ్ కోచ్ రతన్ రాజ్, ,వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సింహాచలం, అల్లూరి జిల్లా పీ ఇ టి పీ డీ లు ఆర్గనైజేషన్ సెక్రటరీ భూపతి రాజు, చందర్రావు, సత్యవతి, పద్మ, రాజులమ్మ, ప్రియాంక, రామ్ నాయుడు, సుబ్బారావు, ప్రసాద్, వెంకటలక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగంపై అవగాహన అవసరం

గొలుగొండ సెప్టెంబర్, 30 ప్రభాతవార్త



మహిళలందరికీ గ్యాస్ వినియోగంపై పూర్తి అవగాహన ఉండాలని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నర్సీపట్నం బ్రాంచ్ మేనేజర్ రమణ అన్నారు. మండలంలో లింగంపేట గ్రామంలో సోమవారం మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మరిస రమణ ఆధ్వర్యంలో మహిళలకు గ్యాస్ వినియోగంపై ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమణ మహిళలకు గ్యాస్ వినియోగం పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనుకోని సమయాల్లో గ్యాస్ సిలిండర్ నుండి మంటలు వచ్చినట్లయితే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో మహిళలకు అవగాహన కల్పించారు అనంతరం గ్రామంలో ఉన్న ఇండియన్ గ్యాస్ లబ్ధిదారులందరికి ఈ కేవైసీ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, జనసేన ప్రతినిధులు పెద్దాడ ప్రసాద్, టిడిపి నాయకులు పలువురు మహిళలు పాల్గొన్నారు

# విద్యుత్ 'నిల్ '.. విషసర్పాలు హల్‌చల్...!

## అంధకారంలో భయం భయంగా మఠంభీమవరం వాసులు



కొయ్యూరు, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా మండలంలోని అతిమారుమూల మఠంభీమవరంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో విష సర్పాలు గ్రామంలో హల్ చల్ చేస్తున్నాయని గిరిజనులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో తీవ్ర అంధకారంలో గడుపుతున్నామని, పురుగు, పుట్రా గ్రామాల్లోకి ప్రవేశించే ప్రమాదం ఉందని విద్యుత్ శాఖ సిబ్బందికి చెప్పినప్పటికీ స్పందించలేదని వాపోతున్నారు. ఆదివారం మఠంభీమవరం మొదటి వీధిలో ఓ ఇంట్లోనికి విషసర్పం ప్రవేశించిందని, అదృష్టవశాత్తు గుర్తించడంతో ప్రమాదం నుంచి పడ్డామని, లేకుంటే ప్రాణ నష్టం సంభవించేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది

## జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి







విశాఖపట్నం సెప్టెంబర్, 30, ప్రభాతవార్త

జీవీఎంసీలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందడం ప్రతి ఉద్యోగికి తప్పనిసరని, ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది లాంటిదని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీలో వివిధ హోదాలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న 06 మంది జీవీఎంసీ ఉద్యోగులను ఆయన సన్మానించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన వారు జివిఎంసిలో సుదీర్ఘకాలం ప్రజల కొరకు ఎన్నో సేవలు అందించారని, రోజులో తన కుటుంబం కంటే తమ సంస్థ కొరకు అంకితమై సేవలు అందించి, ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఉద్యోగి తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని వారి విధుల నిర్వహణను కొనియాడారు. శానిటరీ ఇన్ స్పెక్టర్ ఎమ్.అప్పలరాజు 42 సం.లు సర్వీసును పూర్తి చేయడం ప్రశంసనీయమని, అలాగే బి.వెంకటరావు కుమార్తె తన తండ్రి విధి నిర్వహణలో చూపించిన చిత్తశుద్ధిని వివరిస్తూ కన్నీటి పర్యంతం అందరికి స్ఫూర్తిని కలిగించిందని, ఈ రోజు ఉద్యోగ విరమణ పొందిన 6 ఉద్యోగులు ఇక వారి శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మానవసేవే మాధవ సేవగా భావించి జీవీఎంసీ ఉద్యోగులు పనిచేస్తున్నారని ఉదయం నుండి రాత్రి వరకు రోడ్లపై, కార్యాలయాలలో పనిచేసి ప్రజలకు అనేక సేవలు అందించారని అటువంటి ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందినప్పుడు వారిని సగౌరవంగా జివిఎంసి గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు.అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రావిడెంట్ సొమ్మును 41 లక్షల 26 వేల 931 రూపాయలను ఆయన అందించారు.ఈ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసరు పి.పద్మజ, %ూాావీజుూూ% జనరల్ సెక్రటరీ అక్కరబోయిన అప్పలరాజు, జెమ్స్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, పర్యవేక్షకులు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.





## శిర్లపాలెంలో హెచ్ఐవిపై గురించి అవగాహన



ఆనందపురం సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో సోమవారం 'మీకు తెలుసా' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీమ్ సిఎల్ డబ్ల్యు ఎం.జ్యోతి మాట్లాడుతూ హెచ్ఐవి, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి 2 నెలలు నుంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. హెచ్ఐవి ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా కృషి చేస్తున్నామని చెప్పారు. జశ్వంత్ మహిళా పోలీస్ సూర్య కాంతం, ఏఎన్ఎం బాజియా ఆశా కార్యకర్త జానకి పాల్గొన్నారు.

## జాతీయ మల్లకంబ పోటీలకు గుడిలోవ విద్యార్థిని



ఆనందపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని గుడిలోవ సరస్వతి విద్యా విహార్ విద్యార్థిని జాతీయ మల్లకంబ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. నాలుగో తరగతి చదువుతున్న హారిణి ఇటీవల కర్నాటకలోని బెలగావిలో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో 4 వ స్థానంలో నిలిచింది. నవంబర్ 7 నుంచి రాజస్థాన్ కోటలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హారిణిని అభినందించారు.

## కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం...

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగు తోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజ మాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో 102 వినతులు

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి జి ఆర్ ఎస్) కు 102 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జివిఎంసి కమీషనరు డా.పి.సంపత్ కుమార్‌తో కలిసి ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 102 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 2, 2వ జోన్ కు 18, 3వ జోన్ కు 22, 4వ జోన్‌కు 7, 5వ జోన్ కు 16, 6వ జోనుకు 16, 7వ జోన్ కు 1, 8వ జోన్ కు 7, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అండ్ అకౌంట్సు విభాగమునకు 3, రెవెన్యూ విభాగమునకు 11, ప్రజారోగ్య విభాగమునకు 9, పట్టణ ప్రణాళిక విభాగమునకు 51, ఇంజినీరింగు విభాగమునకు 20, ఉద్యాన వనం విభాగమునకు 3, యు.సి.డి విభాగానికి 5 కలిపి మొత్తంగా 102 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ డా.పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని కమీషనరు ఆదేశించిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ప్రధాన వైద్యాదికారి డా.నరేష్ కుమార్, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ అండ్ ఎ.ఓ మల్లికాంబ, అందరు పర్యవేక్షక ఇంజినీర్లు, యుసిడి పి.ఓ డి.లక్ష్మి, సిటీ ప్లానర్లు ధనుంజయరెడ్డి, మీనాకుమారి, స్మార్ట్ డైరెక్టర్ రాజు, బయోలజిస్ట్ సాంబమూర్తి, ఆర్.ఎఫ్.ఒ. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

### వార్డు సంక్షేమ అభివృద్ధి కార్యదర్శులకు

## నియామక పత్రాలు అందజేసిన నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

జీవీఎంసీలో వార్డు సంక్షేమ, అభివృద్ధి కార్య దర్శులకు నియామక పత్రాలను అందించడం జరిగిందని జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జారీచేసిన నియామక పత్రాలను ముందుగా నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్ చేతుల మీదుగా వార్డు సంక్షేమ, అభివృద్ధి కార్య దర్శులకు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్ మాట్లా డుతూ కోర్టు ఉత్తర్వులు మేరకు రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విశాఖపట్నానికి గానూ 49 మందిని సూపర్ న్యూమరరీ ఉద్యోగులుగా ఖరారు చేస్తూ జారీ చేసిన నియామక పత్రాలను అందించామన్నారు. 49 మంది వార్డు సంక్షేమ,అభివృద్ధి కార్యదర్శులకు జీవీఎంసీ పరిధిలో విధుల నిర్వహణ నిమిత్తం సూపర్ న్యూమరరీ ఉద్యోగులుగా నియమించిన వారిలో 30 మందికి నియామక పత్రాలను అందించామని వారు తెలిపారు. నియామక పత్రాలు పొందిన వార్డు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యదర్శులకు విధి నిర్వహణ పట్ల ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడునని మరుసటి రోజు నుండి విధుల్లో విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని మేయర్, కమిషనర్ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి వైసిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ స్వాతిదాస్, అదనపు కమిషనర్ డి.వి.రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి మూడు రోజులు జైలు శిక్ష

### - 12 మందికి రూ.లక్షా 20 వేలు అపరాధ రుసుము

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్న డ్రంక్ డ్రైవర్లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత ఆదేశాల మేరకు తరచూ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నారు. అందులో భాగంగా పీఎం పాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 మందిని సోమవారం స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ ఫర్ ఎక్సైజ్ కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు న్యాయమూర్తి వారిలో 12 మంది మందుబాబులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రూ.లక్షా 20 వేలు అపరాధ రుసుముని విధించారు. బి.వెంకటరమణ అనే ఆసామికి మూడు రోజుల సాధారణ జైలు శిక్షతో పాటుగా రూ.50లు ఫైన్ విధిస్తూ తీర్పునిచ్చినట్లు పీఎం పాలెం ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రుల కరపత్రాల ఆవిష్కరణ



గాజువాక,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త

దసరా ఉత్సవాలు పురస్కరించుకొని శ్రీ శ్రీ విజయ దుర్గాదేవి ఆలయంలో శరన్న నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గాజువాక బీజేపీ ఎస్సీ కర్ణం రెడ్డి నరసింగరావు, దుర్గా నగర్ శ్రీ దుర్గా దేవి ఆలయ వ్యవస్థాపకులు ఆకుల అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఖాతా బాలకృష్ణ వేదావేదులు కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ శ్రీ విజయ దుర్గా దేవి ఆలయంలో ప్రతి సంవత్సరం దసరా నవరాత్రులు ఆలయ కమిటీ సభ్యులు ఎంతో వైభవంగా నిర్వహిస్తారని అన్నారు. తొమ్మిది రోజులు అమ్మవారిని ఎన్నో రోజు ఒక్కొక్క అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా అలంకరణ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆలయం 11వ వార్షికోత్సవ సందర్భంగా దసరా మరుసటి రోజు 14వ తారీఖున ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మధ్యాహ్నం అన్న సమారాధన సుమారు 5000 మందికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కండిపిల్లి వెంకటరమణ, కడవల రమణ, కండిపిల్లి సత్యనారాయణ, కండిపిల్లి జోగారావు, మాలకొండయ్య చౌదరి, బసవనాని శంకర్రావు, కండిపిల్లి గురు నాయుడు, కండిపిల్లి సురేష్, నాగల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు 11 అర్జీలు



భీమునిపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

భీమునిపట్నం జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 11 అర్జీలు వచ్చినట్లు భీమిలి జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి తెలిపారు వాటిలో పట్టణ ప్రణాళిక విభాగానికి 1, ఇంజనీరింగ్ విభాగానికి 9, రెవెన్యూ విభాగానికి 1, వచ్చినట్లు చెప్పారు తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపినట్లు తెలిపారు.

## ట్రైన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు మహిళలకు జాబ్ మేళా

గాజువాక,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త





పెదగంట్యాడ గొడ్డువానిపాలెం పాఠశాల ఆవరణలో సోమవారం జాబ్ మేళా జరిగింది. ముఖ్యఅతిధులుగా ట్రైన్ ట్రస్ట్ అఖిల భారత మేనేజర్ ప్రియరంజన్ కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు కార్పొరేటర్ దల్లి గోవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు, మహిళల కోసం ప్రత్యేకంగా ట్రైనింగ్ క్యాంపులు పెట్టి ఉచితంగా శిక్షణ ఇస్తున్నారని అన్నారు. అపోలో, అమెజాన్ వంటి సంస్థలతో సంప్రదించి జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. పలువురుకి నియామక పత్రాలు అందజేసారు. అనంతరం ప్రియరంజన్‌ని సాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కల్చర్ ఫౌండేషన్ చైర్మన్ పేర్ల అప్పారావు, ట్రైన్ సంస్థ సౌత్ ఇండియా ఇంచార్జ్ సురేష్, అజాద్ ట్రస్ట్ తరపున ప్రవీన్, రైస్ సంస్థ తరపున అమరేంద్ర, జిలకర్ర భువనేశ్వరి,రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## 5922 మంది డ్రైవింగ్ లైసెన్స్ తాత్కాలిక రద్దు



మాధవధార, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా, వెనుక కూర్చున్న వ్యక్తులు కూడా హెల్మెట్ ధరించ కుండా తిరుగుతున్న వాహనదారుల పై పోలీసు శాఖ వారు కేసుల నమోదు చేసిన వాటిలో 5922 మంది డ్రైవింగ్ లైసెన్సులు 3 నెలలు సస్పెండ్ చేయడం జరిగిందని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం తెలిపారు. సెప్టెంబర్ 2వ తేది నుంచి సెప్టెంబర్ 12వ తేది వరకు 6625 వాహనాలు పై కేసులు నమోదు చేయడం జరిగిందని వాటిలో 5922 మంది డ్రైవింగ్ లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడిపితే మోటార్ వాహనాల చట్టం సెక్షన్ 207 ప్రకారం వాహనాన్ని సీజ్ చేయబడుతుందని తెలియజేయడమైనది అని అన్నారు. ఇక పై కూడా ఈ తనిఖీలు నిర్వహించబడతాయని, ద్విచక్ర వాహనం నడిపిన వారు, వెనుక కూర్చున్న వారు హెల్మెట్ ధరించాలి, అలా ధరించక పోతే వారివురిపై కేసులు నమోదు చేసి డ్రైవింగ్ లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.

## పని ఒత్తిడితోనే మహిళా పిఎస్ కానిస్టేబుల్ అదృశ్యం

### మానసిక ప్రశాంతత కోసం తీర్థ యాత్రలకు వెళ్లి ఇంటికి చేరుకున్న వైనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పని ఒత్తిడి కారణంగానే మహిళా పిఎస్ కానిస్టేబుల్ కనకల వెంకట నరసింహమూర్తి అదృశ్యమై మానసిక ప్రశాంతత కోసం తీర్థ యాత్రలు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకొన్నట్టు పిఎంపాలెం పోలీసులు ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. మహిళా పోలీస్ స్టేషన్ లో 2011 వ బ్యాచ్ కి చెందిన కానిస్టేబుల్ కనకల వెంకట నరసింహమూర్తి (31) డ్యూటీ అనంతరం ఎటువంటి ఫోన్లకి, మెసేజ్‌లకి అందుబాటులో లేకపోవడంతో అతని అదే రోజు 9.30 గంటలకు మహిళా పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఎంక్వయిరీ చేయగా తన భర్తకి సంబంధించిన బ్యాగు,సెల్ ఫోన్‌ను పోలీస్ స్టేషన్‌లో విడిచిపెట్టి వెళ్ళిపోయాడు. తన బందుమిత్రులను స్నేహితులను విచారించినా చేయగా ఎటువంటి ఆచూకి లభించలేకపోవడం వలన అతని భార్య కోమలి గత నెల పాలెం పోలీస్ స్టేషన్‌కి వచ్చి 23న ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు అదృశ్యమైన కానిస్టేబుల్ సోమవారం తనంతట తానుగా రవీంద్ర నగర్‌లో ఉన్న తన నివాసానికి చేరుకున్నాడు. పని ఒత్తిడి కారణంగా అనారోగ్యం పాలవుతానని భావించి, ఎవరకీ చెప్పకుండా ఆధ్యాత్మికంగా మానసిక ప్రశాంతత కోసం తీర్థయాత్రలు వెళ్లినట్టు పోలీసుల విచారణలో తెలిపాడు.

## ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త విజయరామకు ఘన సత్కారం



గాజువాక, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త,శుభం పాలేకర్ ప్రియ శిష్యులు విజయరామను జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి ఘనంగా సత్కరించారు. సోమవారం విశాఖ విచ్చేసిన విజయరామను విశాఖ రైల్వే స్టేషన్లో కలిసి ఘనంగా సత్కరించడం జరిగింది. కాకి గోవిందరెడ్డి వెంట పలువురు ప్రముఖులు ఉన్నారు.

## సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం

### - పదోన్నతి పొందిన సిబ్బందిని సత్కరించిన సీపీ శంఖబ్రత





(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పదోన్నతి పొందిన సిబ్బందిని సత్కరించి ర్యాంకుల సీపీ శంఖబ్రత కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా సోమవారం నగర పోలీసు కమిషనరేట్‌కు చెందిన 3 ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుళ్ళు, ఆర్మడ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుళ్ళుగా పదోన్నతి పొందడంతో వారిని సత్కరించి ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సిపి కే.ఫక్కిరప్ప, ఆర్మడ్ రిజర్వ్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సత్కారం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పదవీ విరమణ పొందిన హెూలీ అధికారు లను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత సత్కరించారు. నగర పోలీసు శాఖలో విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ చేసిన ఏసీపీ సిహెచ్ శ్యామల రావు, ఆర్ఎస్ఐ ఆర్ వి.రమణ, ఏఆర్ ఎస్ఐ కే.ఆనంద రావులను వారి కుటంబ సభ్యులు, పోలీసు అధికారుల సమక్షంలో శాలువాతో సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ శాఖలో 40 ఏళ్ళకు పైగా సుధీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. పోలీసు ఉన్నతాధి కారుల సమక్షంలో సత్కరించి వీడ్కోలు తెలిపారు.

## ఉక్కు సిఎండి (అడిషనల్ ఛార్జ్)గా ఏకే సక్సేనా బాధ్యతల స్వీకరణ

గాజువాక,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త

ఎమ్ఓఐఎల్ కంపెనీ సిఎమ్‌డి ఎకె సక్సేనా, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(విశాఖ ఉక్కు కర్మాగారం) సిఎండి (అడిషనల్ ఛార్జ్)గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయన ఉక్కు డైరెక్టర్లతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని బ్లాస్ట్ ఫర్నేస్ - 2 (కృష్ణా)ను సందర్శించి అధికారులతో మాట్లాడారు. అనంతరం సక్సేనా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ( వర్క్స్) కాన్ఫరెన్స్ హాలులో ఆర్ఐఎన్ఎల్ ప్రధాన ఉత్పత్తి యూనిట్ల విభాగాధిపతులతో సమావేశమై విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తిని పెంచడం గురించి చర్చించారు. ఆ తరువాత ఆయన ఉక్కు డైరెక్టర్లు ఎకె బాగ్చి, ఎస్‌సి పాండే, సిహెచ్ఎస్ఆర్ విజి కె.గణేష్, జివిఎన్ ప్రసాద్, సిజిఎం(వర్క్స్) ఇంఛార్జ్,సిజిఎంలు, ఇతర సీనియర్ అధికారులతో కలిసి ప్లాంట్‌ను సందర్శించారు.

## ఉక్కు సత్యాగ్రహ గోడ పత్రిక ఆవిష్కరణ

### దీక్షను జయప్రదం చేయాలి -ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ





గాజువాక,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కర్మాగార పరిరక్షణకోసం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 1 వతేదీ నుండి జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు పరిరక్షణ కోసం అక్టోబర్ 2 వతేదీ బుధవారం కూర్మన్నపాలెం జంక్షన్ దీక్షా శిబిరం వద్ద ఉదయం 9 గం.ల నుండి సా. 6గం.ల వరకు జరిగే ఉక్కు సత్యాగ్రహదీక్షలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదే విధంగా 6 వతేదీ ఆదివారం ఉ. 9 గం.ల నుండి 11 గం.ల వరకు అగనంపూడి జంక్షన్ హైవే నుండి గాజువాక వరకు జరిగే "మానవ హారం"లో కూడా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె.ఆయోధ్యా రామ్,యు. రామస్వామి, నీరుకొండ రామ చంద్రరావు, జె.రామకృష్ణ, నమ్మి సింహాద్రి, వరసాల శ్రీనివాసరావు, గణపతి రెడ్డి, గొందేశి ప్రభాకర రెడ్డి,జెర్రిపోతుల ముత్యాలు,రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

### పోలీస్ కమిషనర్ శంఖబ్రత -విశాఖ సిటి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 96 ఫిర్యాదులు





(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 96 ఫిర్యాదులు అందు కున్నారు. సిపి శంఖబ్రత సమక్షంలోనగర సబ్-డివిజన్ ఏ.సి.పిలు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరిం చారు. ఈ మేరకు 96 మంది ఫిర్యాదులు అందజేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాది దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## అర్ధరాత్రి వీధి దీపాలను ఆకస్మికంగా పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

### వీధి దీపాలు ఏజెన్సీ నిర్వాహకులపై కమిషనర్ ఆగ్రహం



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

మహావిశాఖ నగరంలో అన్ని జోన్ల పరిధిలో గల ప్రాంతాల్లో వీధి దీపాలు సరిగా నిర్వహించనందున ఆ ఏజెన్సీ నిర్వాహకులపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇకపై నగరంలో ప్రతి వీధిలో, రోడ్లపై విద్యుత్ దీపాలు నిత్యం వెలిగేలా చర్యలు తీసుకుంటామని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం అర్ధరాత్రి ఆయన నగరంలో గల 3,4,5,8 జోన్లలో పలు ప్రాంతాల్లో వీధి దీపాల నిర్వహణపై ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో విద్యుత్ దీపాల నిర్వహణ సరిగా లేదని ఇటీవల జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో పలువురు సభ్యులు తెలిపినందున వాటిని పరిశీలించేందుకు నగరంలో 3,4,5,8 జోన్లలో పలు ప్రాంతాల్లో ఆదివారం అర్ధరాత్రి 11గంటల నుండి తెల్లవారితే సోమవారం 2గంటల వరకు ఆకస్మికంగా పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ దీపాల నిర్వహణ బ్రిడ్జ్ అండ్ రూఫ్ ఏజెన్సీ ప్రతినిధులతో కలసి విద్యుత్ దీపాల నిర్వహణను, పనితీరును స్వయంగా పరిశీలించారు. విద్యుత్ దీపాల నిర్వహణ పనితీరు సరిగా లేదని, ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాల్లో ప్రధానమైనవి వీధి దీపాలని, వాటిని సరిగా నిర్వహించకపోవడంపై ఆ ఏజెన్సీ నిర్వాహకులపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే వీధి దీపాల నిర్వహణ సరిగా లేనందున ఏజెన్సీ నిర్వాహకులకు నోటీస్ జారీ చేయడమైనది అన్నారు. నగరంలో వెలగని వీధి దీపాలను 15 రోజులలోగా వెలిగేలా చర్యలు తక్షణమే చేపట్టాలని, అవసరమైనచోట కొత్తగా వేయవలసిన విద్యుత్ దీపాలను 30 రోజుల్లో ఏర్పాటుచేసి వాటిని పూర్తి చేయాలని, పనిచేయని వీధి దీపాలను ప్రకాశవంతమైన విద్యుత్ దీపాలతో 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు, వీధి దీపాల నిర్వహణ ఏజెన్సీ నిర్వాహకులకు కమిషనర్ ఆదేశించారు. ఇకపై రోజు తప్పించి రోజు విద్యుత్ దీపాలపై సమీక్ష నిర్వహిస్తానని, ఆ దిశగా విద్యుత్ దీపాలు ప్రకాశవంతంగా వెలిగేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు, బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ ఏజెన్సీ నిర్వాహకులకు కమిషనర్ ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, బ్రిడ్జ్ అండ్ రూఫ్ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గురజాడ కళాక్షేత్రంను సందర్శించిన మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ మెట్రోపాలిటన్ కమీషనర్ కేఎస్ విశ్వనాథన్ సోమవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా సిరిపురంలో ఉన్న గురజాడ కళాక్షేత్రంను సందర్శించి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పచ్చదనం పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పరిపాలన విభాగం, సాంకేతిక విభాగం, ప్రణాళికా విభాగపు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రణాళికా విభాగంలో మధ్యవర్తుల ప్రమేయాన్ని, దస్త్రాలను ఉద్దేశపూర్వకంగా క్లియర్ చేయడంలో అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, అట్టి వారిపై తగినచర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించారు. కోర్టు కేసులకు సంబంధించి సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదలీలలో భాగంగా తగినంత సిబ్బంది వి.ఎం.ఆర్.డి.ఏకి వచ్చినందువలన దస్త్రాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. జిల్లా అభివృద్ధి ప్రణాళికలో భాగముగా విఎంఆర్డిఏ తరపున ప్రాధాన్యత క్రమంలో పర్యాటక, పారిశ్రామిక, విద్యాసంస్థలను, క్రొత్తగా లేఅవుట్లు వేసేందుకు అనువుగా ఉన్న రహదారులను గుర్తించి రాబోయే 2 సంవత్సరాల కాలపరిమితికి అన్ని ఆర్డిపి లను పూర్తి చేయాలని అన్నారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో, సమీక్షా సమావేశంలో జాయింట్ కమీషనర్ రమేష్, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్పా ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజినీర్ బలరామరాజు, కార్యనిర్వహక ఇంజినీర్లు ఎస్వీ ఎస్ఎన్ రాజు, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.



## మురికి కూపాలు తొలగింపు

### - 'వార్త'కు స్పందన



చీపురుపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మురికికూపాలు తొలగించి మా ఆరోగ్యాలు రక్షించండి మహాప్రభూ అన్న శీర్షిక సోమవారం నాడు వార్త పేపర్‌లో వెలువడటంతో స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.రాణి స్పందించారు. పంచాయతీ వాహనాలు సకాలంలో చేరుకుని కారణంగా ఈ రెండు రోజులు పాటు నిల్వ ఉన్న చెత్తను బయటకు పంపించే క్రమంలో గోడ పక్కన ఉంచామని వరుగా నాలుగు రోజులు వర్షాలు పడటంతో ఆ చెత్త బయటకు తీసుకెళ్ళే వీలు లేక దుర్గంధం వెదజల్లిందన్నారు. పంచాయతీ సిబ్బందికి రప్పించి చెత్త నిల్వలను తొలగించామని సోమవారం నాడు ఆమె వివరించారు. అదేవిధంగా ఎటువంటి అనారోగ్యాలు ప్రబలకుండా ముందుస్తు చర్యల్లో భాగంగా ముస్లిం నివాసాల వద్ద బ్లీచింగ్ చెల్లించి చర్యలు తీసుకున్నామన్నారు. తమ దృష్టికి ఈ సమస్యను తీసుకురాలేదని ఆమె వివరణ ఇచ్చారు.

## భర్త ఇంటి వద్ద భార్య ధర్నా

### - మరొకరితో వివాహమే కారణం



శృంగవరపుకోట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

తనను పెళ్లి చేసుకుని మోసం చేశాడని తనకు న్యాయం చేయాలని మండలంలోని పోతనాపల్లి గ్రామం లో భర్త ఇంటి ముందు భార్య దర్నా చేసిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. పోతనాపల్లి గ్రామానికి చెందిన పూడి సుధాకర్ హైదరాబాద్‌లోని సిసిఎస్‌లో హోంగార్డుగా పని చేస్తున్నాడు. అదే హైదరాబాద్‌లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న పరమేశ్వరిని సుధాకర్ ప్రేమించాడు. వీరిద్దరు 2014లోని యాదగిరిగుట్టలో వివాహం చేసుకున్నారు. వివాహం జరిగి పదేళ్ళ వరకు వీరిద్దరి దాంపత్య జీవితం సజావుగా సాగింది. అయితే ఒక ఏడాది క్రితం మాతండ్రి చనిపోయారని ఫోన్ వచ్చిందని నేను వెంటనే వెళ్ళాలని సుధాకర్ తన భార్య పరమేశ్వరికి చెప్పాడు. భార్య పరమేశ్వరి కూడా నేను వస్తానని భర్తతో చెప్పింది. నేను వెంటనే మళ్ళీ వచ్చేస్తాను నువ్వు రావద్దని భార్యతో చెప్పి సుధాకర్ పోతనాపల్లి గ్రామానికి వెళ్ళాడు. అనంతరం సుధాకర్ గ్రామానికి చెందిన మరో ఆమెను వివాహం చేసుకున్నాడన్న విషయం మొదటి భార్య పరమేశ్వరికి తెలియడంతో హుటాహుటీన హైదరాబాద్ నుంచి పోతనాపల్లిలోని భర్త సుధాకర్ ఇంటి వద్దకు చేరుకుని నన్ను పెళ్లి చేసుకుని మోసం చేశాడని నాకు న్యాయం చేయాలని ఆమె దర్నా చేపట్టింది. ఆ సమయంలో సుధాకర్ ఇళ్ల తాళం వేసి ఉండటం గమనార్హం. పరమేశ్వరి వెంట వచ్చిన జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు మెట్ట జయంతి గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ పరమేశ్వరి ఒక దళిత కుటుంబానికి చెందిన మహిళ కాబట్టి ఆమెకు అన్యాయం చేసి వేరొక అమ్మాయిని సుధాకర్ పెళ్ళి చేసుకున్నాడని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయమై జయంతి గౌడ్ వెంటనే ఫోన్ ద్వారా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితతో మాట్లాడారు. దళిత మహిళ పరమేశ్వరికి తగు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్‌లో కూడా సుధాకర్‌పై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

## ఘనంగా పౌష్టికాహార ముగింపు వేడుకలు



దత్తిరాజేరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

పోషకాహార మాసం ముగింపు వేడుకలను పెద మానాపురం గుచ్చిమి ఎస్.బూర్జువలస అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పోషకాహార విద్య సంరక్షణ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొటివాడ దాసు, హెల్త సూపర్ వైజర్ సన్యాసిరావు, ఎంఎల్‌హెచ్‌పి జ్యోతి ఎఎస్ఎం రవణమ్మ అంగన్వాడీ కార్యకర్తలు వాణి, గణపతి, రేణుక, మహిళా సంరక్షకురాలు స్వాతి, సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్లు కూడా పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర ప్రణాళికలు తయారు చేయాలి



వేపాడ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికలను ప్రజా ప్రతినిధులు అధికారులలు సమన్వయంతో తయారు చేయాలని ఎంపిపి డి.సత్యవంతుడు కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిదులు అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బి.ఎస్.కె.ఎస్ పట్నాయక్, తహశీల్దార్ కె.సన్యాసినాయుడు ఇవోపి ఆర్‌డి ఉమా, ఎటిసిబి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ఆఫీసులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



పార్వతీపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోలీసులు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటారని జిల్లా ఎస్పీ ఎస్.వి. మాదవ్‌రెడ్డి అన్నారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కారక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఆర్జీలను స్వీకరించి, ఆర్జీదారులతో ముఖా ముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్దాఉలను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేదింపులు, భర్త, అత్తారింటి వేదింపుల, మా ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, అసైన్డ్ మోసం ప్రేమ పేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై సంబందిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలపైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని తీసుకున్న చర్యలకు సంబందించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో డిసిఆర్‌బి సి.ఐ వి.వి.సి.ఎం ఎర్రంనాయుడు, ఎస్బీ సిఐ జి.డి.బాబు, డిసిఆర్ ఎస్.ఐ పాపారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా వైజ్ఞానిక మహాసభలు విజయవంతం చేయాలి



గరివిడి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

అక్టోబర్ 6,7,8తేదీల్లో విజయనగరంలో జరిగే ఇరవైవ విద్యా వైజ్ఞానిక మహాసభలు 80 వసంతాలు ఓక్ జాబ్లి వేడుకలు విజయవంతం చేయాలని అఖిల భారత విద్యా సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షుడు యజ్జి పురపు సత్యం పిలుపు నిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల కార్యకర్తలు సభల్లో పాల్గొనాలని ఆయన కోరారు. పేద పిల్లలు చదువుతన్న ప్రభుత్వ పాఠశాలలు పరిరక్షించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్రీయ, ప్రజాతంత్ర కామన్ విద్యా విధానాన్ని అవలంబించాలని కోరారు.

## ఘనంగా ముగిసిన 'పోషణ్ మాసోత్సవ్' వేడుకలు



నెల్లిమర్ల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :

ఐసిడిఎస్ విభాగంలో నెలరోజుల పాటు జరిగిన పోషణ్ మాసోత్స వాల ముగింపు కార్యక్రమం మండలంలోని సారిపల్లి సెక్టార్ పరిధిలోని దన్నానపేట అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ ఆల్తి జ్యోతి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ఆవశ్యకతను పిల్లల తల్లిదండ్రులకు సూపర్‌వైజర్ జ్యోతి వివరించారు. ప్రీ స్కూల్ పిల్లలను తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో విద్య అలవడుతుందని అన్నారు.ఇందులో భాగంగా టెలివిజన్‌లో ప్రసారమైన ప్రత్యేక కార్యక్రమాన్ని వీక్షించారు. కేంద్రంలో ఆర్‌ఓ ప్లాంట్‌ను,టివిని, పిల్లల కోసం ఏర్పాటుచేసిన కుర్చీలు, టేబుళ్లను లాంచనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తర్లాడ జయమ్మ, జనసేన నాయకుడు పిల్ల చిన్నంనాయుడు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్త ఆర్.జయ ప్రద, సెక్టార్ పరిధిలోని పలు కేంద్రాల బోధకులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లతో ఒకరు అరెస్టు



గజపతినగరం, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :

స్థానిక చంపావతి నది వంతెన సమీపంలో స్కూటీపై మద్యం బాటిల్స్ తీసుకువెళ్తున్న ఒక వ్యక్తిని స్థానిక ఎస్ఐ కె.లక్ష్మణ రావును సోమవారం సాయంత్రం పట్టుకుని అరెస్టు చేశారు. ఎస్ఐ కథనం ప్రకారం గజపతినగరానికి చెందిన పసుమర్తి అప్పలరాజు స్కూటీపై 25మద్యం బాటిళ్లు తీసుకువెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి ఆ మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. రిమాండ్‌నిమిత్తం కోర్టుకు తరలించారు గతంలో అప్పలరాజు పై నాలుగు కేసులు ఉన్నట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు ఎమ్మెల్యే మద్దతు



చీపురుపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

పవన్‌కల్యాన్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా చీపురుపల్లి జనసేన ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు చీపురుపల్లి ఆంజనేయపురంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమంలో చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెకంట్రావు పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ దీక్షకు మద్దతుగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో కల్తీ నెయ్యి ఉపోగించి శ్రీహరి లడ్డు ప్రసాదాన్ని తయారు చేయడం భక్తుల మనో భావాలను దెబ్బతీసిందన్నారు. టీడీడీలో భక్తులకు అధిక సంఖ్య ద్వారా తయారు చేసిన లడ్డూలను భక్తులకు పంపిణీ చేయడం వైఎస్సార్ కాంగ్రెస్ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కల్తీ నెయ్యి ఉపయోగించి హిందూ మతాన్ని హిందుత్వాన్ని భ్రష్టు పట్టించే ఆలోచనలోకి వెళ్ళారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మాజీ ఇన్‌చార్జి కె.త్రిమూర్తులరాజు, ఆర్‌సిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, గుర్ల మండల పార్టీ పార్టీ అధ్యక్షుడు వెన్ని సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించకపోతే కోర్టుకు వెళతాం : వైస్ ఎంపీపీ



సాలూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

కొత్త ప్రభుత్వంలో సర్పంచ్‌లకు విలువ లేకుండా పోతుందదని, సంక్షేమ పథకాలు పంపిణీ అలాగే అభివృద్ధి పనుల మంజూరులో సర్పంచ్‌ల ప్రమేయం లేకుండా తీర్మానాలు చేయడం ఎంతవరకు సమంజసమని వైస్ ఎంపిపి రెడ్డి సురేష్ ఆవేదన చెందారు. సోమవారం ఎంపిడివో కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించగా మంత్రి సంధ్యారాణి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌కు వైస్ ఎంపిపి, సర్పంచ్‌లు వినతి పత్రం అందజేశారు. అనంతరం రెడ్డి సతీష్ మాట్లాడుతూ కనీసం ప్రోటోకాల్ పాటించకుండా సర్పంచ్ అధికారులను తుంగలోకి తొక్కి ఉత్స వ విగ్రహాలుగా చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ఈ విషయంపై కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. మాజీ వైస్ ఎంపిపి సువ్వాడ రామకృష్ణ, మువ్వల ఆదయ్య, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పలు కేసుల్లో పట్టుబడిన మద్యం ధ్వంసం చేసిన పోలీసులు



బలిజిపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మండల స్థానిక పోలీస్టేషన్‌లో పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మహదేవరెడ్డి ఆదేశాల మేరకు గతం నుంచి ఇప్పటివరకు దొరికిన పట్టుబడ్డ మద్యం బాటిల్స్, సంబందించినటువంటి ప్యాఎట్లు సుమారు 44 కేసుల్లో 332 మద్యం సిసాలు 40 లీటర్లు సారాను ఇప్పటి వరకు కేసులలో స్టేషన్‌లో ఉండగా సోమవారం ఎస్పీ ఆదేశాల మేరకు ఎఎస్పీ సురానా అంకిత మహావీర్, స్థానిక ఎస్.ఐ సింహచలంతో కలిసి రోడ్డుపై బట్టలు వేసి శుభ్రంగా చేశానని తొక్కించి నిర్వీర్యం చేశారు. ఇందులో తెలుగుదేశం కార్యకర్త రామారావు జనసేన కార్యకర్తలు కుమారు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పడాల అరుణకు చిన్న శ్రీను పరామర్శ



గజపతినగరం, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :

మాజీ మంత్రి,జనసేన రాజకీయ వ్యవహారాల రాష్ట్ర కమిటి సభ్యురాలు పడాల అరుణను సోమవారం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం పడాల అరుణ కుమారుడు శరత్ చంద్ర హఠా న్మరణం చెందడం, ఆ తర్వాత పలువురు రాజకీయ ప్రముఖులు ఆమెను పరామర్శ చేసి ఓదార్చడం జరిగింది. ఈ నేపథ్యంలో జెడ్‌పి చైర్మన్ చిన్నశ్రీను సోమవారం ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. ఆమెకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. అంతకు ముందు ఆయన శరత్‌చంద్ర చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఆయన వెంట జెడ్‌పిటిసి గార తవుడు, వైసిపి మండల కమిటి అధ్యక్షుడు బూడి వెంకటరావు,తుమ్మికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, కర్రి రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

గరివిడి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మంగళవారం గరివిడి మండల విద్యావనరుల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు జి.వి.వి మండలాధ్యక్షుడు ఎ.సత్యశ్రీనివాస్ తెలిపారు. పాఠశాల స్థాయిలో 8,9,10 తరగతిలో టాపర్‌లు కలిసి ఒక జట్టు మండల స్థాయి టెస్ట్‌కి అర్హులని ఆయన తెలిపారు. మండలస్థాయిలో ఒక టీమ్‌ని జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. మండలస్థాయిలో పాల్గొనే జట్టుకి బహుమతులు ప్రశంసా పత్రాలు అందివ్వనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

## కామాక్షమ్మ ఆలయంలో ఉచిత వైద్య శిబిరం నేడు

విజయనగరం, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :

జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల జెఎసి, తిరుమల మెడికవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబరు 1వ తేదీన మంగళవారం నగరంలోని బొండాడ వీధి , కామాక్షమ్మ ఆలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల జెఎసి కన్వీనర్ కోసూరు రాంబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ సంఘాల కుటుంబీకులు సద్వినియోగం చేసుకోవాలని రాంబాబు సూచించారు. ఈ శిబిరంలో రోగులకు బిపి,ఇసిడి, షుగర్ పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు.

## పౌర హక్కుల దినోత్సవం



కొత్తవలస, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

సివిల్ రైట్స్‌డే సందర్భంగా కొత్తవలస గ్రామంలో ఎస్.సి కాలనీనందు తహశీల్దార్ బి.నీలకంఠరావు గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలందరికి పౌరహక్కులు మీద అవగాహన కల్పించారు. గ్రామంలో ఎటువంటి కుల వివలు, జాతి వివక్షలు ఉండకుండా అందరూ కలిసి మెలిసిగా ఉండాలని టీ, కాఫీ హోటల్లో రెండు గ్లాసులు విదానం ఉండకూడదని అందరూ సమాన భావంతో ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా హరిజన వాడలో పరిసరాలు అన్ని పరిశీలించి అందరికీ పౌర హక్కులపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ టి.రమేష్, విఆర్ఒ రామానుజ, సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, పెద్దలు పాల్గొన్నారు.

## కారు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి



గుర్ల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలోని ఎస్ఎస్ఆర్‌పేట గ్రామ సమీపంలో విజయనగరం పాలకొండ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ఢీ కొన్న సంఘటనలో సింగరోతు శ్యామ్‌కుమార్‌కు (22) తలకు బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య శిరీష ఫిర్యాదులో తెలిసిన మేరకు నెల్లిమర్ల నివాసి అయిన శ్యామ్‌కుమార్ రెండు సంవత్సరాలు క్రితం రాజాం గ్రామానికి చెందిన శిరీషతో నివాసం జరిగింది. శ్యామ్‌కుమార్ నెల్లిమర్ల మిమ్స్ ఆసుపత్రిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 28వ తేదీ రాజాం అత్తవారంటికి పండుగ నిమిత్తం ఫ్యామితో వెళ్ళాడు. పండుగ చూసుకుని ఆదివారం ఉదయం డ్యూటీ నిమిత్తం శ్యామ్‌కుమార్ రాజం నుంచి నెల్లిమర్ల వచ్చేసరికి విజయనగరం నుంచి చీపురుపల్లి వైపు ఎదురుగా వస్తున్న కారు ప్రమాదవశాత్తూ ఢీ కొంది. ఈ సంఘటనతో మృతుడు శ్యామ్‌కుమార్ రోడ్డుపై పడిపోవడం వల్ల తలకు బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందినట్ల తెలిపారు. కుటుంబానికి పెద దిక్కు కోల్పోవడంతో బందువులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గుర్ల ఎస్.ఐ నారాయణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దారి వేయండి మహాప్రభో.. గ్రీవెన్స్‌లో వినతులు



మక్కువ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలోని పనసభద్ర పంచాయతీ పరిధిలోని చిలక మండంగి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని సోమవారం గిరిజనులు కలెక్టర్‌కు వినతిని అందజేశారు. సాలూరులో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చిలక మండంగి గ్రామానికి చెందిన గ్రామ పెద కొండ తామర ఉత్తర ఆధ్వర్యంలో గిరిజనులు ఈ వినతిని అందజేశారు. సుమారు 52 కుటుంబాలు నివసిస్తునానయని రహదారి సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నామని పేర్కొన్నారు. బాగుజాల గిరిజన గ్రామం నుంచి తమ గ్రామానికి గతంలో రహదారిని పొడిగించినప్పటికీ ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా అధ్వాన్నంగా తాయారైందని కలెక్టర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

25 Glorious years

## మంచి పర్యాటక స్థలంగా విజయనగరం కోట



విజయనగరం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి :

నగరానికి చారిత్రక వారసత్వ సంపదగా ఉనన కోటను సుందరీకరణ చేసి ఒక మంచి పర్యాటక స్థలంగా తీర్చిదిద్దనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర బి.ఆర్.అంబేడ్కర్ వెల్లడించారు. అక్టోబర్ నెలలో జరుగనున్న విజయనగరం ఉత్స వాలలోపే సుందరీకరణ పనులు పూర్తి చేసి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతిరాజుతో కలిసి కలెక్టర్ సోమవారం కోట వెలుపలి ప్రాంతాన్ని సందర్శించారు. కోట గోడ చుట్టూ సుందరీకరణకు చేయాల్సిన ఏర్పాట్లపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. కోట గోడపై అనిన అన్ని వైపులా లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. దక్షిణవైపు కోట సుందరీకరణలో భాగంగా ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న 16 కుటుంబాలకు పునరావాసం కల్పించాలని విజయనగరం తహశీల్దార్ కలెక్టర్ ఆదేశించారు. సోనియా నగర్‌లో ఉన్న టిడ్కో ఇళ్లను వారికి కేటాయించాలని సూచించారు. ఈ పర్యటనలో ఆర్డీఓ దాట్లా కీర్తి, సిపిఓ పి.బాలాజీ, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కల్యాణ చక్రవర్తి, మాన్సాస్ ఇఒ ప్రసాద్, తహశీల్దార్ కూర్మనాధరావు, పూసపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు

### - ఎమ్మెల్యే నాగమాధవి, ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్‌బాబు హాజరు



నెల్లిమర్ల,సెప్టెంబరు 30 ప్రభాతవార్త :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో గత నాలుగు రోజుల పాటు జరిగిన శ్రీరామచంద్ర స్వామి పవిత్రోత్స వాలు సోమవారం ఘనంగా ముగిశాయి. మంగళవారం ఉదయం బాలభోగం, తీర్థగోష్ఠి కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. అలాగే పారాయణలు, జపాలు, హవనాలు నిర్వహించారు. పవిత్ర విసర్జనం, పూర్ణాహుతి కార్యక్రమాల అనంతరం అర్చకస్వాములు శాంతి కళ్యాణం, శ్రీరామచంద్ర స్వామి వారికి పట్టాభిషేక మహోత్స వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలు దేవస్థానం ఇ.ఓ వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో అర్చక స్వాములు ఖండవిల్లి సాయిరామాచార్యులు, ఖండవిల్లి కిరణ్‌కుమార్,గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్,పవన్‌కుమార్, రామ్‌గోపాల్ తదితరులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ లోకం నాగమాధవి, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, ఎం.ఎం.నాయుడు,రవ్వానాని, అంబళ్ల అప్పలనాయుడు,నవుగట్ల పైడిరాజు, ఎల్లంకి హరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు



రామభద్రపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లో మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు హెచ్చరించారు. మండల పరిధిలో నర్సాపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీలపై లైంగిక దాడులు జరిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అలాగే యువత మాదక ద్రవ్యాలు జోలికి పోవద్దని మాదక ద్రవ్యాలు అక్రమంగా రవాణా చేసిన వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ఖ తప్పనిసరిగా దరించాలని రోడ్డు ప్రమాదం నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎస్ఐ వెలమల ప్రసాద్‌రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎనిమిది మద్యం బాటిల్స్ స్వాధీనం



వేపాడ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలోని సోంపురం గ్రామంలో ఓ వ్యక్తి అక్రమంగా నిల్వ చేసిన ఎనిమిది మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు వల్లంపూడి ఎస్.ఐ బి.దేవి సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ గ్రామంలో వల్లంపూడి పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమ మద్యం బయటపడిందని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఫార్మర్ సైంటిస్టు కోర్సు శిక్షణ కార్యక్రమం



గరుగుబిల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలో తోటపల్లి జట్టులో ఇండో జర్మనీ గ్లోబర్ అకాడమీ సహకారంతో రైతు సాధికార నిర్వహణతో పార్మర్ సైంటిస్ట్ కోర్స్ నిర్వహణలో జట్టు ఆధ్వర్యంలో నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర డి.పారినాఉడు, పి.దేవుళ్ళు, కె.ప్రకాష్, జి.హేమసుందర్, జిల్లా డిపిఎంపి షణ్ముఖరాజు, టిపిపివి, నాగరాజు, బి.గణేష్, డిపిపి మానవ మెంటర్స్ ఫార్మర్ సైంటిస్టులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక : మంత్రి సంధ్యారాణి



సాలూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

గత ప్రభుత్వం ప్రజల ఏ సమస్యలు పరిష్కరించలేక పోవడంతో వారి సమస్యలు ప్రజా సమస్య పరష్కార వేదిక (గ్రీవెన్స్ )లో వెల్లువెత్తుతున్నాయని మహిళ శిశు సంక్షేమ గిరిజనశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విమర్శించారు. సోమవారం ఉదయం సాలూరు ఎంపిడివో కార్యాలయంలో ప్రజా సమస్య పరిష్కార వేదికలో పాల్గొన్న మంత్రి సంధ్యారాణి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ప్రజల వద్ద ఆర్జీలు స్వీకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొత్త పింఛన్లు మంజూరు, ఇళ్ల స్థలాలు కేటాయింపులు గతంలో ఇళ్ల నిర్మించిన బిల్లులు సమస్యలు అలాగే భూ సమస్యలు తదితర అంశాలు ప్రజలు వినతులు సమర్పించారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మంత్రి, కలెక్టర్ సంబందితశాఖాదికారులకు ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజాదర్బార్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటన్నామని అలాగే ఇకపై మండలాల వారీగా పరిష్కార వేదికలు నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సబ్ కలెక్టర్ శ్రీవాత్సవ్, ఎంపిడిఒ గొల్లపల్లి పార్వతి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## శివ్వాంలో చెత్త నుంచి తయారీ కేంద్రం ప్రారంభం



గరుగుబిల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీల్లో నిర్మాణం చేపట్టిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల ద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయం సమకూర్చు కోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితలి అన్నారు. మండల పరిధిలోని శివ్వాం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంను సోమవారం ఎంపిడివో పైడితల్లితో పాటు, సర్పంచ్ రాయల పోలమ్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపిడివో పైడితల్లి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీల్లో సేకరించిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని పేర్కొన్నారు. మండల ఈవోపిఆర్‌డి ఎల.గోపాలరావు మాట్లాడుతూ ప్రస్తుతం సీజన్‌లో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేలా గ్రామ పంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సి న ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు, తెలుగదేశంపార్టీ నాయకులు పల పాపినాయుడు, గంట్రెడ్డి అప్పలనాయుడు, బొంగు నారాయణస్వామి, దత్తి సూర్యనారాయణ, రాయల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను గుర్తించండి : ఏపీడీ శ్రీహరి



వీరఘట్టం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అవసరమైన అన్ని పనులను గుర్తించాలని ఉపాధిహామీ పథకం ఏపీడీ శ్రీహరి సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో ఎంపీడీఓ వై.వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి గ్రామాలకు అవసరమైన అన్ని పనులను గుర్తించాలని ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన అందరికీ పని కల్పించాలని ఇది ప్రభుత్వ ధ్యేయమని ఈ దిశలోనే ఫీల్డ్ అసిస్టెంట్లు ముందుకు సాగాలని ఆయన సూచించారు. పనులు గుర్తించడంలో ఎవరు ఎటువంటి తప్పిదాలు చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.సత్యంనాయుడు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నీలమణి దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.2,48,773



పాతపట్నం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

పాతపట్నంలో వెలసియున్న శ్రీనీలమణి దుర్గ అమ్మవారి దేవస్థానంలో గల ధర్మ హుండీలను సోమవారం తెరిచి లెక్కించారు. 30 రోజులకు గాను రూ.2,48,773లు ఆదాయం లభించింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అర్చకులు టి.రాజేష్, గానుగుల సంతోష్ కుమార్, భక్తులు వెంకటేశ్వరస్వామి సేవా సమితి సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. హుండీ లెక్కింపును సహాయ కమీషనర్ వారి కార్యాలయం నుంచి పర్యవేక్షణకు జివిబిఎస్ రవికుమార్, తనిఖీదారు, ఆలయ కార్యనిర్వాహణాధికారి టి.వాసుదేవరావు పర్యవేక్షించారు.

## గోవిందరావుకు పదవీ విరమణ సత్కారం



శ్రీకాకుళం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :

కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ జూనియర్ లెక్చరర్‌గా పని చేస్తోన్న ఎం.గోవింద రావు సోమవారం నాడు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా తోటి కళాశాల సిబ్బంది, లెక్చరర్లు ఘనంగా సన్మానిం చారు. ఈ మేరకు ఆయనకు కళాశాల సిబ్బంది దుశ్శాలువ కప్పి జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.సంతోషి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు మాణిక్యపురం విద్యార్థి ఎంపిక



కంచిలి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

తోటి విద్యార్థినులతో సీతయ్య ఫౌండేషన్‌లో ఆశ్రయం పొందుతూ మాణిక్యపురం జెడ్పీ హైస్కూల్‌లో ఒరియా మీడియం 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని జితా నాయక్ శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో స్కూల్ గేమ్ ఫెడ రేషన్ నిర్వహిస్తున్న అండర్ 14 రాష్ట్ర స్థాయి పోటీలకు బేస్‌బాల్ గేమ్‌లో ఫీచర్ పొజిషన్‌గా ఎంపికైంది. పాఠశాల విద్యార్థులను క్రీడాకారులుగా ప్రోత్స హిస్తున్న హెచ్‌ఎం సుమలతను మరియు పీడీ రవికుమార్ మహంతి, మర్రిపాటి తోటారావులకు సీతయ్య ఫౌండేషన్ తరపున సంస్థ నిర్వాహకులు గుల్ల రమేష్, గుల్ల మోహనరావులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## దోచుకున్న సొత్తు స్వాధీనం.. వ్యక్తి అరెస్టు



వీరఘట్టం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలోని బిటివాడ గ్రామానికి చెందిన బమ్మిడి ముక్కల చంద్రకళాదేవి ఇంటిలో చోరీకి గురైన సొత్తుని స్వాధీనపర్చుకుని అదే గ్రామానికి చెందిన కెల్ల యోగేశ్వరరావు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి సోమవారం పాలకొండ మేజిస్ట్రేట్ కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు స్థానిక ఎస్సై జి.కళాధర్ విలేకర్లకు తెలిపారు. ఆయన వద్ద నుంచి ఆరున్నర తులాల బంగారం, 37 తులాల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈమె శ్రీకాకుళంలోని తన కుమార్తె ఇంటికి వెళ్లి తిరిగి తమ గ్రామానికి వచ్చినప్పటికీ బీరువా లోపల చూడడంతో బంగారం, వెండి వస్తువులు అపహరణకు గురైనట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. ఈ కేసుకు సంబంధించి క్లూస్ టీమ్ కూడా వచ్చి అన్ని వివరాలను సేకరించిందన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని వండువ జంక్షన్ సమీపంలో యోగేశ్వరరావును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వివరించారు.

## ప్రధానోపాధ్యాయునిపై కలెక్టర్‌కు ఫిర్యాదు



రణస్థలం, సెప్టెంబరు 30ప్రభాతవార్త :

మండలంలోని నారువ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎమ్ భాస్కరరావుపై బీజేపీ సినియర్ నాయకులు జీరు గురునాథ్‌రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల ..పరిష్కార వేదిక కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్‌కు పిర్యాదు చేశారు. గౌరవమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న హెడ్మాస్టర్ నారువ గ్రామ రాజకీయాల్లో జోక్యం చేసుకొని గ్రామాల్లో కలహాలు సృష్టిస్తున్నట్లు పిర్యాదులో పెర్కొన్నారు. అలాగే పాఠశాల విధులకు హాజరుకావడంలో హెచ్‌ఎమ్ సమయపాలన పాటించడం లేదని, హెచ్‌ఎం తీరు నచ్చక చాలామంది విద్యార్థులు నారువ హైస్కూల్‌లో చదవకుండా దూరప్రాంతమైన పైడిభీమవరం హైస్కూల్‌కు వెళ్లుతున్నారని పిర్యాదులో పెర్కొన్నారు. ఇటీవల జరిగిన విద్యాకమిటీ ఎన్నికల్లో హెడ్మాస్టర్ అత్యుత్సాహం చూపి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని, అలాగే నాడు .. నేడు కార్యక్రమంలో భాగంగా నారువ హైస్కూల్ చేపట్టిన అభివృద్ధి పనుల్లో అవకతవకలు జరిగాయని, స్కూల్‌లో ఐదేళ్లుగా ఆయాగా పని చేస్తు్న మహిళలను ఆక్రమంగా తొలగించారని పిర్యాదులో పెర్కొన్నారు.హెడ్మాస్టర్ తీరుపై గతంలో మండల విద్యాశాఖాధికారికి పిర్యాదు చేశామని, హెచ్‌ఎమ్‌పై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పిర్యాదు పెర్కొన్నారు.

## మెప్మా అర్బన్ మార్కెట్ ఏర్పాటు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

స్వయంశక్తి సంఘ మహిళలు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులను అమ్మకాల కోసం మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. డైలీ మార్కెట్ ఎదురుగా ఏర్పాటు చేసిన స్టాల్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాళ్ల దిలీప్‌కుమార్, ఆశి లీలారాణి, కాళ్ల జయదేవ్‌యాదవ్, బోర భాస్కర్, సంతోష్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెరిసిన ఎస్ఆర్ఆర్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు







శ్రీకాకుళం, సెప్టెంబర్ 30, ప్రభాత వార్త :

స్థానిక బగ్గుసరోజిని హాస్పిటల్ ఎదురుగా గత 4 సంవత్సరాలుగా నడుపుతున్న ఎస్ఆర్ఆర్ క్రికెట్ అకాడమీ విద్యార్థుల అద్భుత విజయం తమ అకాడమీలో శిక్షణ పొందిన ముగ్గురు యువ క్రికెటర్స్ బీసీసీఐ నిర్వహిస్తున్న అండర్-19 వినూ మన్కడ్ ట్రోఫీ 2024-25 గాను తమ అకాడమీ నుండి ఎంపికైన సందర్భంలో ఎస్ఆర్ఆర్ క్రికెట్ అకాడమీ కొచ్చేస్ ఎస్.హెచ్.శ్రీనివాస, టి.శ్రీచరణ్ వారికీ అభినందలు తెలిపారు. అలాగే వారి అకాడమీ నుండి అండర్-15 సెలెక్ట్ అయిన మహిళా యువ క్రికెటర్స్‌కు కూడా ఈ సందర్భంగా వారు అభినందలు తెలియజేసారు. కొచ్చేస్‌గా తాము మరెంత బాధ్యతగా పని చేసి రాబోయే రోజులలో మరంత యువ క్రికెటర్స్‌కు అద్భుత శిక్షణ ఇచ్చి వారి భవిష్యత్తుకు భరోసాగా ఉంటామని తద్వారా శ్రీకాకుళం జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవడానికి తమవంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేసారు.

## ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమ అందజేత



బలగ, సెప్టెంబర్ 30, ప్రభాత వార్త :

ఇటీవల కాలంలో బలగకి సంబందించిన దుంగ రామాలక్ష్మి అనారోగ్యంతో మరణించగా, ఆమె బలగ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో పిఎంజెజెబివై ఇన్సూరెన్స్ స్కీంలో నమోదు చేసుకోవడం వలన ఆమె భర్త దుంగ గణేష్‌కి బలగ బ్రాంచ్‌లో బ్రాంచ్ మేనేజర్ పేడాడ వెంకటేష్ చేతుల మీదుగా 2 లక్షల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ప్రణమ్, బ్యాంక్ మిత్ర సుమ పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలు ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు





కోటబొమ్మాళి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

కొత్తమ్మతల్లి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలు సోమవారం సాయంత్రం రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యకార శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కబడ్డీ పోటీల్లో రాష్ట్రస్థాయిలో 21 ఆహ్వానిత జట్లు పాల్గొన్నాయన్నారు. తొలుత గుంటూరు, టెక్కలి జట్లు మధ్య, అలాగే శ్రీకాకుళం ఇచ్ఛాపురం జట్లు మధ్య పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, టెక్కలి సీఐ శ్రీనివాసరావు, కోటబొమ్మాళి ఎస్సై సత్యనారాయణ, కొత్తమ్మతల్లి ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ బోయిన గోవిందరాజులు, కల్లి లక్ష్మణరెడ్డి, నాగయ్యరెడ్డి, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, మాజీ సర్పంచ్ లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



రణస్థలం, సెప్టెంబర్ 30ప్రభాతవార్త :

ఎచ్చెర్ల మండలంలోని గిలివిలానిపేట గ్రామంలో కేన్సర్‌తో బాధపడుతున్న గోలివి గణేష్ కుటుంబాన్ని సోమ వారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయ నగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పరామర్శించి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.15 లక్షలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బెండు మల్లేష్, దుంగ దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, సెప్టెంబరు 30ప్రభాతవార్త :

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండల కేంద్రం రణస్థలం ఐసిడిఎస్ ఆద్వర్యంలో సోమవారం పౌష్టికాహార మహోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సామూహిక అన్న ప్రసరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎన్ఇఆర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని, వారి ఆరోగ్య దృష్ట్యా ఏన్డీయే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీఓ ఝాన్సీ, కూటమి నాయకులు పిషిణి జగన్నాధంనాయుడు, డీజీఎం ఆనందరావు, గొర్లె లక్ష్మణరావు, ఆకుల రవికుమార్, నడుపూరు శ్రీను, గొర్లె అప్పలనాయుడు, ముక్కు ఆదినారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి



జలుమూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలోని లింగాలవలస జెడ్పీహెచ్ స్కూల్‌లో పని చేసిన కణితి చిట్టెమ్మ సోమవారం పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు అప్పల సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.మాధవరావు మాట్లాడుతూ మనము పని చేసిన చోట మన సేవలే మనకు గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. సర్పంచ్ దుంగ స్వామిబాబు చిట్టెమ్మ వృత్తిని దైవంగా భావించి ఉన్నతమైన వ్యక్తిత్వంగా పేరు పొందారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఎంఈఓలు శాలువతో సత్కరించారు. హెచ్‌ఎం సన్మాన పత్రంను అందజేశారు. నరసన్నపేట ఎంఈఓ శాంతారావు, ఇతర మండ లాలకు చెందిన ఉపాధ్యాయులు బి.శ్రీరామ్మూర్తి, నడిమింటి అప్పలనాయుడు, ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, జల్లు రమణమూర్తి, విశ్వనాథం, కాత్యాయని, దమయంతి, తదితరులు పాల్గొన్నారు.

## కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ కొత్తమ్మతల్లి

### - శివరాంపురంలో నేటి నుంచి ఉత్సవాలు



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

సంతబొమ్మాళి పంచాయతీ శివరాంపురం గ్రామంలో వెలసి కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన శ్రీకొత్తమ్మతల్లి ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. కొత్తమ్మతల్లి ఆలయం 17వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులు పాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం ధర్మకర్త ఐక చిన్నప్పన్న ఆధ్వర్యంలో గ్రామస్తులు సహకారంతో ప్రతి ఏటా ఈ ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహిస్తుంటారు. ఈ ఉత్సవాలలో పరిసర గ్రామాల నుంచి భక్తులు ఎక్కువగా పాల్గొని జయప్రదం చేయాలని ధర్మకర్త కోరారు. ఈ ఉత్సవాలు సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయన్నారు.

## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన జైభీమ్



రాజాం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

రాజాం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా ఆర్.జైభీమ్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన శ్రీకాకుళం జిల్లా సోంపేట స్టేషన్ నుంచి బదిలీపై వచ్చారు. గతంలో విజయనగరం జిల్లాలో పార్వతీ పురం, బొబ్బిలి స్టేషన్‌లలో విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ఎక్సైజ్ నేరాలు నియంత్రించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. ఇన్‌స్పెక్టర్ జైభీమ్ రాజాం బదిలీపై రావడం పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన ఇన్‌స్పెక్టర్ బి.శ్రీధర్ అరుకు బదిలీపై వెళ్లారు.

## ఏడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



ఆమదాలవలస, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలో ఇసుక అక్రమ రవాణాదారులు రెచ్చిపోతు న్నారు. పగలు నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఇసుకా సురులు ట్రాక్టర్లతో ఇసుకను దూసి, నిమ్మతొర్లాడ, పాతూరు, సమీప ప్రాంతంలో ఇసుకను డంపింగ్ చేసి రాత్రి సమయంలో లారీలతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నా రని ఆరోపణలు ఉన్నాయి. వీరికి అధికారులు అండదండలు ఉండడంతో ఇసుక అక్రమదారులు రెచ్చి పోతున్నారు. సోమవారం దూసి సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న పది ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఇందులో మూడు ట్రాక్టర్ల డ్రైవర్లు ట్రాక్టర్లతో పాటు పరారవ్వగా 7 ట్రాక్టర్లు ఇసుకతో దొరకడంతో ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.వెంకటేష్ తెలిపారు.


## 12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించాలి



వీరఘట్టం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

12వ పిఆర్‌సిఆ కమిషన్‌ను నియమించాలని, అలాగే 30% మధ్యంతర భృతి(ఐ.ఆర్) ప్రకటించాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు పలు పాఠశాలలను సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని, లాంగ్వేజ్ పండిట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, జెడ్పీ పిఎఫ్ ఏపీజిఎల్ఐ, ఈఎల్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలం లోని సంత నర్సిపురం, దసుమంతపురం, మహదేవివలస, చలివేంద్రి, బూరుగ, వీరఘట్టంలోని కోమటి వీధి, రెగ్యులర్, కూరాకులవీధి, బీసీ కాలనీ, పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మజ్జి పైడిరాజు ప్రధాన కార్యదర్శి కురమాన గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బోరుభద్ర విద్యార్థి ఎంపిక




సంతబొమ్మాళి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర స్థాయి అండర్ 17 కబడ్డీ పోటీల్లో పాల్గొనే శ్రీకాకుళం జిల్లా జట్టుకు బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పరపటి ప్రేమ్‌చంద్ ఎంపికైనట్లు ప్రధానోపా ధ్యాయులు పి.రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కబడ్డీ క్రీడలో ప్రతిభ చూపిన ప్రేమ్‌చంద్‌ను అత్యుత్తమ శిక్షణ నిచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి.తిరుపతిరావు, ఎం.సాయి శివానిలను ఉపాధ్యా యులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విద్యార్థులు రాణిస్తారని అన్నారు. మారుమూల ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ప్రేమ్‌చంద్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వ్యాయామ ఉపాధ్యాయులు పి.తిరుపతిరావు, ఎం.సాయి శివాని మాట్లాడుతూ బోరుభద్ర విద్యార్థి శ్రీకాకుళం జిల్లా జట్టుకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు.

# శ్రీకాకుళం వార్త



## వీధిలైట్లు మెరుగుపర్చండి..


### - మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఏకరువు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ అంతటా వీధిలైట్లు దుస్థితి అధ్వాన్నంగా ఉందని వెంటనే మెరుగుపర్చాలని కౌన్సిల్ సభ్యులు ఏకరువు పెట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. వీధుల్లో వీధిలైట్లు వెలగడం లేదని మరమ్మతు కోసం కమిషనర్ లేదా ఏఈకి ఫోన్ చేస్తే తప్పా సిబ్బంది కదలడం లేదని వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య అన్నారు. 24 గంటలు వీధి దీపాలు వెలుగుతున్నాయని, పగటి పూట కూడా వీధిలైట్లు కొన్ని చోట్ల వెలగడంతో ఇబ్బందులు పడుతున్నామని 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్ అన్నారు. వీధిలైట్లు వెలుగుతున్నప్పటికి స్తంభం వద్ద లైటింగ్ ఉండడం లేదని 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి చెప్పారు. ఏఎస్‌పేటలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వీధిలైట్లు వెలిగించాలని 3వ వార్డు కౌన్సిలర్ పత్రి తవిటయ్య కోరారు. వాటర్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని కౌన్సిలర్ తవిటయ్య ఇన్‌చార్జ్ ఏఈ కామేష్‌ను నిలదీశారు. వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నాయని నివారణచర్యలు చేపట్టాలని కోరగా రాష్ట్ర ప్రభుత్వం హర్యానా నుంచి బృందాలను పంపుతుందని చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి సమాధానమిచ్చారు. లాలాపేట స్కూల్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వైస్‌చైర్‌పర్సన్ భారతిదివ్య కోరారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతుందని వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి అన్నారు. మున్సిపల్ విద్యుత్ సిబ్బంది సరిగా పనులు చేయకుండా కేవలం ఫోటోలు అప్‌లోడ్ చేసి పని అయినట్లు చూపిస్తున్నారని కౌన్సిలర్ కాళ్ల దిలీప్‌యాదవ్ ఏఈని ప్రశ్నించారు. గత కౌన్సిల్‌లో వాయిదా వేసిన టాయ్‌లెట్ల మరమ్మతు గేట్లు ఏర్పాటు అంశాన్ని మరోమారు కౌన్సిల్ తిరస్కరించింది. గ్యాస్ ఏజెన్సీ నుంచి పురుషోత్తపురం వరకు వీధిలైట్లు వెలగడం లేదని కౌన్సిలర్ భారతిదివ్య చెప్పారు. రైల్వే అండర్ పాసెజ్ వద్ద శుభ్రపరిస్తే సయ్యద్‌ఖాన్ చెరువుకు, ఎర్ర చెరువుకు నీరు చేరుతుందని కౌన్సిలర్ ప్రదీప్‌కుమార్ చెప్పారు. పురుషోత్తపురం 1, 2 వార్డుల్లో బృందావన్ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు కౌన్సిల్ 2.88 లక్షల నిధులు కేటాయించింది. సమావేశంలో ఇన్‌చార్జ్ కమిషనర్ యాదం అప్పలస్వామి పాల్గొన్నారు.

## నామినేటెడ్ నియామకాల్లో టీడీపీ వీర విధేయునికి మళ్లీ నిరాశే!



సంతకవిటి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం ప్రకటించిన మొదటి విడత నామినేట్ పదవుల నియా మకంలో రాజాం నియోజకవర్గంకు అవకాశం దక్కలేదు. తప్పనిసరిగా సంతకవిటి మండలానికి చెందిన సీనియర్ నాయకులు రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడుకు దక్కుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. టీడీపీ సీనియర్ నేత మచ్చలేన నాయకుడు నిరంతరం పార్టీ కోసం శ్రమించే రాజకీయ శ్రామికుడు రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని ముందుకు సాగుతూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అటు పార్టీకి ఇటు ప్రజలకు సేవ చేస్తూ ఇతర పార్టీల వైపు కన్నెత్తి చూడని నాయకుడు కోళ్ల అప్పలనాయుడు అని మండల ప్రజలు భావిస్తున్నారు. సంతకవిటి మండలంలో గెలుస్తూ అసెంబ్లీ అభ్యర్థులు గెలుపులో కీలక పాత్ర వహిస్తూ గొల్ల అప్పలనాయుడుకి పార్టీ సముచిత స్థానం కల్పించాలని ప్రజలు ఆశిస్తున్నారు. గతసారి కూడా తెలుగుదేశం పార్టీ గెలిచింది. అప్పుడు కూడా ఆయనకి నామినేట్ పదవులు అప్పగించలేదు. ఈసారైనా రెండో విడతలోనైనా ప్రాధాన్యత కల్పించాలని పార్టీ నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### - పౌష్టికాహార మాసోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో ప్రైవేట్ కళ్యాణ మండపంలో ఆమదాలవలస నియోజకవర్గం స్థాయిలో పౌష్టికాహార మాసోత్సవాలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం ద్వారా లభించే పదార్థాలను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలిపారు. గర్భిణీ, బాలింతలు రక్తహీనతకు గురి కాకుండా బలవంతమైన ఆహారాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల పురోగతిని మార్చేందుకు ప్రభుత్వం తగు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కేంద్రాలకు పక్కా భవనాలు, కనీస సౌకర్యాలు కల్పనకు కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని సూచనలు అందజేశారు. అంతకు ముందు డ్వాక్రా బజరార్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని తీత, విద్యాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, బిజెపి నాయకులు పేడాడ సూరపనాయుడు, బోర గోవిందరావు, సంపతిరావు మురళి, ఎండ అప్పలనాయుడు, కూన ఆంజనేయులు, తమ్మినేని నాని, నాగళ్ల మురళి, సిమ్మా మాధవి, రాడ విజయ్‌కుమార్, కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, ఆర్ఐ తమ్మినేని గోవిందరావు, ఐసిడిఎస్ పీఓ అనురాధ ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు క్లస్టర్ పరిధిలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ఫకీరుపేట రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయండి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

ఫకీరుపేటలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య కాంట్రాక్టర్ గుజ్జు నారాయణరెడ్డి, ఇన్‌చార్జ్ కామేష్‌ను కోరారు. రైల్వేస్టేషన్‌కు, బస్టాండ్‌కు కలుపుతూ కీలకంగా ఉన్న రోడ్డులో ఎన్నో ఏళ్లుగా పనులకు మోక్షం కలగకుండా జాప్యం జరిగిందని ఎట్టకేలకు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కోరారు. పాఠశాలకు ఇరువైపులా స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపల్ పైపులైన్ వద్ద జంక్షన్ వాల్వ్‌ల వద్ద మ్యాన్ హోల్ కవర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రాత్రి వేళలో రహదారి కనిపించేలా రోడ్లుపై ట్రాఫిక్ సిగ్నల్ మార్కులు ఏర్పాటు చేయాలని కోరారు.

## కార్మికులకు భరోసా ఆసరా ఈ-శ్రమ్



రాజాం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, రాజాం సహాయక కార్మిక అధికారి బి.కొండలరావు తెలిపారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రెండు లక్షల బీమా అంగ వైకల్యం చెందితే లక్ష రూపాయలు వరకు బీమా వర్తిస్తుందని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 94925550 45, 94925550 44 ఫోన్ నెంబర్లుకు సంప్రదించాలని కోరారు.







1-10pg10.qxd ok:1-10pg10.qxd 1/1/02 6:12 AM Page 1





### మహిళల టి20 ప్రపంచకప్ వార్మప్‌లో

# భారత్ ఘన విజయం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ20 ప్రపంచకప్ తొలి వార్మప్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. ఈమ్యాచ్‌లో భారత్ అమ్మాయిల జట్టు 20పరుగుల తేడాతో వెస్టిండీస్ మహిళల జట్టుపై గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 141 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్ 40 బంతుల్లో 52 పరుగులు, 5 ఫోర్లుతో అర్థశతకంతో ఆకట్టుకోగా,యస్తిక భాటియా 24 పరుగులు, ఒకఫోర్, ఒకసిక్సర్‌తో ఫర్వాలేదనిపించింది. ఇక వెస్టిండీస్ బౌలర్లలో హేలీ మాథ్యూస్ 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది. ఇక ఈ నెల 3 నుండి మహిళల ప్రపంచ కప్ ప్రధాన టోర్నీ ప్రారంభం కానుంది.

## దక్షిణాఫ్రికాపై ఐర్లాండ్ సంచలన విజయం

**ఢిల్లీ:** క్రికెట్ పసికూన ఐర్లాండ్ చేతుల్లోనూ దక్షిణాఫ్రికా ఓటమి పాలైంది. రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా అబుదాబీ వేదికగా జరిగిన రెండో టీ20లో దక్షిణాఫ్రికా ఐర్లాండ్ సంచలన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో ఐర్లాండ్ రెండు మ్యాచ్ సిరీస్‌ను 1-1తో సమం చేసుకుంది. టీ20ల్లో ఐర్లాండ్‌కు దక్షిణాఫ్రికాపై ఇదే తొలి విజయం. ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ 10 పరుగుల తేడాతో గెలుపొందింది. అడైర్ బ్రదర్స్ బ్యాట్‌తో, బంతితో చెలరేగి ఐర్లాండ్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ రాస్ అడైర్ మెరుపు శతకంతో 58 బంతుల్లో 100 పరుగులు, 5 ఫోర్లు, 9 సిక్సర్లు కొట్టి విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 195 పురుగులు చేసింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో పాల్ స్టిర్లింగ్ 31 బంతుల్లో 52 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో రాణించాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో వియాన్ ముల్డర్ 2 వికెట్లు, ఎంగిడి, విలియమ్స, క్రుగెర్ తలో వికెట్ పడగొట్టారు. ఇక 196 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా బ్యాటర్ మార్క్ అడైర్ (4-0-31-4), గ్రహం హ్యూమ్ (4-0-23-3) ధాటికి నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 185 పరుగులు మాత్రమే చేయగలిగింది. కాగా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో దక్షిణాఫ్రికా ఇటీవల కాలంలో ఘోర ప్రదర్శనలు చేస్తుంది.

## జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్.. స్వర్ణాలతో మెరిసిన భారత్ షూటర్లు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జూనియర్‌వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ షూటర్లు, ముఖ్యంగా అమ్మాయిలు అదరగొట్టారు. ఈవరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్వర్ణాలతో మెరిశారు. లిమా వేదికగా జరుగుతున్న జూ.వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్స్‌లో స్వర్ణపతకాలను గెలుచుకున్నారు. మహిళలవిభాగంలో కనిష్క, లక్షిత, అంజలి 1,708 పాయింట్లతో బంగారు పతకాన్ని కైవసరం చేసుకున్నారు. అజర్‌బైజాన్, ఉక్రెయిన్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచి రజతం, కాంస్య పతకాలను దక్కించుకున్నారు. అలాగే మహిళల వ్యక్తిగత ఈవెంట్‌లో కనిష్క కాంస్యం సాధించింది. ఇక పురుషుల వ్యక్తిగత 10 మీటర్ల ఎయిర్ పిస్టర్ ఫైనల్ చేరిన ఉమేశ్, ప్రధ్యుమ్న 6,8 స్థానాల్లో నిలిచారు. కాగా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ పురుషుల విభాగంలో ఉమేశ్, ప్రధ్యుమ్న సింగ్, ముఖేశ్‌తో కూడిన భారత్ త్రయం 1,726 పాయింట్లు సాధించి స్వర్ణాన్ని ముద్దాడింది. ఇటలీకి రజతం దక్కగా, రొమానియా షూటర్లుకు కాంస్యం లభించింది.

### ఛాంపియన్స్ ట్రోఫీ హిస్టరీలో..

# అత్యధిక సిక్సర్లు బాదిన హీరోలు

### టాప్ 3లో భారత్ నుండి ఒక్కరికే ఛాన్స్







**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీ అంటేనే క్రికెట్ అభిమానులకు అదో పెద్ద పండగా. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మొదటి ఎడిఇషన్ 1998లో బంగ్లాదేశ్‌లో జరిగింది. అప్పటినుండి ఛాంపియన్స్ ట్రోఫీ 8 ఎడిషన్లు జరిగాయి. ఛాంపియన్స్ ట్రోఫీ-2025 రాబోయే 9వ ఎడిషన్‌కు ఈ సారి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఛాంపియన్స్ టోర్నీలో వరకూ చాలా మంది బ్యాట్స్‌మెన్స్ విధ్వంసం సృష్టించి బౌలర్లను బెంబేలెత్తించారు.

పలువురు బ్యాటర్లు సిక్సుల మీద సిక్కులు కొట్టి రాణించి ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టి చిత్తు చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్లు టాప్-3లో టీమిండియాకు చెందిన ఒక స్టార్ ప్లేయర్‌కు కూడా చోటు దక్కింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక స్సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్స్ టాప్-3లో అగ్ర స్థానంలో టీమిండియాకు చెందిన స్టార్ ప్లేయర్, భారత్ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ నిలిచాడు. ఈ టోర్నమెంట్‌లో ఈ మాజీ కెప్టెన్ 17 సిక్సర్లు కొట్టాడు. గంగూలీ తొలిసారిగా 1998లో ఛాంపియన్స్ ట్రోఫీ అడగా, మళ్లీ చివరి సారిగా 2004లో పాల్గొన్నాడు. అతడు ఛాంపియన్స్ ట్రోఫీలో మొత్తం 13 మ్యాచ్‌లు ఆడాడు. 73.88 సగటుతో 655 పరుగులు చేశాడు. ఈ సమయంలో సౌరవ్ మూడు సెంచరీలు, హాఫ్ సెంచరీలు చేశాడు. టోర్నమెంట్‌లో అతడి అత్యధిక స్కోరు 141 పరుగులు. ఛాంపయన్స ట్రోఫీలో శిఖర్ ధావన్ తర్వాత అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాట్స్‌మెన్ గంగూలీ కావడం విశేషం. ఇక యూనివర్స్ బాస్ అంటే క్రిస్ గేల్ నిలబడి సిక్సర్లు కొట్టడంలో నిపుణుడు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అతని మ్యాజిక్ కనిపించింది. 2002 నుండి 2013 మధ్య గేల్ ఈ టోర్నమెంట్‌లో 17 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 52.73 సగటుతో 791 పరుగులు చేశాడు. ఇందులో 15 సిక్సర్లు ఉన్నాయి. ఈ సీనియర్ ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మెన్ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్‌లో 3 సెంచరీలు, ఒకక అర్థ సెంచరీని సాధించాడు. అతని అత్యధిక స్కోరు 133 పరుగులు. ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన వారిలో గేల్ టాప్-3లో 2వ స్థానంలో ఉన్నాడు. అలాగే ఈ జాబితాలో 3వ స్థానంలో ఇయోన్ మోర్గాన్ ఉన్నాడు. ఇంగ్లండ్ మాజీ ప్రపంచ విజేత ఇయాన్ మోర్గాన్ 2009 నుండి 2017 మధ్య కాలంలో జరిగిన ఛాంపియన్స్‌ట్రోపీలో 13 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 43.90 సగటుతో 439 పరుగులు చేశాడు. అందులో అతని బ్యాటన నుండి 14 సిక్సర్లు వచ్చాయి. ఈ ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మన్ టోర్నీలో 4 అర్థ సెంచరీలు ఆడాడు.



ఆట

# 147 యేళ్ల ప్రపంచ టెస్ట్‌లో.. టీమిండియా అరుదైన వరల్డ్ రికార్డ్

### ఫాస్టెస్ట్ 50, ఫాస్టెస్ట్ 100 పరుగులు నమోదు

### తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లా 233 పరుగులు

**ఢిల్లీ:** కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత్‌టాపార్డర్ బ్యాటర్లు చరిత్ర సృష్టించారు.ఫాస్టెస్ట్ 50, ఫాస్టెస్ట్ 100 పరుగులు నమోదు చేసి పలు రికార్డులు నెలకొల్పారు. ఈ రెండో టెస్టులో బంగ్లాదేశ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 233 పరుగులకు ఆలౌట్ అయింది. రెండు రోజుల విరామం తర్వాత సోమవారం ప్రారంభమైన నాలుగో రోజు ఆటలో భారత్ బౌలర్లు చెలరేగారు. 107/3 ఓవర్ నైట్ స్కోరుతో నాలుగో రోజును ప్రారంభించిన బంగ్లాదేశ్ అదనంగా 126 పరుగులు చేసి తమ తొలి ఇన్నింగ్స్‌ను ముగించింది. భారత్ బౌలర్లలో జస్ప్రిత్ బుమ్రా 3 వికెట్లు పడగొట్టగా, సిరాజ్ 2 వికెట్లు, అశ్విన్ 2 వికెట్లు, ఆకాష్ దీప్ 2 వికెట్లు సాధించారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన టీమిండియా దూకుడుగా ఆడుతోంది. ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, గిల్ అద్భుతం చేశారు. 147 ఏళ్ల ప్రపంచ టెస్టు క్రికెట్‌లో అరుదైన రికార్డును క్రియేట్‌చేశారు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచే భారత్ ఓపెనర్లు రోహిత్, జైస్వాల్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. వీరిద్దరి దూకుడు ధాటికి భారత్ స్కోర్ కేవలం 3 ఓవర్లలోనే 50 పరుగుల మార్క్‌ను అందుకుంది. తద్వారా వరల్డ్ రికార్డును టీమిండియా తమ ఖాతాలో వేసుకుంది. టెస్టు క్రికెట్ హిస్టరీలోనే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ చేసిన జట్టుగా భారత్ నిలిచింది. ఇంతకు ముందు ఈ రికార్డు ఇంగ్లండ్ పేరిట ఉండేది. ఈ ఏడాది జూలైలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో ఇంగ్లండ్ 4.2 ఓవర్లలో 50 పరుగులు చేసి ఈ రికార్డు సాధించింది. తాజా మ్యాచ్‌తో ఇంగ్లండ్ ఆల్‌టైమ్ రికార్డును రోహిత్ సేన బ్రేక్ చేసింది. 16 ఓవర్లు ముగిసే సరికి టీమిండియా 2 వికెట్లు నష్టానికి 138 పరుగులు చేసింది. అయితే జట్టు స్కోరు 50 పరుగులు దాటిన తర్వాత ఓపెనర్ రోహిత్23పరుగులతో ఔటయ్యాడు. అయినప్పటికీ జైస్వాల్ జోరు తగ్గించ లేదు వన్ డౌన్‌లో దిగిన శుభ్‌మన్ గిల్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే జైస్వాల్, గిల్ జోడీ 10.1 ఓవర్లలోనే జట్టు స్కోరు 100 పరుగులు దాటింది. టెస్టుల్లో వేగవంతమైన 100 పరుగులు కూడా ఇదే కావడం విశేషం. క్రీజులో శుభ్‌మన్ గిల్ 37 పరుగులు, రిషబ్ పంత్ 4 పరుగులతో ఉన్నారు. అదేవిధంగా యశస్వీ జైస్వాల్ 51 బంతుల్లో 72 పరుగులు, 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో అద్భుతమైన హాఫ్ సెంచరీ చేసి చెలరేగగా, రోహిత్ శర్మ 23 పరుగులు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో మెరుపు ఓపెనింగ్‌ను మిడిలార్డర్ బ్యాటర్లు సమర్థవంతంగా వినియోగించుకున్నారు. వేగవంతమైన 50, 100, 150 తర్వాత టెస్టుల్లో ఫాస్టెస్ట్ 200 మార్క్ అందుకున్న ఘనత కూడా టీమిండియా తన పేరిట లిచంచుకుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా 24.5 ఓవర్లలో 200 మార్క్‌ను అందుకుంది. దీంతో టెస్టుల్లో అతి తక్కువ ఓవర్లలో ఈ మైలు రాయి అందుకున్న జట్టుగా టీమిండియా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా, పాకిస్థాన్ రికార్డును బ్రేక్ చేసింది.

## 66% పెరిగిన క్రెడ్ ఆదాయం..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** క్రెడిట్ కార్డు బిల్లు పేమెంట్స్ యాప్ క్రెడ్ ఆదాయం భారీగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2,473 కోట్ల ఆదాయం నమోదు చేసింది. అంతకుముందు యేడాదితో పోలిస్తే 66శాతం వృద్ధి నమోదైంది. మానటైజ్డ్ సభ్యులు పెరగడం, యూజర్‌ను చేర్చుకునే ఖర్చు తగ్గడం ఇందుకు కారణం. అంతేకాదు నిర్వహణ నష్టాలు కూడా రూ.1024 కోట్లతో పోలిస్తే రూ.609 కోట్లకు తగ్గినట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. గతేడాదితో పోలిస్తే మానటైజ్డ్ మెంబర్ల సంఖ్య 58 శాతం మేర పెరిగిందని సంస్థ వ్యవస్థాపకుడు కునాల్ షా పేర్కొన్నారు. యూజర్‌ను చేర్చుకునే ఖర్చు సైతం 40శాతం మేర తగ్గిందని తెలిపారు. తమ ప్లాట్‌ఫామ్ వినియోగించే చేసే పేమెంట్ల విలువ కూడా 55శాతం మేర పెరిగిందని, ఒక్క యేడాది రూ.6.87 లక్షల కోట్ల విలువైన చెల్లింపులు జరిగాయని చెప్పారు. క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులో పాటు యుపిఐ చెల్లింపులు, క్రెడ్ పే ద్వారా చేసే ఆన్‌లైన్ చెల్లింపుల సదుపాయం వల్ల మొత్తం చెల్లింపుల సంఖ్య 254 శాతం పెరిగిందని కునాల్ చెప్పారు. వెహికల్ మేనేజ్ మెంట్ ఫీచర్‌తో గతేడాది తీసుకొచ్చిన క్రెడ్ గ్యారేజ్‌ను 6.5 మిలియన్ వాహనదారులు వినియోగిస్తున్నారని తెలిపారు. క్రెడ్ నుంచి త్వరలో మరిన్ని కొత్త ఉత్పత్తులు కూడా రాబోతున్నాయని పేర్కొన్నారు.



## మూడు లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, సెప్టెంబర్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు భారీ నష్టాల్లో ముగి సాయి. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణకు దిగడం, విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం వంటి కారణాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 26వేల మార్కును కోల్పోయి 25,800 స్థాయికి చేరింది. ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.3.5 లక్షల కోట్లు ఆవిరైంది. బిఎస్‌ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.474.4 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1272 పాయింట్ల నష్టంతో 84,299.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 368 పాయింట్లు నష్టపోయి 25,810.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 10 పైసలు పడిపోయి రూ.83.80కి చేరింది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు మాత్రమే లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71.64 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2669 డాలర్ల వద్ద కొనసాగింది. వృద్ధికి ఊతం ఇచ్చేలా చైనా ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కొన్నిచర్యలు విదేశీ ఇన్వెస్టర్లు అటుగా దృష్టిసారించినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు సోమవారం రాణించాయి. ఇది మన మార్కెట్లకు నెగిటివ్‌గా మారింది. పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక ఉద్రికత్త పరిస్థితులు కూడా ఇన్వెస్టర్లను కలవరపాటుకు గురి చేస్తున్నాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతుండడం ఇందుకు కారణం. ఫెడ్ వడ్డీ రేట్ల కోత ప్రకటన తర్వాత దూసుకెళ్లిన మార్కెట్లకు గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడం కూడా మరో కారణంగా మార్కెట్ అనలిస్టులు చెబుతున్నారు.







## 'చిన్న మొత్తాలపై' వడ్డీరేట్లు యధాతథం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను కేంద్రం మరోసారి యధాతథంగా ఉంచింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి పాత వడ్డీరేట్లే కొనసాగనున్నాయి. పిపిఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ వంటి పథకాలపై వడ్డీరేట్లను సవరించక పోవడం వరుసగా ఇది మూడోసారి. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో కొనసాగిన వడ్డీరేట్లే మూడో త్రైమాసికంలోనూ కొనసాగుతాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ ప్రకారం, సుకన్య సమృద్ధియోజన పథకంపై ఎప్పటిలానే 8.2 శాతం వడ్డీ లభించనుంది. మూడేళ్ల టర్మ్ డిపాజిట్‌పై 7.1శాతం వడ్డీ లభిస్తుంది. పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్ పథకానికి 7.1శాతం, పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్‌పై 4శాతం వడ్డీ లభిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర పథకంపై 7.5 శాతం లభిస్తుంది. 115 నెలల్లో గడువు తీరుతుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై 7.7శాతం, మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ 7.4శాతం చొప్పున వడ్డీ లభిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.


## ఎల్ అండ్ టి చేతికి కీలక ఆర్డర్

**ముంబై, సెప్టెంబర్ 30:** లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్‌అండ్‌టి) సోమవారం దేశంలోని దక్షిణ ప్రాంతంలో ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌ను అభివృద్ధి, అమలు చేయడానికి ఆర్డర్ పొందినట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ఆర్డర్ ఎల్‌అండ్‌టికి పవర్ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ వర్టికల్‌కు సంబంధించిన అనుబంధ సంస్థ డిజిటల్ ఎనర్జీ సొల్యూషన్స్ ద్వారా వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌లో ఆంధ్రప్రదేశ్, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణాలలో ప్రాంతీయ/రాష్ట్ర లోడ్ డిస్పాచ్ కేంద్రాల కోసం వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. దీనివల్ల ఎలక్ట్రిక్ గ్రిడ్‌కు సంబంధించిన డిజిటలైజేషన్ మెరుగుపడుతుంది. డిజిటల్ ఎనర్జీ సొల్యూషన్స్ అనేది పవర్ సిస్టం నిపుణుల ప్రత్యేక సెటప్. ఇది భారత్, మధ్యప్రాచ్యం, యుఎస్‌లో ఎలక్ట్రిక్ గ్రిడ్‌కు సంబంధించిన డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయడానికి అధునాతన గ్రిడ్ సేవలు, పవర్ కన్సల్టింగ్ సర్వీసెస్, సిస్టం ఇంటిగ్రేషన్ పరిష్కారాలను అందిస్తోంది.

LARSEN & TOUBRO

## యుఎస్‌కు పెరిగిన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** భారత్ నుంచి అమెరికాకు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు భారీగా పెరిగాయి. గత మూడు త్రైమాసికాలలో విలువపరంగా నాన్ ఇండస్ట్రియల్ డైమండ్ల ఎగుమతులను ఇవి అధిగమించాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ గణాంకాలు సూచిస్తున్నాయి. అదే సమయంలో డైమండ్ల ఎగుమతులు 1.44 బిలియన్ డాలర్ల వద్ద ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ ఐఫోన్లే కీలక పాత్ర పోషిస్తున్నాయి. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 1.42 బిలియన్ డాలర్లకు చేరుకోగా, అప్పుడు డైమండ్ల ఎగుమతులు 1.3 బిలియన్ డాలర్ల వద్ద ఉన్నాయి. ఆ తర్వాత త్రైమాసికంలో ఎగుమతులు పెరిగి 2.02 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత్ నుంచి అమెరికాకు ఎగుమతుల్లో స్మార్ట్‌ఫోన్లు నాలుగో స్థానాన్ని ఆక్రమించాయి. మొబైల్ డివైజ్‌ల కోసం భారత్ తీసుకొచ్చిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం విజయాన్ని స్మార్ట్ ఫోన్ ఎగుమతులు సూచిస్తున్నాయని నిపుణులు అంటున్నారు. పిఎల్ఐ ప్రవేశపెట్టడానికి ముందు వీటి ఎగుమతుల విలువ 1.6 బిలియన్ డాలర్ల వద్ద ఉండేది. ఇక భారత్ నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ ఐఫోన్లదే అధిక వాటా. 2023 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి 5 బిలియన్ డాలర్ల విలువైన ఆపిల్ ఐఫోన్లు ఎగుమతయ్యాయి. మన దేశం నుంచి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 11.1 బిలియన్ డాలర్లకు చేరడంలో ఇవి గణనీయ పాత్ర పోషించాయి. ఇక 2024 ఆర్థిక సంవత్సరంలో ఐఫోన్ ఎగుమతుల విలువ 10 బిలియన్ డాలర్లకు చేరుకోగా, భారత్ నుంచి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో 66శాతానికి చేరాయి.



# వాణిజ్యం

## 2.17 కోట్ల సిమ్‌కార్డుల రద్దు దిశగా కేంద్రం!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోన్న నేపథ్యంలో కేంద్రం మరిన్ని చర్యలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. నకిలీ పత్రాలు సమర్పించి పొందిన, సైబర్ క్రైమ్‌లలో ప్రమేయం ఉన్న సిమ్ కార్డుల రద్దు దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. ఈచర్యలో అమల్లోకి వస్తే 2.17కోట్ల సిమ్‌కార్డులు రద్దు కానున్నాయి. అలాగే 2.26 లక్షల మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయనున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. ఇటీవల కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్వహించిన సమావేశంలో ఈ కనెక్షన్ల రద్దుకు సంబంధించిన సమాచారాన్ని టెలికం శాఖ సమర్పించినట్లు తెలిసింది. ఆ సమావేశంలో బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్, ఆర్‌బిఐ, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ), ఐటి శాఖ,



సిబిఐకు చెందిన అధికారులు, ఇతర భద్రతా ఏజెన్సీలకు చెందిన నిపుణులు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. సిమ్ కార్డులు జారీ చేసేప్పుడు నో యువర్ కస్టమర్‌ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. కంబోడియా కేంద్రంగా జరుగుతున్న సైబర్ నేరాల గురించి కొన్ని నెలల క్రితం మీడియాలో కథనాలు వెలువడిన విషయం విదితమే. దాదాపు 5వేల మంది భారతీయులు ఆ దేశంలో చిక్కుకుపోయారని, వారి ఇష్టానికి వ్యతిరేకంగా, వారితో సైబర్ నేరాలు చేయిస్తున్నారని వాటి సారాంశం. డేటా ఎంట్రీ పోస్టులకు భారీ వేతనాల ఆశజూపి, సైబర్ మోసాలు చేయించేవారు. టెలీకాలర్లుగా ఫోన్లుచేసి క్రిప్టోకరెన్సీలో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలొస్తాయంటూ మోసగించడమే వీరి పని. ఈ విషయం వెలుగులోకి రావడంతో కేంద్రం మంత్రిత్వశాఖలతో కలిపి ఒక కమిటీని వేసింది.బ్యాంకింగ్, ఇమిగ్రేషన్, టెలికం సెక్టార్లలో ఉన్న లోపాలను ఆ కమిటీ గుర్తించింది. ఈ నేపథ్యంలో భారతీయ నంబర్ల మాదిరిగా కనిపించే ఇంటర్నేషనల్ కాల్స్‌ను బ్లాక్ చేయాలని కొన్నినెలల క్రితం టెలికం ఆపరేటర్లకు టెలికం శాఖ ఆదేశాలు జారీ చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.